సాహిత్యం
గత వారంలోనూ పై పరుగులు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త


గుంటూరు

fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

4-1-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 337 పేజీలు: 12 వెల: 6.50

ఢిల్లీని కప్పేసిన దట్టమైన పొగమంచు
కర్ణాటకలో 15 శాతం ఆర్టీసి ఛార్జీలు హెచ్చింపు
9లో



## మరో వైరస్ ముప్పు!

### చైనాలో వ్యాపిస్తున్న హెచ్‌ఎంపివి

**న్యూయార్క్, జనవరి 3:** డ్రాగన్‌దేశంలో మరో వైరస్ వ్యాప్తిలోకివచ్చింది. 2001లోనే గుర్తించిన హ్యూమన్‌మెటానియోవైరస్ (హెచ్‌ఎంపివి) ప్రస్తుతం చైనాలో ప్రజలనువణికిస్తోంది. నిన్న మొన్నటివరకూ చైనాలోని వూహాన్ ల్యాబ్ నుంచి వచ్చిన వైరస్‌తోప్రపంచం మొత్తం కరోనా మహమ్మారితో గడగడలాడిపోయింది. ఇపుడు మళ్లీ అదే తరహా ప్రమాదకర వైరస్ చైనాను గడగడలాడిస్తోంది. ఈప్రభావం ఆసియా, యూరోప్ ఇతర శీతల దేశాలపై ఎక్కువ కనిపిస్తుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. చైనా ఉత్తరప్రాంతంలో దీనిప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఆసియా దేశాలుకూడా దీనిపై ఎక్కువ దృష్టిసారించాయి. హెచ్‌ఎంపివి వైరస్ కరోనా తరహాలోనే ఫ్లూ ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్యనిపు >>2

# మరిన్ని పోర్టులు, ఎయిర్ పోర్టులు



శుక్రవారం 7కొత్త ఎయిర్ పోర్టులపై అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

### ఏడుకొత్త విమానాశ్రయాల ఏర్పాటుపై సమీక్ష జరిపిన సిఎం చంద్రబాబు

### కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జున సాగర్, తునిఅన్నవరం, ఒంగోలులో ఏర్పాటు

### విజయవాడ ఎయిర్‌పోర్టు విస్తరణ, భోగాపురం నిర్మాణంపైనా రివ్యూ

**విజయవాడ, జనవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తగా 7 ఎయిర్ పోర్టులు రానున్నాయని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వీటిపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం ఆప్రాజెక్టులను గ్రౌండ్ చేసే పనులు మొదలు పెట్టిందన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 7ఎయిర్ పోర్టులు ఉన్నాయి. విశాఖ, తిరుపతి, కడప, రాజమండ్రి, గన్నవరం ఎయిర్ పోర్టులను ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోందన్నారు. కర్నూల్ ఎయిర్ పోర్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుండగా పుట్టపర్తి ప్రైవేటు ఎయిర్ స్ట్రిప్‌గా ఉందన్నారు. వీటికి తోడు భోగాపురం ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్ట్ సిద్ధం అవుతోందన్నారు. పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టులను తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే కొన్ని ప్రాజెక్టులకు అడుగులు వేయగా తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పక్కన పెట్టింది. ఈ పరిస్థితుల్లో మళ్లీ వాటిని పట్టాలు ఎక్కించేందుకు, భవిష్యత్ అవసరాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పించిందన్నారు.ఇందులో భాగంగా రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎయిర్‌పోర్టుల విస్తరణ, నిర్మాణంతోపాటు, కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో సమీక్షచేశారు. ఈ సమీక్షకు కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడుతోపాటు ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జున సాగర్, తుని అన్నవరం, ఒంగోలులో కొత్తగా ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేయనుంది. కుప్పం ఎయిర్‌పోర్ట్ కోసం ఫీజిబులిటీ రిపోర్ట్ సిద్ధం చేశారు. రెండు దశల్లో ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం జరగనుంది. మొదటి దశలో 683ఎకరాలు, 2వ దశలో 567 ఎకరాలు కలిపి మొత్తం 1,250ఎకరాలు ఇప్పటికే గుర్తించారు. అయితే దీనికి సమీపంలో ఐఎఎఫ్, హెచ్ఎఎల్, బెంగళూరు ఇంటర్ నేష నల్ ఎయిర్ పోర్టులు ఉన్న కారణంగా ఎయిర్ స్పేస్ అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరంఉందని అధికారులు వివరించారు.ఈ కారణంగా దీనికి సంబంధితవర్గాల నుంచి ఎన్‌వోసి తీసుకోవాల్సి ఉంది. శ్రీకాకుళం ఎయిర్‌పోర్టు విష >>2

## మార్చి 12 నుంచి పిఠాపురంలో జనసేన ప్లీనరీ

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మార్చి నెల 12, 13, 14 తేదీల్లో పిఠాపురంలో ప్లీనరీ నిర్వహించాలని పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ నిర్ణయించారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ



ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ప్లీనరీ సన్నాహకాలపై మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ కోర్ కమిటీ సమావేశం శుక్రవారం మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 12న ఉదయం ప్లీనరీ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం డెలిగేట్స్‌తో సమావేశం ఉంటుందని, 14న బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే >>2



## 180 కి.మీ వేగంతో స్లీపర్ వందేభారత్

### లగ్జరీ హోటల్ సదుపాయాలు

**న్యూఢిల్లీ, జనవరి 3:** భారతీయ రైల్వేశాఖప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందేభారత్‌రైళ్లఇపుడు స్లీపర్‌కోచ్‌లుగా కూడా వస్తున్నాయి. గంటకు 180 కిలో మీటర్ల వేగంతో వెళ్లినా రైలులో ఎలాంటి ఒడిదొడుకులు కనిపించడంలేదు. ప్రయోగాత్మకంగా రైలువేగం పరీక్షించేందుకు ట్రయల్‌రన్స్ కొనసాగిస్తున్నారు. రాజస్థాన్‌లోని కోటా రైల్వే డివిజన్‌లో వందేభారత్ స్లీపర్‌రైళ్లకు పరీక్షలునిర్వహించారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180కిలోమీటర్ల వేగాన్ని అందుకుంది. ఇందుకు సంబంధించిన విడియోను రైల్వేమంత్రి అశ్వినివైష్ణవ్ ఎక్స్‌వేదికగా పోస్టు చేసారు. విడియోలో రైలు >>2

## త్వరలో వెయ్యిపైగా విద్యుత్ బస్సులు రాక

### నిర్ణీత డిపోల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు
### తిరుమలకు 25 విద్యుత్ బస్సులు

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్ ఆర్టీసీలో త్వరలో వెయ్యికి పైగా విద్యుత్ బస్సు సర్వీసులను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకుని వస్తుంది.కాలుష్యానికి తావు లేకుండా, కుదుపులకు ఆస్కారమివ్వని సరికొత్త అధునాతన బస్సులు రాష్ట్ర రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. 1050 బస్సులు ప్రవేశపెట్టేందుకు టెండర్లు పిలవగా వీటిని త్వరలో ఖరారు చేయనున్నారు. నిర్ణీత సమయంలో ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్రానికి కేంద్రం అందించనుంది. ప్రస్తుతం తిరుపతి నగరంలో మాత్రమే విద్యుత్ బస్సులు తిరుగుతుండగా ఇకపై రాజధాని అమరావతి సహా విజయవాడ, గుంటూరు సహా పలు నగరాలు, పట్టణాలు పరిసర ప్రాంతాల్లో పరుగులు పెట్టనున్నాయి. విద్యుత్ బస్సుల రాకతో కాలుష్యం గణనీయంగా తగ్గనుండగా, ప్రయాణికులకు తరచూ చార్జీల బాదుడు తప్పనుంది. వచ్చే ఐదేళ్లలో సంస్థల్లో ఉన్న అన్ని డిజిల్ బస్సుల స్థానంలో విద్యుత్ బస్సులను దశల వారీగా ప్రవేశపెట్టాలని లక్ష్యంగా నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తోంది. ప్రయాణికులకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడం సహా వాతావరణంలో కాలుష్య ఉద్గారాలను తగ్గించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నాయి. ఇందులో భాగంగా ప్రజా రవాణా వ్యవస్థలోకి విద్యుత్ బస్సులను ప్రవేశ పెడుతున్నాయి. 'పీఎం ఈబస్ సేవ' పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఏపీలో 1050 విద్యుత్ బస్సులను రోడ్డెక్కిస్తోంది. కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి శాఖ ఈ వ్యవహారాలను పర్యవేక్షిస్తోంది. విద్యుత్ బస్సుల కోసం కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్‌తో కలిపి ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టేందుకు టెండర్ల ప్రక్రియ ప్రారంభించింది. డిసెంబర్ 10న టెండర్లు పిలవగా పలు సంస్థలు బిడ్లు దాఖలు చేశాయి. త్వరలోనే టెండర్లు ఖరారు చేయనున్నారు. బస్ కంపెనీలను ఎంపిక చేసి, వాటికి కిలోమీటర్‌కు ఎంత ధర చొప్పున చెల్లించాలో నిర్ణయిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఒక్కో బస్సుకు 35లక్షల రూపాయల మేర ఆయా కంపెనీలకు నేరుగా సబ్సిడీ ఇస్తుంది. ఈ ఏడాది చివరినాటి కల్లా అన్ని బస్సులూ ఆర్టీసీకి అందజేయనున్నారు. అన్ని బస్సులనూ అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ నడుపనుంది. ప్రధానమంత్రి ఈబస్ సేవ పథకం కింద తొలుత ఏపీలో 11నగరాలకు 750 విద్యుత్ >>2

# స్వర్ణాంధ్ర నా సంకల్పం

### విజన్-2047 కోసం పనిచేస్తున్నా: సిఎం చంద్రబాబు, ఆయన ఓ కర్మయోగి: దత్త స్వామీజీ

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక ఆలోచన విధానం వలన మనిషి ఆత్మీయంగా బలపడతాడని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.విజయవాడలో గణపతి సచ్చిదానంద స్వామీజీ చేపట్టిన ఆంధ్రప్రదేశ్ 42ఊర్లలో దత్తక్షేత్ర నాదయాత్ర -2025ను ముఖ్యమంత్రి



దత్తక్షేత్ర యాత్ర-2025 సందర్భంగా సభలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సిఎం చంద్రబాబు

ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు దత్తస్వామిజీ ఆశ్శీస్సులు తీసుకున్నారు.అనంతరం సీఎం చంద్రబాబు న మాట్లాడుతూ విజన్ 2020 అంటే అప్పట్లో అందరికి అర్ధంకాలేదు కానీ ఇప్పుడు అర్ధం అవుతోందన్నారు. ఇపుడు విజన్ 2047 కోసం పనిచేస్తున్నానని తెలిపారు. ఏ విషయం పైనైనా ముందు చూపు ఉండాల్సిన అవసరం ఉందని, ఒక నిర్దిష్టమైన ఆలోచనతో భవిష్యత్తులో జరగబోయే విషయాలను తెలుగువారందరూ ముందుగానే ఆలోచించాలని చంద్రబాబు కోరారు. అనుకున్న లక్ష్యాన్ని చేరేందుకు తగిన కృషి అవసరమని, తెలుగు వారు తలుచుకుంటే ఏదైనా సాధ్యమే నంటూ చంద్రబాబు తెలుగుజాతి గొప్పతనాన్ని వర్ణించారు. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం గల రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు పొందిందని, 25సంవత్సరాల్లో ఆ గుర్తింపుకు తగిన ప్రాధాన్యత లభించిందన్నారు. తెలంగాణ, ఏపీ, ఆస్ట్రేలియా, అమెరికా ప్రపంచ నలు మూలల నుండి తెలుగు మహాసభలకు ప్రతినిధులు రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందం టూ చంద్రబాబు మహాసభ నిర్వాహకులను అభినందించారు. సంపద సృష్టించినా ఆనందంగా ఉండటం ముఖ్యమన్నారు. ఆనందంగా ఉండా లంటే స్వామీజీల వల్ల సాధ్యమవుతుందని అన్నారు. స్వామీజీపై పెట్టిన నమ్మకంతో కొంత పాలకులైన తనపై పెడితే స్వర్ణాంధ్ర సాధిస్తామని చెప్పుకొచ్చారు. అందరూ యదార్థాలని కూడా చెప్పేలా ఉండాలని, ప్రతి ఒక్కరికీ స్పిరిచాలిటీ ఉండాలని తెలిపారు. భగవంతుని ఆశీస్సులు మనకి ఉండాలన్నారు. గణపతి సచ్చిదానంద ఆశీస్సులు తీసుకోవటం ఆనందంగా ఉందని తెలిపారు. స్వామీజీని ఎప్పుడు కలిసినా మనఃశాంతి దొరుకుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఎన్నిసార్లు కలిసినా అక్కడే ఉండాలని అనిపిస్తుంది. గణపతి సచ్చిదానంద స్వామీజీ మాట్లాడుతూ చంద్రబాబును మించిన కర్మయోగి ఎవ్వరు లేరన్నారు. జీవితంలో ఎదురయ్యే పరిస్థితులను తట్టుకుని, దృఢమైన ఆత్మ సంకల్పంతో ఆయన అడుగులు ముందుకు వేస్తారన్నారు.ఈకార్యక్రమంలో దత్తాశ్రమంలో స్వామివారికి చంద్రబాబు పూజలు చేసారు. ఆయనకు గణపతి సచ్చిదానంద స్వామీజీ రక్షణ కంకణం కట్టారు.

## మంత్రుల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కూటమి ప్రభుత్వంలో మంత్రుల పనితీరుపై చంద్రబాబు దృష్టి పెట్టారు. ఆయా మంత్రిత్వశాఖల నివేదికలను ఆయన ప్రత్యేకించి ఆయా మంత్రులను ఆరా తీస్తున్నారు.వారి శాఖల పనితీరును ,అడిగి తెలుసుకున్నారు. వారి పనిలో ప్రొగ్రెస్ గురించి నిత్యం తెలుసుకుంటూనే ఉంటారు. ప్రజెంట్ ఆయన టీడీపీ ఎమ్మెల్యేల ఆరునెలల పనితీరు ఎలా ఉందో తెలుసుకోవడంపై ఫోకస్ చేశారు. ప్రజలకు కాల్స్ చేసి ఎమ్మెల్యేలు ఎంత వరకు అందుబాటులో ఉంటున్నారో తెలుసుకుంటున్నారు. పనితీరు బాగుంటే ఒకటి. పర్వాలేదు అనిపిస్తే రెండు బాగోకపోతే మూడు ప్రెస్ చెయ్యాలని కోరుతూ ప్రజలకు కాల్స్ వెళ్తున్నాయి. పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంనుంచి ఈ సర్వే మొదలైంది. గత ప్రభుత్వం లాగా ఎమ్మెల్యేలు తప్పులు చేస్తే ఊరుకునేది లేదని చంద్రబాబు వార్నింగ్ ఇస్తున్నారు. నాయకులు నిత్యం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాల్సిందేనని అన్నారు. గతంలో టికెట్ ఇచ్చే సమయంలోనే చంద్రబాబు ఈ కాల్స్ ద్వారానే అభ్యర్థులను ఎంపిక చేశారు. ఇప్పుడు ప్రజల నుంచి, కార్యకర్తల నుంచి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ రావాల్సిందేనని ఆయన తెల్చి చెప్పారు. దీంతో సర్వేల్లో ఎలాంటి ఫలితాలు వస్తాయో అని ఎమ్మెల్యేల్లో టెన్షన్ నెలకొంది.మరో 6నెలల్లో మీ శాఖల పురోగతిపై మీరు రిపోర్టుఇస్తారా? మీ రిపోర్టులు నన్నేఇవ్వమంటారా? ఇప్పటికే చాలా సార్లు అడిగా అయినా మార్పు రాలేదు. పని తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు ఇవి నిన్న కేబినెట్ మీటింగ్‌లో మంత్రులపై సీఎం చంద్రబాబు పలు వ్యాఖ్యలు చేసారు.మంత్రుల పనితీరు సరిగా లేదని సీఎం ప్రధాన ఆరోపణ. పనిలో వేగంపెంచాలని, లేదంటే జరగబోయే పరిణామాలకు >>2

# ఉత్తర్వులన్నీ ఇక తెలుగులోనే

### ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.పాలనా భాషగా తెలుగుకు ప్రాధాన్యత నిచ్చే దిశలో ఓ అడుగు ముందుకు వేసింది.ఇకపై ప్రభుత్వ ఉత్తర్వులన్నీ తెలుగులోనూ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వ నిర్ణయించింది. ఈ మేరకు ఇంగ్లీషు, తెలుగులోనూ సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ పనితీరులో ఉత్తర్వులు కీలక పాత్ర పోషిస్తాయని ప్రభుత్వం పేర్కొంది. 90శాతం మంది తెలుగు మాట్లాడే ప్రజలు ఉన్న రాష్ట్రంలో తెలుగులో ఉత్తర్వులు జారీ చేయడం సహేతుకమని తెలిపింది. మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏపీలో తెలుగు భాషా సమగ్రతకు ఇలా ఉత్తర్వులు జారీ చేయడం తోడ్పడుతుందని పేర్కొంది. ఆంగ్లం, తెలుగు రెండుభాషల్లోనూ ఉత్తర్వులు ఇవ్వాలని వివిధ శాఖలకు ఆదేశాలు జారీ చేసింది. మొదట ఆంగ్లంలో ఉత్తర్వులు జారీ చేసి దాన్ని అప్‌లోడ్ చేయాల్సిందిగా సూచించింది. రెండురోజుల్లోగా తెలుగులోనూ అదే ఉత్తర్వు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని సాధారణ పరిపాలన శాఖ వివిధ శాఖలకు సూచనలు చేసింది.ప్రభుత్వ ఉత్తర్వులు తెలుగులో అనువదించడానికి డైరెక్టర్ ఆఫ్ ట్రాన్స్‌లేషన్ సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. నిజానికి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు తెలుగులోనే ఉండాలన్న అభిప్రాయం ఉన్నప్పటికీ పూర్తిగా జీవోలన్నీ ఇంగ్లీష్ కే పరిమితమయ్యాయి. ఇక నుంచి పద్ధతి మార్చాలని నిర్ణయించుకున్నారు పాలనాపరంగా తెలుగు రాని అధికారులు కూడా ప్రభుత్వంలో ఉంటారు. ఇంగ్లీష్ కూడా జీవోలు ఉండటంవల్ల చాలా మందికి విషయాలపై స్పష్టత ఉంటుందని, ఇంగ్లీష్ లో కూడా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయనున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు.. తమ భాషను కాపాడుకుంటూనే ఇంగ్లీష్‌లో ప్రావీణ్యం సంపాదించి ముందుకెళ్తున్నారని కానీ తెలుగువాళ్లు మాత్రం ఇంగ్లీష్ మాత్రమే నేర్చుకోవాలన్నట్లుగా పరిస్థితి మారిందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీన్ని మార్చే క్రమంలో తెలుగుకు ప్రాధాన్యత కల్పిస్తున్నారు.ఇప్పటివరకూ ఇంగ్లీష్‌లో ఉండే ఉత్తర్వులు, జీవోలు సామాన్య ప్రజలకు అర్థంకావు. అవి వెబ్‌సైట్‌లో ఉన్నప్పటికీ ఇంగ్లీష్ >>2



కర్ణాటక బస్సులో ప్రయాణిస్తూ వివరాలు తెలుసుకొంటున్న మంత్రులు అనిత, సంధ్యారాణి, రాంప్రసాద్

## 'ఉచిత బస్సు'పై కర్ణాటకలో అధ్యయనం

2లో బెంగళూరు బస్సులో ప్రయాణించిన మంత్రులు అనిత, సుధారాణి, రాంప్రసాద్

# బుడమేరు వరద నుంచి విజయవాడ రక్షణకు చర్యలు

### సమీక్ష జరిపిన మంత్రులు నిమ్మల, నారాయణ

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** బుడమేరు వరద వల్ల విజయవాడకు తీవ్ర నష్టం వాటిల్లిందని,నగరాన్ని కాపాడుకోవడంపై మంచి కార్యచరణను చేపట్టామని నీటిపారుదల, రెవెన్యూ, పురపాలక శాఖలు సంయుక్త ప్రణాళిక సిద్ధం చేస్తున్నాయని ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ సాయం తీసుకుని నిధులు సమీకరించాలని నిర్ణయించినట్టు వివరించారు. బుడమేరు వరద నియంత్రణపై మంత్రులు నిమ్మల రామానాయుడు, నారాయణ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. భవిష్యత్తులో విజయవాడకు వరద సమస్య లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా వరద నియంత్రణ చర్యలు చేపట్టడంపై చర్చించారు. అలాగే బుడమేరు, కృష్ణానదికి ఒకేసారి వరద వస్తే ఏం చేయాలన్న దానిపై



శుక్రవారం సమీక్ష నిర్వహిస్తున్న మంత్రులు నిమ్మల,నారాయణ

ప్రధానంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడుతూభవిష్యత్ లో బుడమేరు వరదల నుంచి ప్రజలను కాపాడేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు దీనిపై సమగ్ర నివేదిక అందించేలా ఇరిగేషన్, మున్సిపల్, రెవిన్యూ శాఖల అధికారులతో సమీక్ష చేశామన్నారు. బుడమేరు డైవర్షన్ కెనాల్ కెపాసిటీ ప్రస్తుతం 17,500క్యూసెక్కుల నుంచి 37,500 క్యూసెక్కులకు పెంచేలా పెండింగ్ పనులు పూర్తి చేసేలా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందిస్తామన్నారు. వెలగలేరు రెగ్యులేటర్ నుండి కొల్లేరు వరకు ఓల్డ్ ఛానెల్ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచనలు చేశామన్నారు. 201419 కాలంలోనే బుడమేరు డైవర్షన్ ఛానెల్ సామర్థ్యాన్ని 35 వేల క్యూసెక్కులకు పెంచేలా రూ. 464కోట్లతో టెండర్లు అప్పగించి 80 శాతం పనులు కూడా పూర్తి చేశామన్నారు. అయితే గత ప్రభుత్వం బుడమేరు విస్తరణకు నిధులు ఉన్నా మిగిలిన 20 శాతం పనులకు సంబంధించి తట్ట మట్టిగాని, బస్తా సిమెంట్ పని గాని వేయలేదన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పాపం ఫలితమే బుడమేరు ముంపుకు కారణమన్నారు. అంతేకాకుండా దానికి విజ యవాడ నగర ప్రజలు మూల్యం చెల్లించాల్సి వచ్చిందన్నారు.2014-19 కాలం లోనే ఎనికేపాడు యూటీనుండి కొల్లేరు వరకు >>2

## మాజీ సిఎం జగన్ మళ్లీ లండన్‌కు!

### సిబిఐ కోర్టుకు పిటిషన్

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మరో సారి విదేశీ పర్యటనకు వెళ్లేందుకు సిద్ధమవుతోన్నారు. ఈ నేపథ్యంలో తన విదేశీ పర్యటనకు అనుమతి కోరుతూ శుక్రవారం ఆయన హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జనవరి 11వ తేదీ నుంచి15వ తేదీ వరకు తనవిదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని ఆ పిటిషన్‌లో మాజీ సీఎం జగన్ స్పష్టం చేశారు. కుటుంబసమేతంగా తాను లండన్ వెళ్లాలనుకొంటున్నట్లు వైఎస్ జగన్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. వైఎస్ జగన్ >>2



శుక్రవారం న్యూఢిల్లీలోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్లను సందర్శించి స్థానికులతో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

## స్లీపర్ వందేభారత్

>> గంటకు 180 కిలోమీటర్ల వేగంతో పట్టాలపై దూసుకువెళ్లింది. ఈరైలు ముందు లగ్జరీ హోటల్స్ సైతం సరిపోవని తెలుస్తోంది. ఒకేసారి 823 మంది ప్రయాణీకులు వెళ్లేందుకు అవకాశం ఉంది. వీటిలో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లుంటాయి. ఫైర్‌సేఫ్టీతోపాటు అత్యవసర స్టాప్ బటన్స్ కూడా ఉంటాయి. బెర్త్‌లను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేసారు. అప్పర్ బెర్త్‌లు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేసారు. దాంతోప్రయా ణీకులకు సరికొత్త అనుభవం ఎదురవుతుంది. బయో వ్యాక్యూమ్ టాయిలెట్లు, టచ్‌ఫ్రీ ఫిట్టిం గ్‌లు, షవర్ క్యూబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జిపిఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలున్నాయి. టాయిలెట్లలో బటన్లు నొక్కకుండానే నీళ్లువస్తాయి. ఒకకోచ్‌నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటోమేటిక్ డోర్లు ఏర్పాటు చేసారు. ప్రతికోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ ఉంటుంది. ప్రతి కోచ్ లోనూ సిసి కెమేరా లుంటాయి. ప్రతి బెర్త్‌వద్ద సాకెట్ ఉంటుంది. బెర్త్‌వద్ద చిన్నలైట్ కూడా ఉంటుంది.ఎవరైనా బుక్‌లు, పేపర్లు చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. సేఫ్టీకవచ్ వ్యవస్థ, బ్లాట్ ప్రూఫ్‌బ్యాటరీ, మూడుగంటలు ఎమర్జెన్సీ బ్యాకప్‌ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయని రైల్వే వెల్లడించింది.

# మరో వైరస్ ముప్పు!

>> ణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ ఎక్కువనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్న వారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయ వచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడునుంచి ఆరురోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్‌ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగ నిరోధక శక్తికలిగిన వ్యక్తులు ఈ వైరస్ బారిన ఎక్కువ పడే ప్రమాదం ఉంది. దగ్గు తుమ్ములవల్ల వెలువడే తుంపర్లతో వైరస్ వ్యాప్తిచెందుతుంది. వైరస్‌బారిన పడిన వ్యక్తులతో సన్నిహితంగా ఇతరులు ఉండకూడదు. కరచాలనం, వారిని తాకడం కూడా చేయకూడదు. వైరస్‌వ్యాపించిన ప్రాంతాలను తాకితే తర్వాత నోరు, ముక్కు, కళ్లను తాకితే వైరస్ వెంటనేసోకుతుంది. సబ్బుతో 20 సెకన్లకు తగ్గకుండా చేతులు శుభ్రంచేసుకోవాలి. వైరస్ బారిన పడిన వ్యక్తులు దగ్గు, తుమ్ముదచ్చేటపుడు ననోరు, ముక్కును కవర్‌చేసుకోవాలి. ఆ తర్వాత చేతులు శుభ్రంచేయాలి. తమ వస్తువులు ఇతరులు పంచుకోకుండా చూడాలి. లక్షణాలు కనిపిస్తే నలుగురిలోకి వెళ్లడం కంటే ఇంట్లోనే విశ్రాంతితీసుకుంటే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. **ఆందోళన అవసరంలేదు...డిజిహెచ్‌ఎస్:** చైనా వైరస్‌పై భారత ప్రజలు ఆందోళన చెందనవసరం లేదని భారత హెల్త్ ఏజెన్సీ డిజిహెచ్‌ఎస్ వెల్లడిం చింది. హెచ్‌ఎంపివి వ్యాప్తిపై భయం వలదనిడైరెక్టర్ జనరల్ హెల్త్‌సైన్సెస్ డాక్టర్ అతుల్‌గోయల్ విజ్ఞప్తి చేసారు. శ్వాసకోశ సంబంధిత ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. ఇపుడున్న పరిస్థితులపై భయం వద్దని సూచించారు. ఈ వైరస్ వృద్ధులు పిల్లల్లోఫ్లూ లక్షణాలను చూపుతుందని డేటాను పరిశీలించామని పెద్ద మార్పులేమీ లేవని అన్నారు. సహజంగానే శీతాకాలంలో వైరస్ ఇన్‌ఫెక్షన్లు ఎక్కువ ఉంటాయని, అందుకోసం ఆసుపత్రులు, సామగ్రి పడకలు సిద్ధంచేసుకోవాలని సూచించారు. ఎవరికైనాసరే దగ్గుజలుబు ఉంటే ఎక్కువమందితో కలవడం మంచిది కాదని, మామూలుగా దగ్గు తుమ్మువచ్చినపుడు జేబురుమాలు, టవల్‌ను అడ్డుపెట్టుకుంటేచాలని సూచించారు.జలుబు జ్వరంఉంటే తగిన మందులు తీసుకుంటే సరిపోతుందని సూచించారు.

## మంత్రుల పనితీరుపై సిఎం చంద్రబాబు దృష్టి

>> తనను బాధ్యుడిని చేయొద్దని చెప్పేశారు సీఎం. పనితీరు సరిగా లేదన్నది ఒక కారణమైతే.. ఆరునెలల పనితీరుపై నివేదికలు ఇవ్వకపోవడం చంద్రబాబు కోపానికి మరోకారణం. పలుసార్లు నివేదికలు కోరినా రామానాయుడు, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్ శ్రీనివాస్ తప్పా మరెవ్వరూ ఇవ్వలేదు. దీంతో ఇలాంటి నిర్లక్ష్యధోరణి సహించేదిలేదని చంద్రబాబు స్పష్టంచేశారు. ఆరు నెలల నివేదికలను మంత్రి నారాలోకేష్, డిప్యూటీ సీఎం పవన్‌కూడా ఇవ్వకపోవడం ఇప్పుడు చర్చకు దారి తీస్తోంది.

# మరిన్ని పోర్టులు, ఎయిర్‌పోర్టులు

>> యానికి వస్తే ఫీజిబులిటీ సర్వే పూర్తి అయ్యింది. రెండు ఫేజుల్లో 1,383 ఎకరాల్లో దీన్ని నిర్మించనున్నారు. ఇప్పటికే భూ సేకరణ ప్రారంభం అయ్యింది. ఫేజ్ 1లో 680, ఫేజ్ 2లో 536 ఎకరాల్లో దీన్ని చేపట్టనున్నారు. దగదర్తి ఎయిర్ పోర్టు నిర్మాణం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నిర్ణయించారు. 1379 ఎకరాల్లో నిర్మించాలని నాడు నిర్ణయించగా అందులో 635 ఎకరాల భూసేకరణ టీడీపీ ప్రభుత్వమే పూర్తి చేసింది. మరో 745 ఎకరాలు సేకరణ చేయాల్సి ఉంది. ఈ ఎయిర్ పోర్టుకు అన్ని అనుమతులు ఉన్నాయి. ఈ ప్రాంతంలో బిపిసిఎల్ రిఫైనరీ వస్తోంది. వీటికి తోడు ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుంటే ఇది కార్గోకు, ఇండస్ట్రీకి ఉపయోగపడేలా మంచి ఎయిర్ పోర్టు అవుతుంది. అదే విధంగా శ్రీ సిటీ సెజ్ లో ఎయిర్ స్ట్రిప్ తెచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు సిఎం చంద్రబాబు సూచించారు. ఒంగోలు ఎయిర్ పోర్ట్ కోసం 657 ఎకరాలు గుర్తించారు. దీనిపై ఫీజిబులిటీ స్టడీ చేయాల్సి ఉంది. పల్నాడు జిల్లా పరిధిలో నాగార్జున సాగర్ వద్ద 1670 ఎకరాల్లో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయనున్నారు. దీనిలో 500 ఎకరాలు సేకరించాల్సి ఉంది. దీనికి ఫారెస్ట్ క్లియరెన్స్ కావాలి. తాడేపల్లిగూడెం ఎయిర్ పోర్టు 1123 ఎకరాల్లో చేపట్టాలని నిర్ణయించారు. దీని సమీపంలో అటు రాజమండ్రి, ఇటు గన్నవరం ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దీంతో ఇక్కడ ఎయిర్ పోర్టు ఫీజిబులిటీని పరిశీస్తున్నారు. ఇకపోతే తునిఅన్నవరం మధ్య 757 ఎకరాల్లో ఎయిర్ పోర్టు తేలవాలని ప్రతిపాదించారు. ఈ ప్రాంతంలో రైల్వే లైన్, హైవే, వాటర్ బాడీ ఉందని అధికారులు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో కొత్త పరిశ్రమలు వస్తున్నాయని, నక్కపల్లిలో స్టీల్ ప్లాంట్, సిటీలు వస్తున్నాయని... ఆ ప్రాంతంలో ఎయిర్ పోర్టు అవసరం ఉందని సిఎం అన్నారు. అనకాపల్లి, కాకినాడ, విశాఖలకు దగ్గరలో ఈ ఎయిర్ పోర్టు వచ్చేలా చూడాలని సిఎం అన్నారు. అదే విధంగా తాడిపత్రి ప్రాంతంలో ఒక ఎయిర్ పోర్టుకు అవకాశం ఉందని దాన్ని కూడా పరిశీ లించాలని సిఎం చంద్రబాబు సూచించారు. అనంతరం గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. టెర్మినల్ పనుల్లో నూతన డిజైన్లను అధికారులు సిఎం వద్ద ప్రదర్శించారు. కూచిపూడి నృత్యం, అమరావతి స్థూపాలు థీమ్ గా ఎయిర్ పోర్టు డిజైన్లు సిద్ధం చేశారు. ఈ పనులను 6 నెలల్లో పూర్తి చేసి జూన్ నాటికి అందుబాటులోకి తేవాలని సిఎం సూచించారు. అదేవిధంగా భోగాపురం ఎయిర్ పోర్టు పనుల పురోగతిని కూడా అధికారులు వివరించారు. రాష్ట్రంలో ఎయిర్ పోర్టులతో పాటు ఏవియేషన్ యూనివర్సిటీ, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ఎయిర్ పోర్టుల్లో ప్రైవేటు ఫ్లైట్స్ పార్కింగ్ అవసరాలు పెరుగుతాయని వాటిని కూడా దృష్టిలో పెట్టుకుని నిర్మాణాలు చేపట్టాలని సిఎం సూచించారు.

## త్వరలో వెయ్యిపైగా విద్యుత్ బస్సులు రాక

>> బస్సులు అద్దె ప్రాతిపదికన మంజూరు అయ్యాయి. పుణ్యక్షేత్రమైన తిరుమలకు తిప్పేందుకు అదనంగా 350 విద్యుత్ బస్సులను మంజూరు చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు కేంద్ర గృహ, పట్టణ అభివృద్ధి వ్యవహారాలశాఖ మంత్రికి లేఖ రాయగా కేంద్రం అంగీకారం తెలిపింది. దీంతో ప్రస్తుతం కేంద్రం ఇచ్చే బస్సుల సంఖ్య 1050కి చేరింది. ప్రస్తుతం తిరుమల తిరుపతి మధ్య 50 విద్యుత్ బస్సులు తిరుగుతుండగా భక్తులకు మరిన్ని విద్యుత్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. విశాఖపట్నం సిటీ 100, విజయవాడ సిటీ 100, గుంటూరు సిటీ100 , నెల్లూరు సిటీకి 100 బస్సులు చొప్పున కేటాయించనున్నారు.రాజధాని అమరావతికే 50 విద్యుత్ బస్సులు కేటాయించారు. కర్నూలు 50, కడప 50, అనంతపురం50, కాకినాడ50, రాజమహేంద్రవరం 50 బస్సులు చొప్పున మంజూరు చేశారు. వచ్చేఐదేళ్లలో 2537 బస్సులను తొలగించి వాటి స్థానంలో కొత్త బస్సులు ప్రవేశపెట్టాలి. ఈ బస్సులన్నింటినీ తప్పని సరిగా విద్యుత్ బస్సులే ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## బుడమేరు వరద నుంచి విజయవాడ రక్షణకు చర్యలు

>> వెళ్ళే ఛానల్ విస్తరణ పనులను గత ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. బుడమేరు ఛానెల్ కు సమాంతరంగా ఓల్డ్ ఛానెల్‌ను కూడా 10 వేల క్యూసెక్కుల సామర్థంతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. కొల్లేరు నుంచి ఎటువంటి అడ్డంకులు లేకుండా సముద్రానికి వెళ్లేలా ఉప్పుటేరును అభివృద్ధి చేస్తామన్నారు. ఇదేఅంశం మీద ఈనెల 18న మరోసారి సమీక్ష చేస్తా మన్నారు. బుడమేరు వరద నియంత్రణపై ముఖ్యమంత్రి చంద్ర బాబుకు సమగ్రనివేదిక అందించేలా ఇరిగేషన్, మున్సిపల్, రెవిన్యూ శాఖల అధికారులతో సమీక్ష చేశామని తెలిపారు. బుడమేరు డైవర్షన్ కెనాల్‌ను 37,500 క్యూసెక్కులకు పెంచేలాపెండింగ్ పనులు పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ రూపొందించామన్నారు. వెలగలేరు రెగ్యులేటర్ నుంచి కొల్లేరు వరకు ఓల్డ్ ఛానెల్ సామర్ధ్యాన్ని పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచన చేశామని అన్నారు. గత టీడీపీ హాయాంలోనే బుడమేరు డైవర్షన్ ఛానెల్ 35 వేల క్యూసెక్కులకు పెంచేలా రూ.464 కోట్లతో టెండర్లు అప్పగించి 80 శాతం పనులు పూర్తి చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బుడమేరు విస్తరణకు నిధులు ఉన్నా మిగిలిన 20శాతం పనులకు సంబంధించి తట్ట మట్టి గానీ, బస్తా సిమెంట్ పని గానీ చేయలేదని విమర్శించారు. ఈసమీక్షా సమావేశానికి ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, మున్సిపల్ వ్యవహారాలశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కన్నబాబు, సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, ఇరిగేషన్ ఈఎన్సీ వెంకటేశ్వరావులతో పలువురు పాల్గొన్నారు.

## 'ఉచిత బస్సు'పై కర్ణాటకలో అధ్యయనం

**విజయవాడ.జనవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉగాది నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అందుబాటులోకి తీసుకుని రావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో కర్ణాటకలో అమలవుతున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై అధ్యయనం కోసం ఏపీ రవాణాశాఖమంత్రి రాంప్రసాద్ నేతృ త్వంలో బెంగళూరులో పర్యటన చేపట్టింది. కర్ణాటక రాష్ట్ర రవాణ శాఖ మంత్రి రామలిం గారెడ్డి సహా కర్ణాటక ఆర్టీసీ అధికారులతో ఏపీ మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి గుమ్మిడి సంధ్యారాణి, హోమ్ మంత్రి అనిత, ఆంధ్రప్రదేశ్‌రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండేతో కలిసి ఈ పథకం అమలు చేయడంవల్ల అక్కడి మహిళా ప్రయాణికులకు కలుగుతున్న సౌకర్యం, లబ్ధిగురించి కర్ణాటక బస్సుల్లో ప్రయాణం చేస్తూ వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది.

## ఇక తెలుగులోనే

>> కారణంగా చాలా మందికి అర్థమయ్యే పరిస్థితి ఉండదు. ఇప్పుడు అధికార ఉత్తర్వులు తెలగులో వస్తే ప్రజలకు కూడా అర్థమవుతాయి. దీని వల్ల పాలనపై ప్రజల్లో అవగాహన పెరిగే అవకాశం కూడా ఉంటుంది. ప్రభుత్వ నిర్ణయంపై పలువురు భాషాభిమానులు సంతృప్తి వ్యక్తం చేసే అవకాశం ఉంది.

## జనసేన ప్లీనరీ

>> ప్లీనరీలో వివిధ అంశాలపై చర్చాగోష్టులు ప్రజోపయోగంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపి తంగెళ్ల ఉదరు శ్రీనివాస్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యేలు పంతం నానాజీ, లోకం మాధవి, అరవ శ్రీధర్, బొల్లిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 8న ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఈనెల 8వ తేదీన విశాఖపట్నం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో సమావేశం ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సమావేశంలో జిఏడి ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, పిహెచ్డి రామకృష్ణ, హరి నారాయణ తదితరులు పాల్గొన్నారు. విశాఖపట్నం జిల్లా కలెక్టర్, పోలీసు కమీషనర్, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్లు, ఎస్పిలు తదితరులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 04-01-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
పంచమి రా.10.01
శతభిష రా.9.23
వర్జ్యం : రా.3.29-5.01
దు.ఉ.6.46-8.18
శుభసమయం : ఉ.8.20-9.15,
సా.5.30-6.30
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** కళలు, క్రీడలు, చదువులు మరియు సాంకేతిక కార్యక్రమములకు సంబంధించిన విషయాలలో శ్రద్ధను కనబరుస్తారు.

**వృషభం:** ఉన్నతికి సంబంధించిన విషయాలలో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో కొన్ని అనుకొని మార్పులు చేసి తద్వారా లాభపడతారు.

**కర్కాటకం :** జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకోవడానికి మధ్యవర్తులను ఆశ్రయిస్తారు.

**సింహం:** కొన్ని అనుకూల ఫలితాలు సంభవం. వ్యవసాయరంగంలో వారికి జాగ్రత్త అవసరం.

**కన్య :** వృత్తి, ఉద్యోగ వ్యాపారములలో పూర్వము చేసిన ప్రయత్నములు సత్ఫలితాలనిస్తాయి.

**తుల :** రాజకీయ వ్యవహారములు, లిటిగేషన్ వ్యవహారాలు, పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ సానుకూలపడతాయి.

**వృశ్చికం:** దైవ సంబంధమైన కార్యములు పాల్గొంటారు. కొన్ని విషయాలు గోప్యము అవసరము.

**ధనుస్సు:** నూతనంగా ప్రభుత్వ వసతి, గృహం, వాహనం మొదలైన వాటికై మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** పిల్లల విషయంలో మీ బాధ్యతలు కొంతవరకు తగ్గుముఖం పడతాయి.

**కుంభం:** కుటుంబంలో చాలాకాలంగా అనుకుంటున్న ఒక కార్యక్రమానికి శ్రీకారం చుడతారు.

**మీనం :** నిర్మాణ కార్యక్రమాలకు కొన్ని ఆటంకాలు ఏర్పడవచ్చు. ఆర్థికపరిస్థితి ఆశాజనకంగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## మళ్లీ లండన్‌కు!

>> పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలంటూ సీబీఐని కోర్టు ఆదేశించింది. సీబీఐ కౌంటర్ దాఖలు చేసిన అనంతరం కోర్టులో వాదనలు ప్రారంభంకానున్నాయి.


THE GOVERNMENT OF BODOLAND
Results of 02/01/2025
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 457378
2nd Prize Rs.7000/- 28658
3rd Prize Rs.3500/-
07126 14624 32836 53049 55538
65049 65937 78380 81320 82106
4th Prize Rs.200/-
0358 1033 2407 2929 3737
5790 6095 8271 9347 9846
5th Prize Rs.100/-
2025 2573 5000 5700 6886
7751 7987 8378 8695 9719
6th Prize Rs.50/-
0091 2602 4716 6074 7668 8749
[illegible]

SINGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 119001
2nd Prize Rs.7000/- 66603
3rd Prize Rs.3500/-
02023 02972 13193 40938 51896
59743 65098 71776 72696 93590
4th Prize Rs.200/-
0400 2270 2458 2730 3521
4625 5436 6663 7246 7424
5th Prize Rs.100/-
0014 1098 2705 4278 4379
4560 5608 6078 6444 7590
6th Prize Rs.50/-
0015 2091 4097 6131 7239 8413
[illegible]

KUIL SERIES Dr No:27
1st Prize Rs.100000/- 985775
2nd Prize Rs.7000/- 20228
3rd Prize Rs.3500/-
03594 04024 06871 13356 13615
25786 34392 50860 68949 77201
4th Prize Rs.200/-
0027 0224 1157 1294 1429
2972 4341 7181 7674 8118
5th Prize Rs.100/-
0753 1924 1962 3865 4198
6324 6640 7194 9411 9827
6th Prize Rs.50/-
[illegible]

ROSA SERIES Dr No:27
1st Prize Rs.100000/- 766851
2nd Prize Rs.7000/- 87439
3rd Prize Rs.3500/-
00588 21589 24656 34911 45184
56911 59394 60108 83964 95403
4th Prize Rs.200/-
0828 2266 2784 3304 4694
5945 7116 8111 8664 9640
5th Prize Rs.100/-
1725 2008 3887 4222 5107
6736 6956 6979 7167 7855
6th Prize Rs.50/-
[illegible]

KUMARAN SERIES Dr No:27
1st Prize Rs.100000/- 824644
2nd Prize Rs.7000/- 44514
3rd Prize Rs.3500/-
09139 33774 33919 36154 42433
63886 69371 70217 83947 94856
4th Prize Rs.200/-
0081 1963 2578 2716 5474
5481 7136 7956 8696 8950
5th Prize Rs.100/-
0225 2992 3233 4425 7573
7742 8036 8231 9107 9214
6th Prize Rs.50/-
[illegible]

VISHNU SERIES Dr No:27
1st Prize Rs.100000/- 642933
2nd Prize Rs.7000/- 53371
3rd Prize Rs.3500/-
01710 04792 05866 14032 42898
45930 77026 89207 94494 95106
4th Prize Rs.200/-
0246 1507 2491 2863 4690
5811 6580 6948 8296 9454
5th Prize Rs.100/-
0280 1081 2865 5586 6060
6842 6913 8106 8352 9070
6th Prize Rs.50/-
[illegible]

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/01/2025
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:27
1st Prize Rs.100000/- 214599
2nd Prize Rs.7000/- 80651
3rd Prize Rs.3500/-
04464 21122 26518 32436 48470
64921 82360 83303 87226 95037
4th Prize Rs.200/-
0359 0593 2095 3365 3506
3843 5083 6981 9735 9954
5th Prize Rs.100/-
0417 1696 2037 2953 3022
4459 5137 7265 8944 9910
6th Prize Rs.50/-
0048 1830 3549 5385 7055 8583
[illegible]

THANGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 452208
2nd Prize Rs.7000/- 64800
3rd Prize Rs.3500/-
17019 18393 27437 40172 52287
56620 65399 85231 88476 90598
4th Prize Rs.200/-
0168 0357 3534 4012 4600
6102 7224 7509 7724 8740
5th Prize Rs.100/-
1151 2221 4242 4458 5090
5275 7602 7957 8418 9017
6th Prize Rs.50/-
0157 2328 4453 6418 8117 9175
[illegible]

ABBLE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 348373
2nd Prize Rs.7000/- 35232
3rd Prize Rs.3500/-
04459 08743 17835 18934 20948
49243 54350 60976 70835 91825
4th Prize Rs.200/-
0953 2466 3003 4509 4955
5365 5666 5868 6137 9871
5th Prize Rs.100/-
0988 1360 1608 2567 3734
5074 5988 6974 7143 7665
6th Prize Rs.50/-
[illegible]

NALLANERAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 939341
2nd Prize Rs.7000/- 95938
3rd Prize Rs.3500/-
08187 21833 24734 38674 49981
52077 54984 56167 56651 59790
4th Prize Rs.200/-
0065 2577 2997 4090 4102
4467 4880 6593 7780 7981
5th Prize Rs.100/-
0604 1271 2373 2911 3100
5540 8977 9304 9878 9919
6th Prize Rs.50/-
[illegible]

SWARNALAXMI SERIES Dr No:27
1st Prize Rs.100000/- 351925
2nd Prize Rs.7000/- 95717
3rd Prize Rs.3500/-
16251 16743 27514 38344 38712
49320 51199 62599 73366 84681
4th Prize Rs.200/-
0508 0961 2376 5415 6073
7306 7315 8436 8616 8841
5th Prize Rs.100/-
0880 1036 1650 3450 4249
6247 6347 8040 8226 9983
6th Prize Rs.50/-
[illegible]

LION SERIES Dr No:27
1st Prize Rs.100000/- 315707
2nd Prize Rs.7000/- 48956
3rd Prize Rs.3500/-
15212 26477 37288 48341 59309
61454 72332 83327 83479 94251
4th Prize Rs.200/-
1375 1431 2182 5184 5442
5447 7631 8236 8328 8569
5th Prize Rs.100/-
0057 0071 1383 1494 4425
5239 6930 7241 9222 9561
6th Prize Rs.50/-
[illegible]

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/01/2025
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 119355
2nd Prize Rs.7000/- 81422
3rd Prize Rs.3500/-
04043 11470 18328 20985 27592
46822 60393 85580 86635 99494
4th Prize Rs.200/-
0285 1442 3832 5327 5527
5787 7202 8160 9692 9854
5th Prize Rs.100/-
1189 2824 4463 5738 7252
8681 8794 8943 8951 9173
6th Prize Rs.50/-
0011 2487 3750 5096 6738 8349
[illegible]

SINGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 111536
2nd Prize Rs.7000/- 35415
3rd Prize Rs.3500/-
06155 19384 30578 58651 61365
65465 66712 68222 74388 93989
4th Prize Rs.200/-
0092 2566 3393 3452 6767
7669 7909 8023 8122 9509
5th Prize Rs.100/-
0035 0562 0628 3750 4811
5615 6714 8552 9440 9734
6th Prize Rs.50/-
0054 1807 3291 4826 6350 8060
[illegible]

KUIL SERIES Dr No:27
1st Prize Rs.100000/- 723210
2nd Prize Rs.7000/- 03974
3rd Prize Rs.3500/-
07392 12085 25914 35699 46984
63414 82955 83219 88302 97258
4th Prize Rs.200/-
0683 1640 1800 2408 2582
2984 4002 5984 8540 9864
5th Prize Rs.100/-
0082 1218 1668 2992 3129
5456 5810 6751 8349 9218
6th Prize Rs.50/-
[illegible]

ROSA SERIES Dr No:27
1st Prize Rs.100000/- 811730
2nd Prize Rs.7000/- 92006
3rd Prize Rs.3500/-
11099 12330 20967 21156 34811
35831 41828 52239 63016 89729
4th Prize Rs.200/-
2498 3248 4715 5048 5163
6552 7263 7403 7415 7527
5th Prize Rs.100/-
0650 3000 3014 3136 3215
4515 4644 5222 7086 8870
6th Prize Rs.50/-
[illegible]

KUMARAN SERIES Dr No:27
1st Prize Rs.100000/- 924387
2nd Prize Rs.7000/- 54432
3rd Prize Rs.3500/-
01501 25196 32107 34610 39455
41644 55781 58179 69631 70440
4th Prize Rs.200/-
1334 2320 3074 3351 3425
4273 4364 7793 8485 8614
5th Prize Rs.100/-
0746 1867 2151 4045 5397
5745 6165 6526 6614 9154
6th Prize Rs.50/-
[illegible]

VISHNU SERIES Dr No:27
1st Prize Rs.100000/- 153701
2nd Prize Rs.7000/- 63199
3rd Prize Rs.3500/-
06705 14532 16958 20426 21555
23790 58644 64030 77299 82876
4th Prize Rs.200/-
0806 1007 1490 2230 3505
4609 4796 4968 6987 9539
5th Prize Rs.100/-
0457 1228 3458 3705 4371
4879 5378 7040 9262 9305
6th Prize Rs.50/-
[illegible]

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/01/2025
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:27
1st Prize Rs.100000/- 561877
2nd Prize Rs.7000/- 68250
3rd Prize Rs.3500/-
01070 02018 34862 44495 60193
62718 66480 69762 73301 77531
4th Prize Rs.200/-
0797 1434 2405 2570 2749
4444 5467 5698 8088 8537
5th Prize Rs.100/-
3307 3794 4382 5130 6521
7661 8043 8622 9065 9093
6th Prize Rs.50/-
0035 2095 3390 4773 6878 8818
[illegible]

THANGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 317560
2nd Prize Rs.7000/- 88696
3rd Prize Rs.3500/-
17070 21317 25602 27639 28943
33209 57672 60304 63706 88460
4th Prize Rs.200/-
0379 0716 1388 1571 2308
4170 5239 6166 7132 9501
5th Prize Rs.100/-
1723 2429 2777 3516 4754
6291 7626 8998 9450 9646
6th Prize Rs.50/-
0019 2059 3519 4985 7050 8644
[illegible]

ABBLE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 675122
2nd Prize Rs.7000/- 84006
3rd Prize Rs.3500/-
00567 05436 24224 27220 48149
62813 63881 65433 75168 98037
4th Prize Rs.200/-
0739 4303 4613 4757 5711
6014 6130 7209 7453 7990
5th Prize Rs.100/-
0244 0535 1106 2185 2959
3461 5904 7173 7621 9859
6th Prize Rs.50/-
[illegible]

NALLANERAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 794758
2nd Prize Rs.7000/- 23158
3rd Prize Rs.3500/-
21337 22777 23601 69543 73400
81705 82019 83726 91203 96773
4th Prize Rs.200/-
0595 1055 1280 1748 2276
2691 2765 4246 8203 9414
5th Prize Rs.100/-
0596 2412 3214 5185 6664
7242 7435 8068 8307 8824
6th Prize Rs.50/-
[illegible]

SWARNALAXMI SERIES Dr No:27
1st Prize Rs.100000/- 685828
2nd Prize Rs.7000/- 74766
3rd Prize Rs.3500/-
17313 28258 39254 41264 41778
52638 63533 74468 85298 96213
4th Prize Rs.200/-
1768 2009 2243 3305 3359
3972 4913 5585 8717 9426
5th Prize Rs.100/-
0522 2832 3622 4355 6261
7612 7850 9192 9354 9691
6th Prize Rs.50/-
[illegible]

LION SERIES Dr No:27
1st Prize Rs.100000/- 795832
2nd Prize Rs.7000/- 95239
3rd Prize Rs.3500/-
16154 16595 27489 38182 49376
49828 51692 62355 73499 84242
4th Prize Rs.200/-
0093 0352 3887 4152 5788
5988 6486 7577 8679 9894
5th Prize Rs.100/-
0578 1597 2911 3432 4595
5664 6337 6812 7696 9839
6th Prize Rs.50/-
[illegible]

04-01Pg3exHMNWJQERGUNTUR.qxd:04-01Pg3exHMNWJQER.qxd 01/01/01 9:47 AM Page 1



# యువతకు ఉద్యోగ కల్పనే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి సవిత

## - యువత డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలి



యువ కెరటాలు కార్యక్రమంలో మంత్రి సవిత

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ భద్రత కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ పనిచేస్తున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనిలో భాగంగా ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేపడుతూనే.. మరో వైపు భారీ ఎత్తున పెట్టుబడులు తీసుకొచ్చి పెద్ద పెద్ద పరిశ్రమలను ఏర్పాటు చేసి ప్రైవేటు రంగంలో యువతకు ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. మచిలీపట్నంలో శుక్రవారం కొల్లు ఫౌండేషన్ నిర్వహించిన యువ కెరటాలు కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలో ఎక్కడా లేనంత యువత మన దేశంలో ఉందని, ఆ యువశక్తిని సక్రమంగా వినియోగించుకుంటే ప్రపంచంలో మేటి దేశంగా ఆవిర్భవించడం ఖాయమన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకొస్తు న్నారని, ప్రతిష్ఠాత్మక బీపీసీ ఎల్, టీసీఎస్ వంటి దిగ్గజ కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు. యువతలో స్కిల్ డవలప్ చేసి...ఆయా పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యం కలిగేలా శిక్షణ ఇస్తూ, ఉదోగ్యాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటిలోనూ ఒకరిని పారిశ్రామిక వేత్తగా రూపొందించే ప్రణాళికలు సైతం రూపొందించామన్నారు. ఎస్ఎంఈలు, కార్పొరేషన్ల ద్వారా యూనిట్లు ఏర్పాటు చేసి యువత తమ కాళ్ల మీద తాము నిలబడేలా చంద్రబాబు ప్రభుత్వం పెద్ద ఎత్తున స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు శనివారం నుంచి మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామన్నారు. 201419 మధ్య కాలంలో అప్పటి తమ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన అమలు చేసినా, తరవాత వచ్చిన జగన్ నిలిపేశారని మంత్రి సవిత మండిపడ్డారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన సాగిస్తున్నామన్నారు. కొల్లు ఫౌండేషన్ సేవలు భేష్‌వివేకానందుడి స్ఫూర్తితో కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను మంత్రి సవిత కొనియాడారు. యువ కెరటాల పేరుతో 12 ఏళ్లుగా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యువతను గ్లోబల్ లీడర్స్, గ్లోబర్ సిటిజన్స్ గా తీర్చిదిద్దుతున్న కొల్లు ఫౌండేషన్ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. కొల్లు ఫౌండేషన్...సీఎం చంద్రబాబు ఆశయాన్ని నిలబెట్టేలా పనిచేస్తోందన్నారు. యువ కెరటాలు కార్యక్రమంలో పాల్గొనడం ఆనందం కలిగిస్తోం దన్నారు.

# విశాఖ సెంట్రల్ జైల్లో సెల్ఫోన్ రాకెట్

## ముమ్మర తనిఖీలతో బయటపడుతున్న గంజాయి, సెల్ ఫోన్లు

**విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త:** విశాఖ సెంట్రల్ జైల్ లో గంజాయి, సెల్ఫోన్ రాకెట్ కొనసాగుతూనే ఉంది. విశాఖ జైల్లో గంజాయి స్మగ్లింగ్‌తో పాటు పెద్ద ఎత్తున సెల్ఫోన్లను చాలా కాలంగా జైలు సిబ్బంది ఖైదీలకు అందజేస్తూ వస్తున్నారు. ఇది ఒక పెద్ద రాకెట్ గానే చెప్పుకోవచ్చు. కొద్దిరోజుల కిందట 37 మంది జైలు సిబ్బందిని ఇక్కడి నుంచి అధికారులు బదిలీ చేయడంతో పెద్ద ఎత్తున నిరసనలకు దిగిన సంగతి తెలిసిందే. బదిలీ అయిన సిబ్బంది స్థానంలో 28 మంది వివిధ ప్రాంతాల నుంచి బదిలీలపై విశాఖ సెంట్రల్ జైలుకు వచ్చారు. ఈ బదిలీల ఘటన జరగక ముందు సెంట్రల్ జైల్లో ఉన్నతాధికారులు తనిఖీలు జరుపుతున్న సమయంలో అప్పుడున్న కొంతమంది సిబ్బంది సెల్ ఫోన్లు, గంజాయి అధికారుల కంటపడకుండా జాగ్రత్త పడేవారు. కొత్తగా వచ్చిన సిబ్బందితో ప్రస్తుత జైలు సూపరింటెండెంట్ తనిఖీలు చేసిన సంగతి తెలిసిందే. సిబ్బంది ఖైదీలకు అందించిన సెల్ ఫోన్లు గంజాయిని వెలికి తీస్తున్నారు.

# సామాన్యభక్తులకు సులభంగా వైకుంఠద్వార దర్శనం

## - పుష్పాలంకరణల కోసం మైసూరు నిపుణులు

**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పది రోజుల వైకుంఠద్వార దర్శనాలు సామాన్యభక్తులకు మరింత సులభ తరంగా కల్పించడమే ధ్యేయంగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయా లని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ఆదేశించారు.జనవరి 10వ తేదీ వైకుంఠ ఏకాదశి, 11న ద్వాదశి పర్వదినాలతోబాటు మరో ఎనిమిదిరోజులు వైకుంఠద్వార దర్శనాలు సామాన్యభక్తులకు అసౌకర్యం లేకుండా చూడాలని తెలిపారు. వైకుంఠద్వార దర్శనాలు ఏర్పాట్లు, సౌకర్యాలపై శుక్రవారం సాయంత్రం అన్నమయ్యభవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, ఐటి జిఎం శేషారెడ్డి,టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారిరవి, పిఆర్ఒ నీలిమతో కలసి ఇఒ శ్యామలరావు సమీక్షించారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో జారీచేసిన దర్శన టిక్కెట్లుగాక ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో ఎస్ఎస్‌డి టైమ్‌స్లాట్ టోకెన్లు జారీ, పదిరోజులు వైకుంఠ ద్వార దర్శనాలు, భక్తులవాహనాలకోసం పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలన్నారు. వైకుంఠ ఏకాదశి ముఖ్యాంశాలతో డాక్యుమెంట్ రూపొందించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఇఒకు అదనపు ఇఒ చౌదరి వివరించారు.


కెనరా బ్యాంక్ Canara Bank
ఎఆర్ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, 2వ అంతస్తు, లక్ష్మి అవెన్యూ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
(1) మెస్సర్స్. అఖిల ఆగ్రో ప్రొడక్ట్స్, ఫ్లాట్ నెం: 501, బృందావన్ రెసిడెన్సి, 8వ లైను, చంద్రమౌళినగర్, గుంటూరు-522007. (2) మెస్సర్స్. శ్రీ జంపని కృష్ణ బాబు, తండ్రి: లాతయ్య, ఫ్లాట్ నెం: 501, బృందావన్ రెసిడెన్సి, 8వ లైను, చంద్రమౌళినగర్, గుంటూరు-522007. (3) శ్రీమతి. జంపని జయలక్ష్మి, భర్త: జె కృష్ణ బాబు, ఫ్లాట్ నెం: 501, బృందావన్ రెసిడెన్సి, 8వ లైను, చంద్రమౌళినగర్, గుంటూరు-522007. (4) జంపని అనూష, తండ్రి: జె కృష్ణబాబు, ఫ్లాట్ నెం: 501, బృందావన్ రెసిడెన్సి, 8వ లైను, చంద్రమౌళినగర్, గుంటూరు-522007. (5) మెస్సర్స్. జెఎల్‌డిఎమ్ గార్డెన్స్, ఫ్లాట్ నెం: 501, బృందావన్ రెసిడెన్సి, 8వ లైను, చంద్రమౌళినగర్, గుంటూరు-522007.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ మెస్సర్స్. అఖిల ఆగ్రో ప్రొడక్ట్స్, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ. 10,04,10,309.50 (అక్షరాల పది కోట్ల నాలుగు లక్షల పది వేల మూడు వందల తొమ్మిది రూపాయలు మరియు యాభై పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 08.02.2018 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 07-05-2018న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు ప్రముఖ వార్తాపత్రికలలో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 30.12.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.33,96,01,489.00/- (అక్షరాల ముప్పై మూడు కోట్ల తొంభై అరు లక్షల ఒక వెయ్యి నాలుగు వందల ఎనభై తొమ్మిది రూపాయలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల, గుంటూరు నుండి హైదరాబాద్ రోడ్డు, పులిచింతల రెహాబిలిటేషన్ కాలనీ ప్రక్కన, అయ్యప్ప స్వామి గుడి దగ్గర, అయ్యప్ప ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రక్కన, డి.నెం. 8/ఎ2ఎ, 9/1, ప్లాట్ నెం. 1-54 (3,7-10,27,45,46 నెంలు కాకుండా), సేల్‌డీడ్ నెం. 2807/2013, తేది. 29-05-2013 మరియు 5490/2013, తేది. 19-11-2013 ప్రకారం 11616 చ॥గ॥లు రెసిడెన్షియల్ స్థలం. హద్దులు: తూర్పు: ఎన్ఎస్‌పి కాలువ మరియు నసం వెంకటేశ్వర్లు యొక్క ఆస్తి, దక్షిణం: గద్దం దేవయ్య యొక్క ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: దాచినేని ఆంజనేయులు యొక్క ఆస్తి. టైటిల్ హోల్డర్/తనఖాదారుని పేరు: మెస్సర్స్ జెఎల్‌డిఎమ్ గార్డెన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ జంపాని కృష్ణబాబు, తండ్రి: లాతయ్య (పార్టనర్ల భర్త మరియు తండ్రి).

తేది: 30-12-2024, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


# స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సీరాజ్‌ను

## అభినందించిన మంత్రి

**మంగళగిరి,జనవరి 3,ప్రభాతవార్త :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ 2025అవార్డు అందుకున్న గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన స్కేటింగ్ క్రీడాకారిణి మాత్రపు జెస్సీ రాజ్ కుటుంబంతో కలసి విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లిలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. స్కేటింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బాల పురస్కార్ అవార్డు అందుకున్న జెస్సీ రాజ్‌ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# సంఘ సంస్కర్త, రచయిత్రి సావిత్రిబాయి పూలేకు చంద్రబాబు, నారా లోకేష్ నివాళి

విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి: సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, రచయిత్రి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందిస్తూ.. స్త్రీ విద్యపై ప్రప్రథమంగా గళమెత్తిన ఉద్యమకారిణి, ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘననివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి మనకు ఆదర్శమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆనాటి కట్టుబాట్లను కాదని 1848లోనే సావిత్రిబాయి పూలే పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించడం అనేది అసామాన్య విషయం. ఆనాటి ఆమె చొరవ తెలుగుదేశం పార్టీ మహిళా సాధికారత సిద్ధాంతానికి ఆలంబనగా మారి మహిళా రిజర్వేషన్లకు దారి తీసిన విషయం తెలిసిందే. కులమత భేదాలకు అతీతంగా సమాజం కోసం తపించిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మరొక్క మారు ఘననివాళి అర్పిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, రచయిత్రి అయిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఘనంగా నివాళులు అర్పించారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి సావిత్రిబాయి అని అన్నారు."మనకున్నది ఒకే ఒక శత్రువు, ఆ శత్రువే అజ్ఞానం. విద్యావంతులమై ఆ శత్రువుని తుదముట్టించడమే మన లక్ష్యం అని నినదించారని తెలిపారు. మహిళల జీవితాల్లో విప్లవాత్మకమైన చైతన్యం తీసుకువచ్చిన ధీశాలి సావిత్రిబాయి అని కొనియాడారు. తాను అనుకున్న లక్ష్య సాధన కోసం చివరి శ్వాస వరకు శ్రమించారని తెలిపారు. సామాజిక పోరాట యోధురాలు సావిత్రిబాయి స్ఫూర్తిని కొనసాగించడమే మనం అర్పించే ఘన నివాళి అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘన నివాళులు సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్త్రీ విద్యపై మొట్టమొదటిసారి గళమెత్తిన ఉద్యమకారిణి అని, మహిళల విద్య కోసం ఎంతోగానో శ్రమించిన దేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని జనసేనాని పేర్కొన్నారు. తన జీవితాన్ని మహిళలకు విద్య అందించడం కోసం, మహిళా సాధికారత కోసం అంకితం చేసిన ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు అని కొనియాడారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి అందరికీ ఆదర్శం అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే దంపతులు ఎంతో కృషి చేశారని పవన్ గుర్తు చేశారు.


కెనరా బ్యాంక్ Canara Bank
ఎఆర్ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, 2వ అంతస్తు, లక్ష్మి అవెన్యూ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
(1) మెస్సర్స్. బాలాజీ బ్రిక్ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్: బలుసు లవ కుమార్ (మరణించినారు), డి.నెం. 567/ఎ, 579, సందివెలుగు రోడ్డు, గుంటూరు. (2). శ్రీమతి. బలుసు కృష్ణవేణి, డి.నెం. 54-119, ఎ.ఎస్ నగర్, అబ్దుల్ కలాం రోడ్డు, వెంకటేశ్వర స్వామి గుడి ఎదురుగా, సందివెలుగు రోడ్డు, గుంటూరు.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ మెస్సర్స్. బాలాజీ బ్రిక్ ఇండస్ట్రీస్, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ. 23,40,000.00 (అక్షరాల ఇరవై మూడు లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 10.11.2021 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 13.02.2022 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు ప్రముఖ వార్తాపత్రికలలో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 30.12.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.44,51,633.02/- (అక్షరాల నలభై నాలుగు లక్షల యాభై ఒక వెయ్యి అరు వందల ముప్పై మూడు రూపాయలు మరియు రెండు పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు-వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం-1: గుంటూరు మున్సిపల్ లిమిట్స్, గుంటూరు, గుంటూరు సబ్-జిల్లా, పాత గుంటూరు, సమీప డోర్ నెం. 19-16-265, డి.నెం.722/C, 714/A, 715/A, 722/D, 722/E, 712/A/3, సేల్ డీడ్ నెం: 9299/2015, తేది: 01.09.2015, ప్లాట్ నెం. 34 (దక్షిణ భాగం) లోని 146.00 చ॥గ॥ రెసిడెన్షియల్ స్థలం. టైటిల్ హోల్డర్/తనఖాదారుని పేరు: బలుసు లవ కుమార్.

ఆస్తి నెం.2: గుంటూరు మున్సిపల్ లిమిట్స్, గుంటూరు, గుంటూరు సబ్-జిల్లా, పాత గుంటూరు, డి.నెం.722/C, 714/A, 715/A, 722/D, 722/E, 712/A/3, సేల్ డీడ్ నెం: 7894/2012 తేది 06.07.2012, ప్లాట్ నెం.52 లోని 149.00 చ॥గ॥ రెసిడెన్షియల్ స్థలం. టైటిల్ హోల్డర్/తనఖాదారుని పేరు: బలుసు లవ కుమార్.

తేది: 30-12-2024, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురు అరెస్టు

## ప్రాణాలకు తెగించి ముఠాను పట్టుకున్న పోలీసులు

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త** జగ్గంపేట సర్కిల్ పరిధిలోని మా పోలీసు సిబ్బంది ప్రాణాలకు తెగించి గంజాయి ముఠాను పట్టుకున్నారని కాకినాడ ఎస్‌పి విక్రాంత్ పాటిల్ తెలిపారు. జగ్గంపేట సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్ గేట్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా రాజమహేంద్రవరం వైపుకు వెళుతున్న కారును అనుమానంతో ఆపేందుకు ప్రయత్నించారన్నారు. ఐతే కారు ఆపకుండా కానిస్టేబుల్ ఢీ కొని వెళ్లడంతో అతనికి గాయాలయ్యాయన్నారు. అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు. ప్రాణాలకు తెగించి ఆ కారును బూరుగుపూడి వద్ద పట్టుకోవడం జరిగిందన్నారు. కారులో ఉన్న 68.6 కేజీల గంజాయిని, నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

ఉత్తరప్రదేశ్ కు చెందిన తరుణ్ కుమార్, జాహిద్, ముస్తాకిమ్,మొహమ్మద్ జకీర్ ఖా అనే నలుగురిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. గాయాలు పాలైన కానిస్టేబుల్ లోవరాజు మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నడన్నారు.

24 గంటలు తిరగ కుండా పట్టుకోవడములో ఎంతో ధైర్య సాహసము చేసిన జగ్గంపేట సిఐ వై అర్ కె శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్ ఐ సతీష్, వారి సిబ్బంది, క్రైమ్ హెచ్‌సి జె. నాగరాజు,కానిస్టేబుల్

అర్. లోవరాజు, కానిస్టేబుల్ టి. ఎస్ దుర్గా ప్రసాద్, అర్. జయరాం, హోం గార్డ్స్ ప్రసాద్,గిరి లను ఆయన అభినందించారు.ఈ సమావేశంలో పెద్దాపురం డిఎస్పీ శ్రీహరి రాజు తదితరులు ఉన్నారు.

# గన్నవరంలో భారీస్థాయిలో హైందవ శంఖారావం

## 7లక్షలమంది రాక అంచనా

**గన్నవరం, జనవరి 3 , ప్రభాతవార్త :** హిందువుల్లో ఐక్యతను పెంపొందించటంతోపాటు, హిందూ ఆలయాల స్వయం ప్రతిపత్తి సాధించేందుకు హైందవశంఖారావ బహిరంగసభకు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. విశ్వహిం దూపరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 5వతేదీ కృష్ణాజిల్లా గన్నవరం విమానాశ్రయానికి సమీపంలోని కేసరపల్లి గ్రామపరిధిలో హైందవమహాసభ నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లు దాదాపు పూర్తికావచ్చాయి. 65ఎకరాల విస్తీర్ణంలో బహిరంగసభ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసభకు రెండు తెలుగురాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి హిందువులు పెద్దసంఖ్యలో తరలి వస్తారని అంచనా వేస్తున్నారు. ఈసభకు 15వేల మోటారుసైకిళ్ళు, 10వేల కార్లు, 5వేల బస్సు లు, 12 రైళ్ళలో సుమారు 7లక్షల మందికి పైగా హిందువులు తరలి వస్తారని ఒక అంచనా. విశ్వ హిందూపరిషత్ చరిత్రలో ఇది మరుపురాని ఘట్టంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం ఉదయం బహిరంగసభా వేదిక వద్ద విశ్వహిందూపరిషత్ నాయకులు బహిరంగసభ విశేషాలను మీడియాకు వివరించారు. విశ్వహిందూపరిషత్ నాయకులు రవికుమార్ మాట్లాడుతూ హైందవ శంఖారావం అనేది ఒక ప్రాంతానికి పరి మితమైంది కాదన్నారు. ఇది భారతదేశం మొత్తానికి సంబందించిన అంశంగా పేర్కొన్నారు. హిందూ దేవాలయాలు జీర్ణమై శిధిలావస్థలో ఉంటే ఒక్క రూపాయి కూడా ఇచ్చేందుకు ప్రభుత్వాలు ముందుకు రావటంలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ముస్లింలు, క్రైస్తవుల యాత్రలకు ప్రజలు కట్టిన పన్నుల నుండి నిధులు ఇస్తున్నారని, ఆలయాల్లోని అర్చకులకు మాత్రం దేవాలయాల హుండీలలో వచ్చిన డబ్బులు ఇస్తున్నారని తెలిపారు. మన దేశంలో దేవాలయాల భూములు 60శాతంకు పైగా అన్యాక్రాంతం అయిపోయాయన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank
ఎఆర్ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, 2వ అంతస్తు, లక్ష్మి అవెన్యూ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
(1) మెస్సర్స్. సూర్య కాటన్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ కట్టా రోసి రెడ్డి, డి.నెం. 4-5-120, 2వ అంతస్తు, 4వ లేన్, కొరిటిపాడు, గుంటూరు- 522007. (2). శ్రీ. కట్టా రోసి రెడ్డి, తండ్రి: పెద వేమ రెడ్డి, డి.నెం. జంగంగుంట్లపాలెం, మేడికొండూరు మండలం, గుంటూరు-522040.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ మెస్సర్స్. సూర్య కాటన్ ట్రేడర్స్, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ. 1,81,28,499.04 (అక్షరాల ఒక కోటి ఎనభై ఒక్క లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల తొంభై తొమ్మిది రూపాయలు నాలుగు పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 07-04-2021 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 20-07-2021 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును 23-07-2021 న రెండు ప్రముఖ వార్తాపత్రికలలో అనగా ఈనాడు (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 30.12.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.2,92,09,329.75/- (అక్షరాల రెండు కోట్ల తొంభై రెండు లక్షల తొమ్మిది వేల మూడు వందల ఇరవై తొమ్మిది రూపాయలు డబ్బై ఐదు పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, ఫిరంగిపురం సబ్-జిల్లా, నరసరావుపేట రెవెన్యూ జిల్లా, మేడికొండూరు మండలం, జంగంగుంట్లపాలెం గ్రామం, డి.నెం: 24/2, వ్యవసాయేతర భూమి, డాక్యుమెంట్ నెం: 3872/2015 ప్రకారం ఎ. 0.22 సెంట్లు ఖాళీ భూమి. టైటిల్ హోల్డర్/తనఖాదారుని పేరు: 1. కట్టా పెద వేమ రెడ్డి, 2. కల్లి చిన గోపి రెడ్డి, 3. కారుమూరి వీరా రెడ్డి, 4. కట్టా రోసి రెడ్డి, 5. కట్టా కోటి రెడ్డి.

ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, ఫిరంగిపురం సబ్-జిల్లా, నరసరావుపేట రెవెన్యూ జిల్లా, మేడికొండూరు మండలం, జంగంగుంట్లపాలెం గ్రామం, డి.నెం: 11/1, వ్యవసాయేతర భూమి, డాక్యుమెంట్ నెం: 3872/2015 ప్రకారం ఎ. 0.93 1/4 సెంట్లు ఖాళీ భూమి. టైటిల్ హోల్డర్/తనఖాదారుని పేరు: 1. కట్టా పెద వేమ రెడ్డి, 2. కల్లి చిన గోపి రెడ్డి, 3. కారుమూరి వీరా రెడ్డి, 4. కట్టా రోసి రెడ్డి, 5. కట్టా కోటి రెడ్డి.

తేది: 30-12-2024, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ఎఆర్ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, 2వ అంతస్తు, లక్ష్మి అవెన్యూ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
(1). మెస్సర్స్ ఓవస్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రెసిడెంట్ శ్రీమతి. యర్రం హారిక, భర్త: వై రాజశేఖర్ రెడ్డి మరియు సెక్రటరీ శ్రీ వై రాజశేఖర రెడ్డి, తండ్రి: రామి రెడ్డి, ఫ్లాటు నెం. 502, ఎమ్.సి.ఆర్ కాంప్లెక్స్, శ్రీ స్వామి అయ్యప్ప హౌసింగ్ సొసైటీ, మాదాపూర్, హైదరాబాద్-500081. (2). శ్రీమతి. యర్రం హారిక, భర్త: యర్రం రాజశేఖర్ రెడ్డి, ఫ్లాట్ నెం.115 పి, స్వామి అయ్యప్ప సొసైటీ, మాదాపూర్, హైదరాబాద్-500081. (3). శ్రీ ఎల్. ఉమమహేశ్వర రెడ్డి, తండ్రి: అచ్చి రెడ్డి, డోర్ నెం.15-7-7, రెడ్డి వీధి, జెండా చెట్టు దగ్గర, పాత గుంటూరు, గుంటూరు-522001. (4). మెస్సర్స్ ఎస్.వి.ఎమ్.సి డెవలపర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్లు: (ఎ). మల్లు శ్రీనివాసులు రెడ్డి, (బి). వై. రాజశేఖర్ రెడ్డి, ఫ్లాటు నెం.369, స్వామి అయ్యప్ప సొసైటీ, గాయత్రి అకాడమీ దగ్గర, మాదాపూర్ హైదరాబాద్-500081. (5). శ్రీ. ఎమ్. శ్రీనివాసులు రెడ్డి, తండ్రి: వెంకు రెడ్డి, ఫ్లాట్ నెం.306, ప్రగతి ఎలిగెన్స్, నిజాంపేట రోడ్డు, హైదరాబాద్-500085. (6). శ్రీ. ఎ. శ్రీనివాస రెడ్డి, తండ్రి: జయరామి రెడ్డి, డి.నెం.16-453, వెంకటేశ్వర్ మహల్ ఎదురుగా, పిడుగురాళ్ల, గుంటూరు జిల్లా-522413.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ మెస్సర్స్. ఓవస్ ఎడ్యుకేషనల్ సొసైటీ, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ. 13,31,47,415.00 (అక్షరాల పదమూడు కోట్ల ముప్పై ఒక లక్షల నలభై ఏడు వేల నాలుగు వందల పదిహేను రూపాయలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ బృందావన్ గార్డెన్స్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 30.11.2018 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 28.02.2019 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును తేది. 02.03.2019 న రెండు ప్రముఖ వార్తాపత్రికలు అనగా ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ & సాక్షిలో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 30.12.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.20,19,28,881/- (అక్షరాల ఇరవై కోట్ల పంతొమ్మిది లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనభై ఒకటి రూపాయలు + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, రాజుపాలెం గ్రామం & మండలం, డి.నెం.225/1A, 225/1C మరియు 225/3A నందు ఎ. 6-13 సెంట్లు, డి.నెం.218/2A మరియు 218/2C నందు ఎ. 6-425 సెంట్లు, డి.నెం.217/2A నందు ఎ. 0-60 సెంట్లు, డి. నెం.217/2C నందు ఎ. 1-31 సెంట్లు కలిపి మొత్తం విస్తీర్ణం ఎ. 14.465 సెంట్లులోని గ్రౌండ్, మొదటి & రెండవ అంతస్తులు గల అర్‌సిసి రూఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషనల్ బిల్డింగ్. టైటిల్ హోల్డర్/తనఖాదారుని పేరు: ఎస్ వి ఎమ్ సి డెవలపర్స్

తేది: 30-12-2024, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



స్కూటర్స్ ఇండియా లిమిటెడ్
(ఒక భారత ప్రభుత్వ సంస్థ)
యొక్క రెసిడ్యుయల్ షేర్ హోల్డర్‌ల యొక్క గమనిక నిమిత్తం ఎగ్జిట్ ఆఫర్
కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్ : L25111UP1972GOI003599
నమోదిత కార్యాలయం : 3/481, 1వ అంతస్తు, వికల్పఖండ్
గోమ్తి నగర్, లక్నో, ఉత్తర ప్రదేశ్, ఇండియా-226010: టెలిఫోన్ నం: 0522-3119593
వెబ్‌సైట్ : www.scootersindialimited.com, ఇ-మెయిల్ ID : csscootersindia@gmail.com

ఈ ఎగ్జిట్ ఆఫర్ బహిరంగ ప్రకటన ("ఎగ్జిట్ ఆఫర్ PA") జారీ చేయబడుతూ తెలియచేయునది ఏమనగా, స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ ("కంపెనీ") BSE లిమిటెడ్ ("BSE") నుండి తనంటతానుగా డీలిస్టింగ్‌కు సంబంధించిన 2024, ఆగస్టు 17న మొదట్లో జారీచేసిన ప్రకటనకు కొనసాగింపుగా డీలిస్టింగ్ ఆఫర్ అనంతరం కూడా ఈక్విటీ షేర్లు కలిగి వుండి కొనసాగించే మరియు SEBI చే ("ఎగ్జిట్ విండో") చే జూన్ 20, 2024 నుండి జూన్ 19, 2026కు లేదా అటువంటి మొదట్లోని తేదీ అనుమతి పొందిన, ఈక్విటీ షేర్ (ఎగ్జిట్ ధర) ఒక్కంటికి రూ.31.78/- యొక్క ఎగ్జిట్‌ధర వద్ద ఎక్వైరర్‌కు, వారి ఈక్విటీ షేర్లు ఇచ్చే కోర్కెగల మిగిలివున్న పబ్లిక్ షేర్ హోల్డర్‌లు ("రెసిడ్యుయల్ షేర్ హోల్డర్‌లు")కు ఇవ్వబడుతున్న ఎగ్జిట్ ఆఫర్ గురించి తెలియచేయడానికి ఇందుమూలముగా ప్రకటించడమైనది. ఎగ్జిట్ దరఖాస్తు ఫారం ("ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్")తో సహా ది ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్, ఆగస్టు 17, 2024న రెసిడ్యుయల్ షేర్ హోల్డర్‌లకు పంపబడింది. మరియు రెసిడ్యుయల్ షేర్ హోల్డర్‌లకు నవంబర్ 16, 2024న రిమైండర్ నోటీస్ పంపబడింది. జనవరి 04, 2025న రెండవ రిమైండర్ నోటీస్ పంపబడుతోంది. ఎక్వైరర్ నుండి ఎగ్జిట్ దరఖాస్తు ఫారం స్వీకరించిన దానిలో సంబంధిత కేలండర్ నెల యొక్క ముగింపు నుండి పది పని రోజులలోపుగా ("నెలవారీ చెల్లింపు సైకిల్") నెలవారీ ప్రాతిపదికపై చెల్లింపు చేయవలసి వుంటుంది.
కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.scootersindialimited.com వద్ద, రిజిస్ట్రార్ యొక్క వెబ్‌సైట్ www.skylinerta.com వద్ద మరియు ఆఫర్‌కు మేనేజర్ యొక్క వెబ్‌సైట్ www.corporateprofessionals.com కు లేదా క్రింద ఇవ్వబడిన లింక్ స్కాన్ వలన దయచేసి ఎగ్జిట్ దరఖాస్తు ఫారం ("ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్")తో సహా ది ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్, అందుబాటులో పొందవలసినదిగా ఇందుమూలముగా ప్రకటించడమైనది లేదా క్రింది లింక్ స్కాన్ చేయండి.

(ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్ చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)
(ఎగ్జిట్ దరఖాస్తు ఫారం చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)
(షేర్ ట్రాన్స్‌ఫర్ ఫారం చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)

ప్రదేశం : లక్నో
తేదీ : జనవరి 04, 2025
ఎక్వైరర్ తరఫున మరియు కొరకు
సం/- నవీన్ కౌల్
(అధీకృత సంతకందారులు)


# అధునాతన సాంకేతికతపై అవగాహన కోసం ఎపి మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్

## - స్కూళ్ల వద్దకే వెళ్లి అవగాహన కల్పించేలా వాహనాలకు రూపకల్పన - నమూనా వాహనాన్ని పరిశీలించిన మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,జనవరి 3,ప్రభాతవార్త :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,రోబోటిక్స్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ సంస్థ ఇన్ఫోసిస్ సహకారంతో ఏపి మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్‌ను ప్రభుత్వం మంగళగిరిలో ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తెచ్చింది.రాష్ట్రంలోని విద్యార్థులకు భవిష్యత్ సాంకేతికలను వివరించే లక్ష్యంతో ప్రారంభించనున్న ఈ నమూనా వాహనాన్ని రాష్ట్ర విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో పరిశీలించారు.పైలట్ ప్రాజెక్టుగా ఈ వావాహనం మంగళగిరిలోని స్కూళ్ళకువెళ్ళి పిల్లల్లో అవగాహన కలిస్తుంది.ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని స్కూళ్ళకు ఇలాంటి వాహనాలను పంపిస్తారు.పరివర్తనాత్మక నైపుణ్య అవకాశాలను విద్యార్థుల వద్దకే తీసుకెళ్ళేందుకు ఇన్ఫోసిస్ భాగస్వామ్యం కావడం అభినందనీయమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా విజన్,ఈఎస్‌జి విజన్ 2030కి (ఎన్విరాన్‌మెంటల్, సోషల్ అండ్ గవర్నెన్స్) లక్ష్యాలకు అనుగుణంగా మారుమూల ప్రాంతాలకు ఉచిత డిజిటల్,స్టెమ్ లెర్నింగ్ అవకాశాలను అందించడం మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ లక్ష్యం. ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ - ఇన్ఫోసిస్ సంయుక్త సహకారంతో ఏపి మేకర్‌ల్యాబ్ ఆన్‌వీల్స్ కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభిస్తారు .ఎలక్ట్రానిక్స్,రోబోటిక్స్,మైక్రో కంట్రోలర్,ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలపై ల్యాబ్ ఆన్ వీల్స్ ద్వారా విద్యార్థులకు బెసిక్ స్కిల్ అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం.ఏపి మేకర్ ల్యాబ్‌లో 90నిమిషాల వ్యవధిలో ఇంటరాక్టివ్ లెర్నింగ్ సెషన్ ఉంటుంది.తర్వాత విద్యార్థుల ఆసక్తిని బట్టి ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డు ప్లాట్‌ఫారమ్ ద్వారా ఉచితంగా వివిధ కోర్సులు నేర్చుకోవడానికి అవకాశం కల్పించి,వరల్డ్ క్లాస్‌టెక్నాలజీ సర్టిఫికేషన్ అందజేస్తారు.మొబైల్ ల్యాబ్‌లో ల్యాప్‌టాప్‌లు,ట్యాబ్‌లు వర్క్‌స్టేషన్‌లు,ప్రయోగాలకోసం కిట్‌లతో సహా అత్యాధునిక మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయి.ఇందుకోసంఇన్ఫోసిస్ సంస్థ రూ.5కోట్లతో ల్యాబ్ తోకూడిన బస్సు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతిఏడాది రూ.40లక్షల నిర్వహణ వ్యయాన్ని భరించడమే కాక విద్యార్థులకు కోర్సు కంటెంట్‌తో పాటు ట్రైనర్ సపోర్టు అందిస్తుంది.ఇందుకోసం ఇన్ఫోసిస్ సంస్థ ఒక్కో విద్యార్థికి సగటున రూ.1500లుఖర్చు చేస్తుంది.ఈ కార్యక్రమం కింద ప్రతి మూడునెలలకు 4,800మంది విద్యార్థులను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.ప్రతిరోజు 20మంది విద్యార్థులతో కూడిన 4బ్యాచ్‌లకు అవగాహన కల్పించాలన్నది ప్రధాన లక్ష్యమని ఇన్ఫోసిస్ ప్రతినిధులు తెలిపారు.

వార్త

సజ్జనులు ఏది న్యాయమో చూస్తారు,
అల్పులు ఏది లాభమో అని ఆలోచిస్తారు.

-సర్ జె రొనాల్డ్స్

# అంతా వ్యర్థమేనా?

నాలుగు దశాబ్దాల నాటి ఒక విషాద సంఘటన మళ్లీ గుర్తుకొస్తోంది. భారతదేశ చరిత్రలో అత్యంత దారుణమైన విషాద దుర్ఘటన ఏదైనా ఉందంటే అది భోపాల్ గ్యాస్ లీకేజీ ఉదంతమే. ఆ తర్వాత రసాయనిక కర్మాగారాల్లో ప్రమాదం జరగకుండా ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారు. అలాని అలాంటి ప్రమాదాలు మళ్లీ చూడలేదని కాదు. ఎన్నో ఏళ్ల తర్వాత ఆనాటి వ్యర్థాలను దహించడానికి శ్రీకారం చుట్టారన్న మాట. పారిశ్రామిక వ్యర్థాలను, అవశేషాలను దహనం చేసే ముందు ఏ రకమైన విష పదార్థాలు అందులో లేవని నిర్ధారణ చేసుకున్నాకనే వాటిని నేలలోపల భాగంలో దహనం చేస్తారు. 1984 డిసెంబరు రెండో తేదీ రాత్రి 5,480 మంది భోపాల్ వాసులకు కాళరాత్రిగా మారింది. యూనియన్ కార్బైడ్ పురుగు మందుల కర్మాగారం నుంచి వెలువడిన అత్యంత విషపూరితమైన 40టన్నుల విషపూరిత మిథైల్ ఐసోసైనేట్ గ్యాస్, ఇతర ప్రాణాంతక వాయువులను గాలిలోకి విడుదల చేసింది. కాగా ఆ విష వాయువులు పీల్చి విగత జీవులయ్యారు. వికలాంగులైన వారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారూ ఉన్నారు. మిగిలిన అత్యంత విషపూరిత వ్యర్థాలు తొలగింపు ప్రక్రియ అంతిమ ఘట్టానికి చేరుకుంది. ఈ సందర్భంగా భోపాల్ గ్యాస్ లీకేజీ దుర్ఘటన ప్రపంచానికి గుర్తుకొచ్చింది. గత నాలుగు దశాబ్దాల జడత్వాన్ని విమర్శిస్తూ ప్రభుత్వ కాలయాపన విషయంలో మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రశ్నించింది. గత నెలలో రసాయన వ్యర్థాలకు బాధ్యత వహించాలని అధికారులను ఆదేశించింది. ప్రపంచంలోనే అత్యంత ఘోరమైన పారిశ్రామిక విపత్తులు సంభవించిన నలభై ఏళ్ల తర్వాత ఆ ప్రదేశం నుండి వందల టన్నుల విష వ్యర్థాలను తొలగించడం మంచి పరిణామం. కానీ కొత్తగా ప్రజల భయాందోళనల మధ్య గ్రీన్ కారిడార్ ద్వారా వాటిని తరలిస్తున్నారు. ఏదేమైనా స్థానికులు మాత్రం భారత ప్రభుత్వం గ్రీన్ వాషింగ్ చేస్తోందని ఆరోపించారు. భోపాల్‌లోని ఇంటర్నేషనల్ క్యాంపెయిన్ ఫర్ జస్టిస్ కోఆర్డినేటర్ రచనా ధింగ్రా ఈ చర్యను "తక్కువ హానికరమైన వ్యర్థాలలో కొద్ది భాగాన్ని తొలగించడానికి ప్రహసనం, గ్రీన్ వాషింగ్ పబ్లిసిటీ స్టంట్" అని అభివర్ణిస్తున్నారు. ఇప్పటికీ ఆనాటి దుర్ఘటనలు స్మరించుకోవడం దురదృష్టకరం. యూనియన్ కార్బైడ్, డౌ కెమికల్స్‌ను ఎందుకు బాధ్యులను చేయడం లేదని ప్రశ్నించారు. (గ్రీన్‌వాషింగ్ అనేది కంపెనీలు లేదా సంస్థలు తమ పర్యావరణ ప్రభావం గురించి తప్పుడు లేదా తప్పుదారి పట్టించే క్లెయిమ్‌లను చేసే మోసపూరిత పద్ధతి.) ఈసారి తొలగించిన 337 టన్నుల వ్యర్థాలు విపత్తు తర్వాత మిగిలిపోయిన 1 మిలియన్ టన్నుల కంటే ఎక్కువ ప్రమాదకర పదార్థాలలో 1శాతం కంటే తక్కువ ప్రాతినిధ్యం వహిస్తున్నాయని ఈ ప్రాంతం రసాయన కాలుష్యాన్ని నివారించడానికి ఈ ప్రక్షాళన ఏమీ చేయలేదని వారి వాదన. తొలగించిన వ్యర్థాలను పితంపూర్‌లోని 150 మైళ్ల దూరంలోని ఒక కర్మాగారంలో దహనం చేయడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ధింగ్రా తీవ్రంగా విమర్శించారు. ఇది గతంలో ఇటువంటి కార్యకలాపాలను సురక్షితంగా నిర్వహించడంలో విఫలమైందని వారి నమ్మకం. స్థానిక ప్రజలను అధిక స్థాయిలో విషానికి గురి చేసింది. సుమారు ఆరు నెలల సమయం పట్టే అవకాశం ఉన్న ఈ దహనం వల్ల 900 టన్నుల విష అవశేషాలు ఏర్పడి వాటిని భూగర్భ జలాల్లో పూడ్చిపెడతారు. ఈ చర్య పితంపూర్ ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలను రేకెత్తించింది. వారు మరింత విషపూరిత బహిర్గతం, వ్యర్థాల నుండి తమ భూగర్భ జలాలలోకి లీకేజీలకు భయపడుతున్నారు. వ్యర్థాలను దహనం చేయడం వల్ల ఇతర ప్రాంతాల్లో మరింత కలుషితమై జల, వాయువులు మరింత విష పూరితమోతాయని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. 2015లో ప్రయోగాత్మకంగా యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ నుంచి వచ్చిన కొద్దిపాటి వ్యర్థాలను ప్లాంట్‌లో ధ్వంసం చేశారు. వ్యర్థాలను శుభ్రపరచడానికి, సురక్షితంగా తొలగించడానికి అయ్యే ఖర్చుకు యూనియన్ కార్బైడ్, డౌకెమికల్స్ బాధ్యత వహించాలని ఉద్యమకారులు చాలా సంవత్సరాలుగా పోరాడుతున్నారు. ఈ ప్రక్రియకు వందల మిలియన్ డాలర్లకు పైగాఖర్చవుతుందని భావిస్తున్నారు. కానియుఎస్ కార్పొరేషన్ ఎల్లప్పుడూ బాధ్యతనునిరాకరించింది. భోపాల్‌లోని ఇంటర్నేషనల్ క్యాంపెయిన్ ఫర్ జస్టిస్ నుండి రచనాధింగ్రా, వ్యర్థాలను బదిలీ చేయడంవల్ల కొత్త ప్రదేశంలో 'స్లోమోషన్ భోపాల్‌ను సృష్టిస్తుంది'అని అన్నారు. ఇలాంటి సందర్భాల్లో తీసుకోదగిన అన్ని భద్రతలపై ఏర్పాట్లు చేసుకున్నా భోపాల్ వాసుల్లో భయాందోళనలు అలాగే ఉన్నాయి. అంబులెన్సులు, పోలీసు దళాలు, అగ్నిమాపక దళాలు వెంటరాగా 12కంటైనర్ ట్రక్కులు అత్యున్నత భద్రతా ప్రమాణాల మధ్య భోపాల్‌కు 250 కిలోమీటర్ల దూరంలోని 'ధర్' జిల్లా పీతంపూర్ పారిశ్రామిక వాడకు చేరుకున్నాయి. ఇదిలా ఉండగా అవన్నీ నిజంగా వ్యర్థాలేనని, వాటివలన తమకు ఎలాంటి ప్రమాదం లేదని నమ్మే పరిస్థితులు లేవన్నది పితంపూర్ ప్రజల భావన. ఈ వ్యర్థాల దహన కర్మాగారం కేంద్ర కాలుష్య నియంత్రణబోర్డు మార్గదర్శకత్వంలో జరుగుతోంది. కానీ ఎందుకో వాళ్లంతా భయపడుతున్నారు. ఈవ్యర్థాల దహన కార్యక్రమంపూర్తయినా అక్కడి ప్రజల్లో స్థైర్య ధైర్యాలనుకల్పించలేకపోతే ఈ సుదీర్ఘకాలం నాటి ప్రక్రియ అంతా వ్యర్థమేనని భావించాల్సి వస్తుంది. ఈ ప్రక్రియలో వ్యర్థాల దహన కార్యక్రమం 153 రోజులు పట్టే అవకాశం ఉంది. ఆలోగానైనా పితంపూర్ ప్రజలకు అవగాహనతో భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

నేర్చుకున్న దాంట్లో ఒక గ్రాము ఆచరణలో పెట్టేందుకు పది గ్రాముల ఇంగిత జ్ఞానం అవసరం.



ఆల్బర్ట్ కామూ

మేధావి అంటే మరెవరో కాదు. ప్రతి చిన్న పెద్ద విషయాన్ని స్పష్టంగా చూడగలవాడే మేధావి.



బైరన్

# ప్రజావాక్కు



## అన్నింటికీ కక్షసాధింపు అన్వయించడం సరికాదు!

గత వైకాపా ప్రభుత్వం సోలార్ విద్యుత్ కొనుగోలు కోసం సెకి సంస్థతో చేసుకున్న ఒప్పందంలో అవినీతి చోటు చేసుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి గారు కక్షసాధింపు నా నైజం కాదంటున్నారు. ఇది కచ్చితంగా పలాయన వాదం అనిచెప్పాలి. ఇదే ఒప్పందం పై తెలుగు దేశం పార్టీ ప్రతి పక్షంలో ఉండగా అవినీతి చోటు చేసుకుందనికోర్టులో కేసువేశారు? అవినీతి చోటు చేసుకుందని ఆధారాలతోసహా అమెరికా న్యాయ స్థానంలో కూడా కేసునమోదైంది! ముఖ్యమంత్రిగారు ప్రజలే నాహైకమాండ్ అంటారు, ఇంకా చెప్పాలం టే ముఖ్యమంత్రి గారు ప్రజలకుజవాబుదారీ, ఆయన ఇష్టాలు, నైజాలతో పని లేదు. ఏతావాతా ముఖ్యమంత్రి వాదనలో పసలేదు!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

## కోటి ఆశలతో నిరుద్యోగులు

2024లో దాదాపు 52వేల మంది నిరుద్యోగులు ప్రభుత్వ కొలువుల నియామకపత్రాలు అందుకున్నారు. వివిధ రకాల ఉద్యోగ నియామక ప్రక్రియలో రాష్ట్రముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన సభల్లో టీచర్, పోలీసు, గురుకుల, గ్రూప్ 4 తదితర రంగాల్లో నిరుద్యోగులు ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్నారు. ఇక కోటిఆశలతో కొత్తసంవత్సరంలోకి నిరుద్యోగులు అడుగుపెట్టారు. త్రుటిలో ఉద్యోగాలు కోల్పోయిన అభ్యర్థులుకొత్తగా ఉద్యోగవేటలోఉన్న అభ్యర్థులు జాబ్ క్యాలండర్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇచ్చిన తేదీల ప్రకారం కొత్తనోటిఫికేషన్స్ జారీచేసి ఉద్యోగాలు కల్పించాలి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

## ఈ 'సారీ' జీవితకాలం లేటు

మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఆ రాష్ట్ర ప్రజల్ని క్షమాపణ కోరారు. అల్లర్లను అదుపుచేయడంలో తన వైఫల్యాన్ని క్షమించి, మర్చిపోండి అని కోరారు. ఇది ఎప్పుడో చెయ్యాల్సిన పని. 2023 మేలో మొదలైన అల్లర్లు పెరిగి పెరిగిచాలానష్టాన్ని కలుగజేశాయి. రెండు వందలకు పైనే మానవ ప్రాణాలుపోవడం, అరవై వేల మంది ఇళ్లు వదిలి శిబిరాల్లో తలదాచుకోవడం జరిగింది. పైగా ఇదంతా కేవలం శాంతిభద్రతల సమస్యగా భావించి అదుపు చెయ్యడానికి బలగాల్ని దింపాడు గానీ, అంతకు మించిన జాతుల సమస్యగా గుర్తించియోధ్య ప్రయత్నాలు చెయ్యలేదు.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## రక్తదానంపై అవగాహన అవసరం

సకాలంలోరక్తం అందక చనిపోతున్నవారు ఎందరో వున్నారు.. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరమవుతుంది. దేశంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తం అవసరమవుతుంది. రోడ్డు ప్రమాద బాధితులు, కాలిన గాయాలు, రక్తహీనత, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, రక్త క్యాన్సర్ల వివిధరకాల శస్త్రచికిత్స, వైద్య ప్రసూతి అత్యవసర పరిస్థితులకు చికిత్స చేయడానికి రక్తంఅవసరం. అయినప్పటికీ, రక్తం అందుబాటులో లేకపోవడం వల్ల లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు నేడు దేశంలో నెలకొన్నాయి. సరైన అవగాహన లేనందున రక్తదానం చేసేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. రక్తదాతలు ముందుకు రావాలి.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## కండువాల కప్పుడు సంస్కృతి ఆపండి!

రాష్ట్రంలోఅధికారంలో ఉన్నకూటమి పక్షాలు కార్యకర్తల అభిప్రాయం, మనోభావాలను పరిగణనలోకి తీసుకోకుండా కళంకితులు, అవినీతి, అక్రమాలకు పాల్పడిన వైకాపా నేతలను యధేచ్ఛగా కండువాలు కప్పి ఆయాపార్టీల్లో చేర్చుకుంటున్నారు. వీరిలో చాలా మంది వైకాపా అధికారంలో ఉండగా తెలుగు దేశం పార్టీ కార్యకర్తలను వేధింపులకు గురిచేశారు. ఇప్పుడు వారికే కండువాలుకప్పి పదవులు కట్టబెడుతున్నారు. ఈ పరిణామాలు కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇదే విషయం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ గారి దృష్టికి మంత్రులు తీసుకుని వెళితే సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకు రమ్మన్నారు. అసలు అలా చేర్చుకునే అవసరం ఉందా? ఉంటే ముందుగా కార్యకర్తలను ఒప్పించడం సబబుగా ఉంటుంది కదా?

-జి. కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ఇద్దరూ ఇద్దరే

ఉక్కు మనిషి, ఉక్కు మహిళగా పేరు తెచ్చుకున్న వల్లభాయ్ పటేల్ ఇందిరాగాంధీలు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారు. ఎన్నోసార్లు జైలుకి వెళ్లి శిక్ష అనుభవించారు. లాఠీ దెబ్బలు తిన్నారు. ఆతరువాత ప్రధానిగా ఒకరుఉపప్రధానిగా మరొకరు పనిచేశారు. దేశానికి ఎనలేని సేవలు అందించారు. చివరికి దేశం కోసంతమ ప్రాణాలను సమర్పించుకున్నారు. వీరి ఆశయాలను సాధించడంకోసం ప్రతిఒక్కరు పాటుపడాలి. రాజకీయ కారణాలతో ఒకరిని ఎక్కువగాను, మరొకరినితక్కువగాను చూడకూడదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విష సంస్కృతి విషమిస్తే విలయమే!

**క్లబ్‌లకు, పబ్‌లకు వెళ్లడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. ఇప్పటికైనా పాలక పెద్దలు ఆలోచించాలి. మన సంస్కృతి, సంప్రదాయం తెలిపే పురాణ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లాలి. ముఖ్యంగా నిరుపేద, మధ్యతరగతి గ్రామీణులకు అందాల్సిన అవసరం ఉంది. సమాజంలో విపరీత ధోరణులు చూపుతున్న ఈ విషసంస్కృతిని రూపుమాపేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం చేపట్టాలి. మమ్మీ డాడీ చదువులు ఉంటే ఉండనివ్వండి. కానీ వాటితోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే పాఠ్యాంశాలను ప్రాథమిక స్థాయి నుంచి పిల్లలు తెలుసుకునేలా విద్యావిధానాన్ని రూపొందించాలి.**

దామెర్ల సాయిబాబ

చదువుకోకముందు పెసలు అనేవారు, చదివిన తర్వాత పిసలు అన్నారంటా వెనుకటికి ఎవరో. చదువుసంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. ఏది మంచో ఏది చెడో గ్రహించే విచక్షణ ఈ చదువులతో పెంపొందాలి. సంస్కారం, సభ్యత అలవర్చుకోవాలి. అందుకు విద్యాబోధనే కాదు, ఆ పరిసరాలు కూడా దోహదపడాలి. అందుకే గతంలో రాజులు తమ కుమారులను విద్యాభ్యాసం కోసం ఆశ్రమాలకు పంపేవారు. ఇతర విద్యార్థులతో పాటు కలిసిమెలిసి చదువుకునేవారు. సాధ్యమైనంతవరకు తాము రాజబిడ్డలమని రాజరిక ప్రభావం వారి మీద పడకుండా జాగ్రత్తపడేవారు. ప్రస్తుతం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందాం. విద్యావిధానంలో సమగ్రమైన మార్పులు వచ్చాయి, వస్తున్నాయి. అత్యంత ప్రతిభావంతులైనయువతీ యువకులు అహర్నిశలు శక్తివంచన లేకుండా కృషి చేసి దేశ విదేశాల్లో గుర్తింపు తెస్తున్నారు. కానీ మరికొందరుపాశ్చాత్య మోజులో పడి మన సంస్కృతి, సంప్రదాయాలకు మంగళం పాడుతున్నారు. పరిస్థితి గమనిస్తే రానురాను భారతీయ సంస్కృతి అదృశ్యమైపోతుందేమోననే కలవరం కలగక తప్పదు. మొన్న బుధవారం రోజు నూతన సంవత్సరం ఆరంభం పేరుతో వెర్రిగంతులు వేయడం, కొన్ని హోటళ్ల, క్లబ్బుల్లో నృత్యాల పేరుతో వేసిన వెకిలిచేష్టలు, వెర్రితలలు వేస్తున్న విషసంస్కృతికి పరాకాష్ఠ. యువతీ యువకులు కేరింతలు కొడితే నూతన సంవత్సరానికి స్వాగతం పేరుతో నానా హంగామా చేశారు. 'హ్యాపీ న్యూ యిర్' అంటూ నినాదాలు చేశారు. అసలు వారు ఎవరికి చెప్తున్నారో వారికే తెలియదు. ఈసారి పోలీసులు తీసుకున్న జాగ్రత్తలు, పటిష్ఠమైన పకడ్బందీ చర్యల కారణంగా ప్రమాదాలు కానీ, హింసాత్మక సంఘటనలు చోటుచేసుకోలేదనే చెప్పొచ్చు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా కూడా విస్తరిస్తున్నది. ముఖ్యంగా గ్రామాల్లో కూడా ఇది వ్యాపించడం ఆందోళన కలిగిస్తున్నది. కొన్ని హోటళ్లలో తెల్లవార్లూ పాశ్చాత్య సంగీత హోరు, అశ్లీల నృత్యాల జోరు కొనసాగుతూనే ఉన్నది. కొన్ని టీవీల్లో జుగుప్సాకరమైన నృత్యాల ప్రదర్శనలు జరిగాయి. తల్లిముందు కూతురు, తండ్రి ముందు కొడుకు ఇలా కుటుంబ సభ్యులంతా కలిసి కూర్చొని టీవీ చూడలేని విధంగా కొన్ని కార్యక్రమాలు సాగాయి. ఇటువంటి కార్యక్రమాలు యువతీయువకులకు కొంత ఆనందం కలిగించినప్పటికీ అవి ఆ క్షణానికే పరిమితమవుతాయి. పాశ్చాత్య సంస్కృతి ప్రభావం క్రమేణ నగరాలు, పట్టణాలు దాటి కుగ్రామాలకు సైతం విస్తరించిపోతున్నది. గ్రామీణ జీవన స్రవంతిలో విలీనమై భాసిల్లుతున్న మన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే నాట్యం జానపదకళలు, పాశ్చాత్య నాగరికత వెల్లువ ఆధునిక ముసుగులో కనుమరుగైపోతున్నాయి. అనేక మతాలు, కులాలు, అంతరాల దొంతరాలపై నిర్మితమైన మన కళాసంస్కృతిని ఇక కాపాడుకోలేమోననిపిస్తున్నది. గతంలో జాతరలు, తిరునాళ్లు జరిగిన ఆయా ప్రాంతాలకు అద్దంపట్టే జానపదకళలు, పురాణాలకు చెందిన హరికథలు, బుర్రకథలు, ఒగ్గుకథలు, పగటివేషాలనుఎంతో ఆహ్లాదకరంగా ప్రదర్శించేవారు. ప్రతి కళారూపం మన సంస్కృతికి అద్దంపట్టడమేకాక ప్రజలకు ధర్మాధర్మావివేచనను, ఆలోచనలలో ఉజ్జీవనం పెంపొందించేందుకు ఉపయుక్తంగా ఉండేవి. మనం వేసే ప్రతి అడుగులోనూ మన సంస్కృతి, నాగరికతల విశిష్టత పరిమళాలు గుబాళిస్తున్నా

ఒక్క మాట

యి. మన ప్రతిమాటలో సభ్యతా సంస్కారం తొణికిసలాడుతుండేవి. ఇప్పుడు వాటి స్థానంలో డిస్కో, రికార్డు డ్యాన్సులు ప్రత్యక్షమయ్యాయి. వేలాది ప్రజల ముందు అంగాంగ ప్రదర్శనలు చేస్తున్న ఈ విషసంస్కృతితో గ్రామాలు సైతం మత్తు సెక్స్ సీమలుగా మారిపోతున్నాయి. మద్యం, మత్తు మందులు మరింతగా పెంచుతున్నాయి. డ్రగ్స్ నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా మద్యాన్ని మాత్రంపెంచి పోషిస్తున్నది. ఏ సందర్భమైనా పండగలు, పబ్బాలకే కాదు చావులాంటి విషాద సందర్భాల్లో కూడా మద్యం వాడకాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. డిసెంబరు నెలలో తెలంగాణాలో మూడువేల ఆరు వందల పదిహేనుకోట్ల రూపాయల మద్యం అమ్మకాలు జరిగాయి. 30వ తేదీన ఒక్క రోజే నాలుగువందల రెండు కోట్లకుపైగా మద్యం తాగారు. ఇక దేశవ్యాప్తంగా చూస్తే ఎన్ని వేలకోట్ల రూపాయల విలువైన మద్యం సేవించారో చెప్పలేం. ఇక గుడుంబా, అక్రమ సారా గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ మన సంస్కృతిని దెబ్బతీసి పెడమార్గం పట్టించేందుకు తమవంతు కృషి చేస్తూనే ఉన్నాయి. మద్యంతో జరుగుతున్న అనర్థాలు అన్నీ ఇన్నీకావు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, తదితర నేరాల్లో నిందితుల్లో తొంభైశాతం మందిమద్యం మత్తులో ఉన్నవారేననే విషయం దర్యాప్తుల్లోబయటపడింది. ఇక ప్రమాదాల గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తెలుగు రాష్ట్రాల్లోనే పదిహేను వేల మందికిపైగా అసువులు బాస్తున్నారు. ఇన్ని అనర్థాలకు కారణమైన మద్యాన్ని పారద్రోలడానికి పాలకులు ఇష్టపడడం లేదు. మద్యం ఆదాయమే మహా ప్రసాదంగా మారింది. ఆ ఆదాయాన్ని వదులుకునే పరిస్థితుల్లో పాలకులు లేరు. గతంలో ఒకసారి కరీంనగర్ జిల్లాలో ఆనాటి జిల్లా కలెక్టర్‌తోసహా పార్లమెంటు సభ్యుడు జువ్వాడి చొక్కారావు జిల్లా పరిషత్ ఛైర్మన్ కేతిరి సాయిరెడ్డి తోపాటు అధికార, అనధికారులు ఒక కార్యక్రమంలో పాల్గొని తిరిగి సాయంత్రం వస్తుండగా వ్యవసాయ కూలికివెళ్లి తిరిగి వస్తున్న మహిళలు ఎదురయ్యారు. వారి వద్ద ఆగి ప్రభుత్వం పనితీరు ఎలా ఉందని చొక్కారావు ప్రశ్నించారు. ఏదోముక్తసరిగా జవాబు చెప్తున్న మహిళల నుంచి ఒక ఇరవైఏడేళ్ల యువతి ముందుకు వచ్చి సారాను ఎందుకు బంద్ చేయరు అంటూ ప్రశ్నించింది. మీకు రెండు రూపాయలకు కిలో బియ్యం, విద్యుత్ సబ్సిడీ, జనతా చీరలు లాంటి వాటితో పాటు రోడ్లు, మంచినీరు తదితర సౌకర్యాలు ఏర్పాటుచేయాలంటే నిధులు కావాలి కదా! నిధులు ఎక్కడి నుంచివస్తాయి అంటూ చొక్కారావు ఆ యువతిని ఎదురు ప్రశ్నవేశారు. వెంటనే ఆ యువతి తీవ్రంగా స్పందిస్తూ గ్రామగ్రామంలో వ్యభిచార గృహాలకు లైసెన్సులు ఇచ్చి నిర్వహించే ఏర్పాటు చేయండి అప్పుడు ఇంకా డబ్బు వస్తుంది. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేయొచ్చు అంటూ ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఒక్కసారిగా కలెక్టర్‌తోసహా అందరూ నిశ్చేష్టులయ్యారు. మాట్లాడడానికి మాటలు లేకుండాపోయాయి. ఈ విషయాన్ని ఆ తర్వాత ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు లేఖ రాయడమే కాక చొక్కారావు స్వయంగా కలిసి వివరించారు. ఏదిఏమైనా ఈ విషసంస్కృతి పెరగడానికి మద్యం కూడా ఒక కారణం. గతంలో ఇది మగవారికే పరిమితమై ఉండేది. కానీ అది క్రమేణ యువతులు కూడా అందులో భాగస్వాములు కావడం ఆందోళన కలిగించే అంశం. క్లబ్‌లకు, పబ్‌లకు వెళ్లడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. ఇప్పటికైనా పాలక పెద్దలు ఆలోచించాలి. మన సంస్కృతి, సంప్రదాయం తెలిపే పురాణ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లాలి. ముఖ్యంగా నిరుపేద, మధ్యతరగతి గ్రామీణులకు అందాల్సిన అవసరం ఉంది. సమాజంలో విపరీత ధోరణులు చూపుతున్న ఈ విషసంస్కృతిని రూపుమాపేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం చేపట్టాలి. మమ్మీ, డాడీ చదువులు ఉంటే ఉండనివ్వండి. కానీ వాటితోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే పాఠ్యాంశాలను ప్రాథమిక స్థాయి నుంచి పిల్లలు తెలుసుకునేలా విద్యావిధానం రూపొందించాలి. జీవిత సారాన్ని వడబోసి రాసిన సుమతి, వేమన శతకాలను దూరం చెయొద్దు. అలాగే క్లబ్బులు, పబ్‌లు, సైబర్ కేఫ్‌ల్లో నీలిచిత్రాలు, అంగంగా ప్రదర్శనలపై ఉక్కుపాదం మోపాలి. శుభాకాంక్షలన్నీ శుభప్రదంగా ఉండాలి. ఈ విషయంలో ప్రభుత్వంతో పాటు ప్రజలు స్వచ్ఛంద సంస్థలు, మేధావులు కల్పించుకోవాలి. ప్రజల భాగస్వామ్యమే మన సంస్కృతి పరిరక్షణకు ఏకైక మార్గం. •

# తైవాన్‌కు అమెరికా ఆయుధ సహాయం

కనుమ ఎల్లారెడ్డి

చైనా మళ్లీ తైవాన్ మాదేనంటూ దూకుడు పెంచింది. అది మా అంతర్భాగం అని చైనా వాదిస్తోంది. గతంలో భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం కూడా మావే అని భారత్‌తో కూడా కయ్యానికి కాలు దువ్వింది. భారత్ దీటుగా సమాధానం ఇచ్చే సరికి వెనుకంజ వేసింది. కాని తైవాన్ విషయం వేరు. తైవాన్ మాది ప్రజాస్వామ్య దేశమని, మా పౌరులు చైనాలో కలసిపోమని, తైవాన్‌ను కాపాడుకుంటామని చెబుతున్నారు. ప్రజల అండ తైవాన్‌కు పుష్కలంగా ఉంది. దీనికి తోడు అగ్రరాజ్యం సహాయం, సహకారం తైవాన్‌కు ఉంది. అమెరికా బలం తైవాన్‌కు ఉండటంతో చైనా జాప్యం చేస్తోంది. కేవలం మాటల ధోరణితో తైవాన్‌ను దెబ్బ తీయాలనీ చూస్తోంది. ఒకవేళ చైనా, తైవాన్‌ను ఆక్రమించాలి అనిఅనుకుంటే పెద్ద మూల్యమే చెల్లించాల్సివస్తుంది. చైనాకు మద్దతుగా ఉత్తర కొరియా రావొచ్చు. రష్యా వస్తుంది కాని ఇటీవల ఐరోపా దేశాలకు రష్యా సరఫరా చేసే గ్యాస్ ఉక్రెన్ మార్గం గుండాపోతుండడంతో ఉక్రెయిన్ గ్యాస్ మార్గాన్ని ధ్వంసం చేసింది. దీనితో భారీ నష్టం రష్యాకు సంభవించింది ఇప్పుడు దాని పునర్ నిర్మాణం పనులలో, యుద్ధ ఆలోచనలతో రష్యా ఉంది. ఇది ఆర్థికంగా రష్యాకు తీరని నష్టం. రష్యా ఊహించని పరిణామం ఇది. ఈ దిశలోచైనాకు రష్యా అండగా నిలబడుతుందా అనేది ప్రశ్నగా ఉంది. మాత్రం తైవాన్‌ను మా భూభాగంలో కలుపుతాం అని బీరాలు పలుకుతూ ఉంది. దీనికి తైవాన్ అధ్యక్షుడు లాయి చింగ్ స్పందిస్తూ పునరేకీకరణ చైనా అనుకున్నట్లు అంత సాధ్యం కాదు అని చెప్పడం గమనార్హం. తైవాన్ అంత



ధీమాగా చెప్పడం చుస్తే అమెరికా మద్దతు ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా ఇప్పటికే రక్షణ ఆయుధాలు తైవాన్‌కు సహాయం చేసింది. తైవాన్ అమెరికాల మధ్య లోపాయికారి ఒప్పందం జరిగినట్లు అనుమానాలు పొడచూపుతున్నాయి. అందుకే చైనా మా అంతర్గత వ్యవహారాలలో అమెరికా జోక్యం చేసుకోకుంటే మంచింది అని అమెరికాను హెచ్చరించింది. ఇవి చైనా తాటాకు చప్పుడులని అమెరికాకుతెలుసు. చైనా, తైవాన్ చుట్టూ సైనిక, వైమానిక విన్యాసాలు చేపట్టిన దరిమిలా వాషింగ్టన్, బీజింగ్‌ల మధ్య దూరం పెరిగింది. తైవాన్‌ను కాపాడి ప్రజాస్వామ్యాన్ని నిలబెడతాం అనే దృక్పథంతో అమెరికా ఉంది. ఇదే అమెరికా, చైనాల మధ్యఉద్రిక్తతలు పెంచుతా వుంది. చైనా, తైవాన్ మధ్య ఆరోగ్యకర చర్చలు జరగాలని తైవాన్ వాదిస్తోంది. కాని చైనా స్పందించలేదు. తైవాన్‌కు ఆర్థిక నష్టం కలిగించాలనే తలంపుతో తైవాన్‌కు వచ్చే పర్యాటకులను, విద్యార్థులను చైనా నిషేధించిందని ఇది సబబు కాదని తైవాన్ వాదన. పునరేకీకరణ మా లక్ష్యం అని చైనా చెబుతున్నా, తైవాన్ బెదరడంలేదు. అమెరికా పూర్తి భరోసా తైవాన్‌కు ఇచ్చినట్లు తెలుస్తోంది. చైనా వైమానిక విన్యాసాలతో మమ్మలను భయ కంపితులను చేయాలని చూసినా మా తైవాన్ ప్రజలు తమ మాతృదేశాన్ని చైనా పరం కానివ్వమని, అది మాకెంతో ధైర్యాన్ని ఇస్తుందని లాయిచింగ్ వ్యాఖ్యానించాడు. ఏది ఏమైనా చైనా చేసే బెదరింపులు, విన్యాసాలు మాలో ఇంకా దేశభక్తిని కలిగిస్తాయని చెప్పడం చూస్తే తైవాన్ ఆక్రమణ చైనాకు అంత సులభం కాదని స్పష్టమవుతోంది. చైనా, తైవాన్‌నుఆక్రమిస్తే అమెరికా తప్పకుండా తైవాన్ పక్షం నిలుస్తుంది. మొత్తానికి చైనా, తైవాన్ తో స్నేహ పూర్వక సంబంధాలను మెరుగుపరచుకుని యుద్ధ భయాన్ని ఆపుతుందని ఆశిద్దాం. •

# భారత రత్నం... మన్మోహన్ సింగ్!



మన్నారం నాగరాజు

డాక్టర్ మన్మోహన్ సింగ్ భారత దేశ చరిత్రలో అత్యంత గౌరవనీయమైన రాజకీయ నాయకులలో ఒకరు. ఆయన ఒక ప్రతిభావంతమైన ఆర్థికవేత్త, జ్ఞాని. భారతదేశానికి రెండు సార్లు ప్రధానమంత్రిగా పనిచేసిననేత. భారత ఆర్థిక రంగంలో చేసిన సంస్కరణలు, నాయకత్వం అతని సమర్థతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపులభించింది. డాక్టర్ మన్మోహన్ సింగ్ జీవితం సాధారణ, ప్రతిభ, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం. ఆయన భారతదేశ ఆర్థిక రంగంలో గణనీయమైన మార్పులను తీసుకువచ్చారు. రాజకీయాల్లో ఉన్నప్పటికీ, ఆయన ప్రాధాన్యం సాధారణ జీవితానికి, నిజాయితీ ఉండడం చాలా గొప్పవిషయం. డాక్టర్ మన్మోహన్‌సింగ్ 1932 సెప్టెంబర్26న అప్పటి బ్రిటిష్ ఇండియా (ప్రస్తుతం పాకిస్తాన్‌లోని) గాహ్ గ్రామంలో జన్మించారు. ఆయన కుటుంబం సాధారణ మధ్యతరగతి రైతు కుటుంబం. విద్యా ప్రతిఅభిరుచి చిన్నతనంలోనే కనిపించేది. కుటుంబం భారత విభజన సమయంలో భారతదేశానికి వచ్చి పంజాబ్‌లో స్థిరపడింది. మన్మోహన్ సింగ్ విద్యలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. 1952లో పంజాబ్ విశ్వవిద్యాలయం నుండి ఎకనామిక్స్‌లో పట్టభద్రుడయ్యారు. ఆ తర్వాత కెంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం (సెయింట్‌జాన్స్ కాలేజ్) నుండి డిగ్రీని, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం (నఫీల్డ్ కాలేజ్) నుండి డాక్టరేట్ పొందారు. దేశంలో నయా ఉదారవాద(నియోలిబరల్ పాలసీలు) ఆర్థిక విధానాలను తీసుకొచ్చి భారత ఆర్థిక వ్యవస్థను సంక్షోభం నుంచి సమస్యల నుంచి బయటకి తీసుకొచ్చిన ప్రఖ్యాత ఆర్థికవేత్త. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతినిజంగా ఈ దేశానికి తీరనిలోటు. మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ జీవితం నిజాయితీకి, నిబద్ధతకు నిలువుటద్దం. ఎందరో ఆర్థిక వేత్తలు, రాజకీయ నాయకులకు ఆదర్శం. దేశం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు దేశ ఆర్థికపరిస్థితిని గాడిలో పెట్టేందుకు తన మేధస్సును ధారపోసి దేశ ఆర్థిక అభ్యున్నతికిదారులు వేసిన మహోన్నత దార్శనికుడు మన్మోహన్ సింగ్. ఆర్థిక వేత్తగా, రాజకీయ నాయకుడిగా ఆయన ఎంత ఎదిగినా, ఎలా ఒదిగి ఉండాలో యావత్ భారతానికి నేర్పిన మహనీయుడు. నేడు ఇండియా ఇంతస్థాయిలో ఆర్థిక పరిపుష్టంగా ఉందంటే దానికి ఆయనే కారణం. దేశ రాజకీయాల్లో అజాత శత్రువుగా తనకంటూ ఒక స్థాయిని నిలుపుకున్న నాయకుడు మన్మోహన్ సింగ్. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం మన్మోహన్ కృషి చాలా ముఖ్యమైంది. ప్రధానిగా ఉన్న ఆ సమయంలో తెలంగాణ ఏర్పాటుకి ఎంతగానో సహకరించారు. అటువంటి నేత మరణం తర్వాత తెలంగాణ అసెంబ్లీలో సంతాప తీర్మానాన్ని పెట్టి ఆయన గొప్పదనాన్ని చర్చించుకోవడం నేటితరానికి శాసనసభ్యులు, నాయకులకు అవశ్యం. ఆయన చేసిన గ్లోబలైజేషన్, ఆర్థిక సంస్కరణలు భవిష్యత్ తరాలకు తెలిసేలా అధికారికంగా చర్చ చేయడం స్వాగతించాల్సిన అంశం. ఆర్థిక మార్గదర్శిగా, భవిష్యత్ భారత్ కోసం తన మేధ సంపత్తిని ఉపయోగించి పటిష్టమైన ఆర్థిక పునాదులు వేసిన మన్మోహన్ సింగ్‌ను గుర్తు చేసుకోవడం చట్టసభ సభ్యులుగా మన అందరి బాధ్యత. ఆహార భద్రత చట్టం, పనిహక్కు, విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు లాంటి అనేక విప్లవాత్మక చట్టాలు తెచ్చిన మన్మోహన్ సింగ్ నేటి తరానికి ఆదర్శనీయులు. మన్మోహన్ సింగ్ మరణంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం వారం రోజులు సంతాప దినాలు ప్రకటించడం, అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయడం స్వాగతనీయం. తెలంగాణ ప్రదాత సోనియా గాంధీకి రెండు సార్లు ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా ఆ స్థానంలో ఒక ఆర్థికవేత్త కూర్చుంటే ఈ దేశానికి ఎక్కువ న్యాయం జరుగుతుందని భావించి ఆమెమన్మోహన్ సింగ్‌ను ప్రధాని చేసిన విషయం విదితమే. ఓబీసీలకు ఐఐటీ, ఐఐఎంలలో రిజర్వేషన్ కల్పించిన నేత మన్మోహన్ సింగు. అందుకు యావత్ బీసీ సమాజం ఆయన్ను ఎప్పుడూ గుండెల్లో పెట్టుకుంటుంది. మాజీ ఆర్థికశాఖ మంత్రిగా, మాజీ ప్రధాన మంత్రిగా మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు దేశం ఏ నాటికి మరిచిపోదు. క్రమశిక్షణకు మారుపేరు, నమ్మిన సిద్ధాంతం జీవితకాలం ఆచరించిన గొప్ప మనిషి మన్మోహన్ సింగ్. సంకీర్ణ ప్రభుత్వాన్ని ఎటువంటి సమస్య లేకుండా నడిపిన సమర్థ నాయకుడు మన్మోహన్ సింగ్. మన్మోహన్‌సింగ్ తన వృత్తిని 1966లో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థలో ప్రారంభించారు. ఆర్థిక రంగంలో ఆయన ప్రతిభను భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ గుర్తించింది. 1971లో ఆయన భారత వాణిజ్య మంత్రిత్వ శాఖలో ఆర్థిక సలహాదారుగా నియమితులయ్యారు. 1980లలో ఆయన భారత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా సేవలందించారు. ఆర్థిక రంగంలో ఆలోచనా శక్తి, శాస్త్రీయ దృక్పథం, సంక్లిష్ట సమస్యలను పరిష్కరించే నైపుణ్యాన్ని అందించిన వ్యక్తిగా ప్రసిద్ధి పొందారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అవకాశం కల్పించడం, లైసెన్స్ రాజ్‌ను తగ్గించడం, ఆర్థిక నయాఉదార విధానాలను ప్రవేశపెట్టడం, ఈసంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త దశను తెచ్చాయి. 2004లో, కాంగ్రెస్ పార్టీ విజయవంతమైనప్పుడు, సోనియాగాంధీ మన్మోహన్‌సింగ్‌ను ప్రధానమంత్రిగా ఎంపిక చేశారు. మన్మోహన్ సింగ్ 2004 నుంచి 2014వరకు రెండు పదవీకాలాల్లో భారతదేశ ప్రధానమంత్రిగా పనిచేశారు. ఆయన హయాంలో దేశం అనేక ముఖ్యమైన విధానాలను చేపట్టింది. గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామీణప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించింది. భారతదేశం రెండంకెల వృద్ధిరేటును సాధించడం జరిగింది. అణుఒప్పందం, భారతదేశానికి అంతర్జాతీయ అణురంగంలో కొత్త అవకాశాలు తెచ్చింది. పన్నుల సరళీకరణ, విద్యుత్ రంగం ప్రైవేటీకరణ, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ, వ్యక్తిత్వం, నాయకత్వం, మన్మోహన్ సింగ్ స్వభావంలో సౌమ్యత, నిష్పక్షపాతం నిజాయితీతో నిలిచిన నాయకుడు. ఆయన రాజకీయ ప్రత్యర్థుల నుంచి కూడా గౌరవాన్ని పొందారు. ఆయన పొందిన అత్యున్నత అవార్డు పద్మవిభూషణ్. ఇది భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం. అనేక అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల నుండి గౌరవ డాక్టరేట్. ప్రపంచ ఆర్థిక వేదికలో ప్రసిద్ధ ఆర్థికవేత్తగా గుర్తింపు. డాక్టర్ మన్మోహన్ సింగ్ జీవితచరిత్ర నేటి యువతకు, ప్రొఫెషనల్స్‌కు ప్రేరణగా నిలుస్తుంది. డాక్టర్ మన్మోహన్ సింగ్2004 నుండి 2014 వరకు భారత ప్రధాన మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయనఅనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసు కున్నారు, వాటిలో కొన్ని దేశ ఆర్థికవ్యవస్థను పటిష్టం చేయ డానికి, విదేశాంగ విధానాలను మెరుగుపరచడానికి, సామా జిక సంక్షేమానికి సంబంధించి ఉండాయి. అయితే, ఇంతటి మహనీయుడికి మనం అత్యున్నతపురస్కారం ఇచ్చి గౌరవించుకోవాల్సిన అవసరం, అనివార్యత ఎంతగానో ఉన్నది. •

# ఇస్త్రామకు సహకారం అందించండి

**- సిఎం చంద్రబాబును కోరిన ఎమ్మెల్యేలు నసీర్, ధూళిపాళ్ళ**

**- సానుకూలంగా స్పందించిన సిఎం చంద్రబాబు**

**గుంటూరు కార్పొరేషన్, జనవరి 3 (ప్రభాతవార్త) :** మైనార్టీల అభ్యున్నతికి, సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడును పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రతో కలిసి నసీర్ కలిశారు. ఈ నెల 11,12,13 తేదీల్లో నంబూరులో నిర్వహించనున్న ముస్లింల ఇస్త్రామ కార్యక్రమానికి ప్రభుత్వం తరపున నిధులు కేటాయించాలని సిఎం చంద్రబాబునాయుడుకు విన్నవించారు. ఈ కార్యక్రమానికి సుమారు లక్ష మందికి పైగా ముస్లిం సోదరులు హాజరయ్యే అవకాశం ఉందని, ఇది ముస్లింలకు ప్రత్యేకమని వివరించారు. ఇప్పటికే మైనార్టీల కోసం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, ఇస్త్రామ వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. దీనిపై సిఎం చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించారు. తెలుగుదేశంపార్టీకి మైనార్టీలు వెన్నెముకగా నిలిచారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది నెలల్లోనే మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేలు గౌరవ వేతనం అందిస్తున్నామన్నారు. ఇది రాష్ట్రంలోని ఐదు వేల మసీదుల్లో పని చేస్తున్న ఇమామ్‌లు, మౌజన్లకు వర్తిస్తుందని వివరించారు. ఇస్త్రామ కార్యక్రమానికి ప్రభుత్వ సహకారం అడిగిన వెంటనే సానుకూలంగా స్పందించిన సిఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యేలు నసీర్, ధూళిపాళ్ళ నరేంద్రలు కృతజ్ఞతలు తెలిపారు.

# వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జనవరి3, ప్రభాతవార్త:** ప్రముఖ దినపత్రిక వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం రాత్రి మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, స్థానికశాసన సభ్యులు ప్రత్తిపాటి



పుల్లారావు తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ కన్వీనర్ తోట రాజారమేష్, నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, చిలకలూరిపేట మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎస్ఎస్ సుభాని, జిల్లా టిడిపికార్య నిర్వాహక కార్యదర్శి .బత్తినేని శ్రీనివాసరావు, యడ్లపాడు మండల మాజీ ఎంపిపి కందిమళ్ల రఘురామారావు, సొసైటీ మాజీ అధ్యక్షులు సుబ్బారావు, నాగబైరు శ్రీకాంత్, గుంటు సుబ్బారావు, వార్త స్టాఫ్ రిపోర్టర్, చిలకలూరిపేట ఆర్‌సి సెంటర్ ఇన్‌చార్జి దండా గోపి, నాదెండ్ల వార్త విలేఖరి మురికిపూడి ప్రసాద్, పట్టణ విలేఖరి జి కిరణ్‌కుమార్, చిలకలూరిపేట రూరల్ విలేఖరి ధూళిపాళ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా పాఠకుల కోసం నూతన సంవత్సరంలో అందంగా క్యాలెండర్‌ను ముద్రిస్తున్న వార్త యాజమాన్యానికి, వార్త దినపత్రికలో పనిచేస్తున్న విలేఖరులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, జనవరి 3 (ప్రభాతవార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సిఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. పల్నాడు జిల్లా పర్యటనలో నరసరావుపేట నియోజకవర్గానికి వచ్చి పెన్షన్ అందజేయడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా ఉన్నట్లు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి నిధులు కేటాయించడం పట్ల



కోటప్పకొండకు రోప్‌వే ఏర్పాటుతో పాటు పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున హామీ ఇవ్వడం తమకు సంతోషంగా ఉందని నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి అత్తులూరి సుబ్బారావు, జనసేన రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ సెక్రటరీ బెల్లంకొండ అనీల్ పాల్గొన్నారు.

# స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సీరాజ్ ను అభినందించిన మంత్రి

**-అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసా**

**మంగళగిరి, జనవరి 3,ప్రభాతవార్త :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ 2025అవార్డు అందుకున్న గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన



స్కేటింగ్ క్రీడాకారిణి మాత్రపు జెస్సీరాజ్ కుటుంబంతో కలసి విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లిలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. స్కేటింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బాలపురస్కార్ అవార్డు అందుకున్న జెస్సీరాజ్‌ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా మెరుగైన సేవలు

**-ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన**

**వినుకొండ, జనవరి3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదలకు ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఒక్కొక్కరికి రూ. 25లక్షల వరకు వైద్య సేవలు ఉచితంగా అందించేందుకుగాను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు ఒమేగా క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు ను మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావుతో కలిసి జీ.వీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజారోగ్యం, మెరుగైన వైద్యంకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని త్వరలోనే ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు కూడా చికిత్స అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన తదితరులు పాల్గొన్నారు.



# వివాహేతర సంబంధం నేపద్యంలో వ్యక్తి దారుణ హత్య

**చిలకలూరిపేట, జనవరి3, ప్రభాతవార్త:** పట్టణంలో శాంతి నగర్‌కు చెందిన పాలపర్తి నాగరాజు ఎలియాస్ తిమ్మిరి(40) అనే వ్యక్తి గురువారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. దీనికి సంబందించిన వివరాలను పట్టణ సిఐ పి రమేష్ తెలియచేశారు. శాంతి నగర్‌కు చెందిన పాలపర్తి నాగరాజు డైక్‌మెన్ కాలనీకి చెందిన అక్కల చెంచయ్య భార్యతో వివాహేతర సంబంధం ఏర్పరుచుకున్నాడు. ఈ క్రమంలో షుమారు నెలరోజుల నుంచి చెంచయ్య భార్య భర్తని వదిలివేసి నాగరాజుతో కలసి సుభాని నగర్‌లో పాత అయ్యప్ప స్వామి గుడి దగ్గర ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్నారు. నాగరాజుపై కక్ష పెంచుకున్న చెంచయ్య ఆతని అన్న కుమారుడు అక్కల ప్రభుదాస్‌తో కలసి గురువారం రాత్రి నాగరాజు నివాసానికి వెళ్లి తమ వెంట తెచ్చుకున్న చాకుతో గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. హత్యానంతరం వారిద్దరూ పరారీలో ఉన్నారు. పట్టణ సిఐ పి రమేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# విస్తరణ పనులు వేగంగా చేపట్టాలి : కమిషనరు

**గుంటూరు కార్పోరేషన్, జనవరి 3 ప్రభాతవార్త :** ఏటి అగ్రహారం విస్తరణ పనులు వేగంగా చేపట్టాలని, విస్తరణ పూర్తి అయిన ప్రాంతంలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ ఏటి అగ్రహారం మెయిన్ రోడ్డు విస్తరణ పనులను, అంకిరెడ్డిపాలెంలో హిందూ



స్మశానవాటిక వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. తొలుత కంకరగుంట ఆర్‌యుబి వరకు ఏటి అగ్రహారం మెయిన్‌రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి మాట్లాడుతూ ఏటి అగ్రహారం విస్తరణ పనులు వేగంగా జరిగేలా పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. కొన్ని భవనాలు అంగీకారం తెలిపినందున వాటిని రోడ్డు పక్కన డ్రైన్ ముందుకు వచ్చిన ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పర్యటనలో సిటి ప్లానర్ రాంబాబు, ఎస్.ఈ. నాగమల్లేశ్వరరావు, ఈఈ కోటేశ్వరరావు, ఏసిపి వెంకటేశ్వరరావు, డిఈఈలు మధుసూదనరావు, సతీష్‌కుమార్, శ్రీనివాసరావు, ఆర్ఓ రెహ్మాన్, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# చెవిటి,మూగ పిల్లలతో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్న సిపి

**విజయవాడ క్రైం, జనవరి 3,ప్రభాతవార్త :** డెఫ్ అండ్ డెంబ్ పిల్లలతో విజయవాడ పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు తన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. నగరం లోని అన్నమ్మ స్కూల్ ఫర్ హియరింగ్ అండ్ ఫిజికల్లి హ్యాండీ క్యాప్ట్,బేబీ కేర్ సెంటర్ పిల్లలతో కలిసి ఆయన కేక్ కట్ చేసి వారికి



తినిపించారు. వారు కూడ సిపికి కేకును తినిపించారు. వారితో సిపి రాజశేఖరబాబు చాలా సేపు సరదాగా మాట్లాడి, వారందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల సమస్యలు పట్టావా?

**-ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిల కోసం రోడ్డెక్కిన ఎబివిపి**



**తెనాలి, జనవరి 3 (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి ఆరు మాసాలైనా విద్యార్థుల సమస్యల పట్ల సాచివేత ధోరణి అవలంభిస్తున్నారని తక్షణమే ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని విద్యార్థుల ఓపికకు పరీక్ష పెట్టవద్దని ఏబీవీపీ నాయకులు రోడ్డెక్కారు. విద్యార్థుల బకాయిలు 4300కోట్ల రూపాయలను తక్షణం విడుదల చేయాలంటూ, శుక్రవారం అఖిలభారత విద్యార్థి పరిషత్ తెనాలి నగర కమిటీ కన్వీనర్ లోకేష్‌చంద్ర ఆధ్వర్యంలో విద్యార్థి సంఘం నాయకులు మార్కెట్ వంతెన వద్ద రోడ్డుపై బైఠాయించి తమ సమస్యలను ఏకరువు పెట్టారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం కావాలి అంటూ నినాదాలు చేశారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు చేపట్టిన ఆందోళన నుద్దేశించి నగర కమిటీ నాయకులు లోకేష్‌చంద్ర మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడితే విద్యార్థుల సమస్యలకు తక్షణ పరిష్కారం దొరుకుతుందనుకున్నామని, ఆరు నెలలు గడుస్తున్న ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో అమ్మఒడి, విద్యాదీవెన వంటి, పథకాలు ద్వారా విద్యార్థులకు కొంత ఊరట లభించేదని, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం పట్ల శీతకన్ను వేసిందన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ తల్లుల ఖాతాల్లో కాకుండా నేరుగా విద్యా సంస్థల ఖాతాల్లో జమ చేయాలన్నారు. విద్యార్థి, యువత అందరూ ఓట్లు వేస్తేనే కొత్త ప్రభుత్వం ఏర్పడిందని, ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కేంద్ర నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ వేదశ్రీ, చందు రేవంత్, కె.సుధీర్, ఎమ్.సతీష్, డి.రంజిత్, తదితర ఎబివిపి ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

పెదకాకాని, జనవరి3, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పెదకాకాని జిల్లా పరిషత్ పాఠశాల నందు రాష్ట్రఉప్యాధాయ సంఘం రూపొందించిన 10వతరగతివిషయ పరిజ్ఞాన పుస్తకాలను (స్టడీమెటీరియల్) జిల్లా ఉపాధ్యాయ సంఘం ప్రధానకార్యదర్శి డీకే.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో టి.శివరామకృష్ణ



ఆర్థికసహాయంతో 150మంది విద్యార్థులకు శుక్రవారం పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా పెదకాకానిగ్రామపంచాయితీఉపసర్పంచ్ వలివేటి మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈసందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు శులభ పద్ధతిలో అధిక మార్కులు తెచ్చుకోవడానికిఈపుస్తకం తోడ్పడుతుందని అన్నారు. గత సంవత్సరం మన స్కూల్ నుంచి 75శాంత పదో తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, ఈస్టడీ మెటీరియల్ ద్వారా విద్యార్థులందరూ బాగా చదివి 100శాంత ఉత్తీర్ణతసాధించాలని కోరారు. 2000 సంవత్సరం పూర్వ విద్యార్థులు వారి చదివిన స్కూల్‌కి ఉపయోగపడే విధంగా నాలుగు లక్షల రూపాయలతో మరుగుదోడ్డు నిరి ్మస్తున్నారు తెలిపారు. విద్యార్థులకు మంచినీటిసమస్య ఉందని ఆసమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి విద్యార్దులకు మినరల్ వాటర్ సదుపాయాన్ని కల్పిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ గ్రామ అధ్యక్షులు కె.మల్లిఖార్జునరావు, ప్రధానోపాధ్యాయిని జి.శాంతి,,గౌరవ అధ్యక్షులు ఎం.దేవపాల్, తెలుగు ఉపాధ్యాయులు వై.గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలికల విద్యాభివృద్ధికి సావిత్రబాయి పూలే కృషి త్యాగం స్ఫూర్తిదాయకం

**ఎ కొండూరు, జనవరి 3, ప్రభాతవార్త :** ఎస్‌టియు ఎ కొండూరు మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయం (కెజిబివి)లో తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌టియు జిల్లా మహిళా ఉపాధ్యాయురాలు విశ్వభారతి పాల్గొని మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధి కోసం సావిత్రి



బాయి చేసిన కృషిని త్యాగాన్ని మరువలేమని ఆమె చేసిన కృషి త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకుని బాలికలు ముందుకు రావాలని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యావంతులుగా ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని విశ్వభారతి కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎం బసవయ్య, మండల అధ్యక్షుడు ఎన్ జార్జి వాషింగ్టన్, ప్రధాన కార్యదర్శి బి రామ్‌నాయక్ ఆర్థిక కార్యదర్శి బి జ్ఞాన ప్రసూన ఉపాధ్యక్షులు పి రవిప్రసాద్, కె ఉమాదేవి, పద్మజ ఉపాధ్యా బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులైన కెజిబివి ప్రిన్సిపాల్ ఎస్‌కె మీరున్నీసా, జెస్సీ రాణి, హిమబిందు, నాగేశ్వరిలను ఘనంగా సన్మానించి శాలువలతో, బొకేలతో సత్కరించారు.

# సంక్రాంతి పండుగకు వన్నె తెచ్చేలా సంబరాలు

**-ఎమ్మెల్యే గళ్లా మాధవి**

**గుంటూరు క్రైమ్, జనవరి 3,ప్రభాతవార్త :** స్థానిక ఎన్టీఆర్‌స్టేడియంలో సంక్రాంతి పండుగకు వన్నె తెచ్చేలా సంబరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో నగరపాలక సంస్థ తరపున నిర్వహించబోయే సంక్రాంతి సంబరాలు



నిర్వహణపై ఎమ్మెల్యే, కమీషనర్ పులి శ్రీనివాసులు నేతృత్వంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెలే ్య మీడియాతో మాట్లాడుతూ తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి కి దేశవిదేశల నుండి సొంత ఊళ్ళకి వచ్చి జరుపుకుంటారని, ఎన్డీయే కూటమి ప్రభుత్వం అదేవిధంగా ఎమ్మెల్యే గా గెలిచిన తార్వత నిర్వహించబోతున్న తొలి సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటే విధంగా నిర్వహించబోతున్నామనా ్నరు. తెలుగు దనం ఉట్టిపడేలా ముగ్గులపోటీలు, రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలు 4రోజులపాటు ఘనంగా నిర్వహించబోతున్నామని, ఎన్టీఆర్ స్టేడియంలో మునుపెన్నడూ లేని విధంగా సంక్రాంతి సంబరాలు జరగతబోతున్నాయని ప్రజలందరూ తమ సహాయ, సహకారాలు అందజేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేలా ప్రణాళికలు రూపొందించుకొని ఎన్డీయే కూటమి ప్రభత్వం చాలా అద్భుతంఆ సంక్రాంతి సంబరాలు నిర్వహించింది అనిపించేలా నిర్వహిస్తామని ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు.

# రెవెన్యూ రివ్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

**తిరువూరు, జనవరి 3, ప్రభాతవార్త :** మంగళగిరి సిసిఎల్ఏ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ రివ్యూ మీటింగ్ శుక్రవారం నిర్వహించారు. అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు రెవిన్యూ మినిష్టర్ తిరువూరు నియోజకవర్గంలో వున్న రెవెన్యూ భూమి సమస్యలు మరియు రెడ్‌మార్క్ పెట్టిన భూముల గురించి



వివరిస్తూ వినతి పత్రం అందించి సత్వరమే పరిష్కారం కల్పించగలరని కోరడం జరిగింది. అనంతరం అదే సమావేశానికి వచ్చిన డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణరాజును మర్యాదపూర్వకంగా కలిశారు.

# రెవిన్యూ అధికారుల సదస్సులో పాల్గొన్న మాజీమంత్రి రఘురామ్, ఎమ్మెల్యే రాజగోపాల్

**జగ్గయ్యపేట, జనవరి 3, ప్రభాతవార్త :** మంగళగిరి ఏపిఐఐసి భవనంలో శుక్రవారం జరిగిన ప్రాంతీయ రెవిన్యూ అధికారుల సదస్సులో మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ



అధ్యక్షులు నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. రెవిన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జోన్ 2, జోన్ 3 జిల్లాల కలెక్టర్లు, జెసిలు, పలువురు మంత్రులు, ఎంఎల్ఏలు, ఎంపిలు, అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. నేతలు రఘురామ్, రాజగోపాల్ అధికారులకు పలు సూచనలు అందించారు.

# ఉన్నత విద్యామండలి చైర్మన్‌తో ఇంజనీరింగ్ కోర్సుల డీన్ సమావేశం

**గుంటూరు, జనవరి 3, ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ కోర్సుల ప్రొఫెసర్ కొల్లా శ్రీనివాస్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.మధుమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మధుమూర్తికి శుభాకాంక్షలు తెలియజేసి నూతన సంవత్సర గ్రీటింగ్స్‌ను అందజేశారు. ఈ సందర భ ంగా ఇంజనీరింగ్



కోర్సులు, కళాశాలలు, విద్యార్థుల ప్రవేశాలు, ఉపాధి అవకాశాలు, ఇన్నో వేషన్ కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంలో ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.పూర్ణచంద్రశేఖరరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల వారికి అద్దాల మండపంలో 16రోజుల పండుగ

**గుంటూరు కల్చరల్, జనవరి 3, ప్రభాతవార్త :** స్థానిక ఆర్.అగ్రహారం శ్రీరామనామక్షేత్రంలో ట్రస్టీస్ రాగం వెంకట లీలాసుందరి, బెల్లంకొండ మసా ్తన్‌రావు దంపతుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సీతారాములను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి పల్లకిలో భక్తుల శ్రీరామనామ స్మరణతో సుగంధ ద్రవ్యాలను



చల్లుతూ అద్దాల మండపానికి చేర్చి ప్రత్యేకంగా అలంకరించిన ఊయల్లో సీతారాములను పవళింపచేసి అనేక ఫలాలను ప్రసాదాలుగా ఉంచి సేవించుకున్నారు. అనంతరం భక్తులకు తీర ్ధప్రసాదాలు అందించారు.

# మహిళల జీవనోపాధి పెరుగుదలకు అధికారులు చర్యలు తీసుకోవాలి

## -బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**బాపట్ల,జనవరి03,ప్రభాతవార్త:** మహిళల జీవనోపాధి పెరుగుదలకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.వివిధ శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు .జీవనోపాధి పథకం అనుసంధానంతో మహిళల ఆర్థిక అభివృద్ధికి బాటలు వేయాలని కలెక్టర్ తెలిపారు.లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ సమర్ధంగా చేపట్టాలన్నారు.జీవనోపాధి వృద్ధికి అధికారులు సహకరించాలన్నారు.పాడి గెదల పథకం కింద పొదుపు సంఘాల మహిళలకు పాడి గెదెలు పంపిణీ చేయాలన్నారు.ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాల మేరకు మండలాల వారిగా లబ్దిదారుల ఎంపిక వేగంగా పూర్తి చేయాలన్నారు.యువతీ యువకుల ఉద్యోగ నియామకాల కొరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.బాపట్ల జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలని డిపిఓను ఆదేశించారు.ఆక్వా పార్క్ ప్రతిపాదనలపై సమగ్ర నివేదిక పంపాలని సూచించారు.పి.జి ఆర్ఎస్‌లో నమోదయ్యే రెవిన్యూ అంశాల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్,డిఆర్‌డిఏపిడి పద్మ,డిపిఓ ప్రభాకర్,మత్స్యశాఖ ఇన్ఛార్జ్ ఏడి తదితరులు పాల్గొన్నారు.



# 5న మంగళగిరిలో మాజీ సైనిక సంఘాల ప్రతినిధులతో రాష్ట్రస్థాయి సమావేశం

**మంగళగిరి,జనవరి 3,ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాజీ సైనికుల అసోసియేషన్ ఏర్పాటు చేయడంలో భాగంగా జనవరి 5వ తారీఖున మంగళగిరి ఎపిఎస్పీ 6వ బెటాలియన్ కనె వ్షన్ హాల్లో రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేసు ్తన్నట్లు గుంటూరు జిల్లా మాజీ సైనిక సంఘ అధ్యక్షుడు కె.గోవిందరావు తెలిపారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు మాజీ సైనిక సంఘం ఏర్పడకపోవడంతో రాష్ట్రంలో ఉన్న మాజీ సైనిక సంఘాలను ఏకం చేస్తూ ఎలక్షన్ పద్దతిలో రాష్ట్ర మాజీ సైనిక సంఘాన్ని ఏర్పాటు చేయడం కొరకు ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.మాజీ సైనిక సంఘాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరుకావాలని మాజీ సైనికుల ఐక్యతను చాటాలని కోరారు."ఒక రాష్ట్రం ఒకటే అసోసియేషన్" ప్రాముఖ్యత గురించి, సంఘం యొక్క నియమ నిబంధనల గురించి చర్చించడం అడహాక్ కమిటీని ప్రకటించడం జరుగుతుందని తెలియజేశారు.కార్యక్రమంలో వీలైనంత మంది మాజీ సైనికుల సంఘాల ప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# వైద్యరంగంలో విప్లవాత్మక మార్పుకు నాంది

## -ఏపి ఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు

**మంగళగిరి,జనవరి 3,ప్రభాతవార్త :** ఇందిరానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఎయిమ్స్‌కు గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం నమూనాలను డ్రోన్ సహాయంతో రెండు నిమిషాల్లో పంపించడం ద్వారా వైద్య రంగంలో



ఆంధ్రప్రదేశ్ మరో మైలురాయిని అధిగమించిందని ఏపిఎంఎస్ఐడిసి చైర్మన్,జనసేన పార్టీ మంగళగిరి ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఉదయం ఇందిరానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఎయిమ్స్ వరకు డ్రోన్ సేవలకు సంబంధించిన పైలట్ ప్రాజెక్టు ప్రారంభించారు.కార్యక్రమంలో ఏపిఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపలి తోపాటు రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ విజయలక్ష్మీ,గుంటూరు డిఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయలక్ష్మీ,ఎయిమ్స్ డాక్టర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిల్లపల్లి మాట్లాడుతూ వైద్యరంగంలో ఇది విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు.ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఈమధ్యనే డ్రోన్ షో అట్టహాసంగా చేశామని, డ్రోన సేవలు పోటోలకు ఈవెంట్లకే పరిమితం కాకుండా నమూనాలను కూడా పంపడం ద్వారా..ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రప్రధమనా న్నరు.ఈ పైలట్ ప్రాజెక్టు నిర ్వహించి ఏఐఐఎంఎస్ సిబ్బందిని,ఆరోగ్యశాఖ అధికారులను ఈ సందర్భంగా అభినందించారు.మంగళగిరిలోని స్త్రీల కోసం ఒక గైనకాలజిస్ట్ అవసరం ఉందని సూచించగా డిఎంహెచ్ఓ విజయలక్ష్మీ పాజిటివ్‌గా స్పందించారన్నారు.కారొ ్పరేట్ ఆస్పత్రులకు దీటుగా మంగళగిరిలో 100పడకల హాస్పటల్ ఏర్పాటుకు క్యాబినెట్లో ఆమోదింప చేశారని.త ్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు చిల్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు.కార్యక్రమంలో ఎయిమ్స్ హెచ్ఓడి రాజీవ్,డాక్టర్లు నవ్యకృష్ణ, అరుంధతి, ్ర.రాజేశ్వరీ,జనసేన పార్టీ ఎంటిఎంసి అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు,ఎంటిఎంసి మైనారీ సెల్ కోఆర్డినేటర్ షేక్ సుభాని,చిటె ్టం అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# కెఎల్‌యులో 5వ అంతర్జాతీయ రసాయనిక సదస్సు


**తాడేపల్లి,జనవరి 3,ప్రభాతవార్త :** కెఎల్ డిమ్డ్ యూనివర్సిటీలో 5వ అంతర్జాతీయ రసాయనిక సదస్సును ఐకానిక్ ప్యాక్ 2025అనే పేరుతో ఘనంగా నిర్వహించారు.భవిష్యత్తులో రాబోయే తరానికి చెందిన సెన్సార్లు,బయో సెన్సార్లు అనే అంశంపై ఈ సదస్సును నిర్వహించినట్లు రసాయనిక శాస్త్రం విభాగాధిపతి డాక్టర్ ఎ.వెంకటేశ్వం ్రరావు తెలిపారు.సదస్సుకు ఐఐటి మద్రాస్‌నుండి సురేష్‌కుమార్ రాయల ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా




ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో వివిధ అనారోగ్య సమస్యలను గుర్తించడానిక ఆరోగ్యాన్ని కాపాడటానికి బయో సెన్సార్లు చాలా ముఖ్యమైనవన్నారు.పరిరక్షణ నుంచి పారిశ్రామిక అనువర్తనాల వరకు వివిధ రంగాల్లో పురోగతి సాధించడానికి బయో సెన్సార్లు ఉపయోగపడతాయని తెలిపారు.కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ,ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్ రామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జ్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,సైన్స్ కళాశాలల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం,ఎఫ్ఇడి ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణారెడ్డి,అడ్మిషన్ల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ షణ్ముఖ్,లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.బుచ్చినాయుడు,రసాయనిక శాస్త్రం విభాగాధిపతి డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు,డిప్యూటీ విభాగాధిపతి డాక్టర్ కె.దీప్తి,కన్వీనర్ డాక్టర్ టి.అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిభాయిపూలె జయంతి


**దుర్గి, జనవరి 3, ప్రభాతవార్త :** విద్యా ప్రదాత, సంఘ సంస్కర్త సావిత్రిభాయిపూలె 194వ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. దళిత బహుజనఫ్రంట్ ఆధ్వర్యంలో ధర్మవరం ఎస్సీ కాలనీలో జరిగిన జయంతి వేడుకల్లో డిబిఎఫ్ పల్నాడు జిల్లా జనరల్ సెక్రటరీ వడ్డె మధు సూదన్‌రావు స్థానికులతో కలసి సావిత్రిభాయిపూలె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రి



భాయిపూలె మహిళా విద్యకోసం, స్త్రీల హక్కుల కోసం నిరంతరం పోరాడిన సంఘ సంస్కర్తన్నారు. దళిత బహుజన సామాజిక విప్లవ వీరుడు మహాత్మాజ్యోతిరావుపూలె సతీమణి, సావిత్రిభాయిపూలె అని, 1848లో బాలికల విద్యకోసం తొలి పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. సమాజ శ్రేయస్సు కొరకు తమ జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలులు జ్యోతిరావుసావిత్రిభాయిపూలె అన్నారు. కార్యక్రమంలో వెంకటకృష్ణమ్మ, హేమాకాంత్, ధారా ఇసాక్, పున్నయ్య, కోటయ్య, ఆదినారాయణ పాల్గొన్నారు.

# ధర్మవరంలో రెవెన్యూ సదస్సు

**దుర్గి, జనవరి 3, ప్రభాతవార్త :** ధర్మవరంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు జరిగింది. తహశీల్దారు ఫణీంద్రకుమార్ రైతుల నుంచి భూ సమస్యల పరిష్కారం కోసం ధరఖాస్తులను స్వీకరించారు. భూ సమస్యల పరిష్కార కోసమే ప్రభుత్వం ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందన్నారు. రెవెన్యూ సదస్సులో ్ల వచ్చిన ధరఖాస్తులకు ఎటువంటి రుసుం లేకుండానే సమస్యను పరిష్కరిం చటం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకావశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విఆర్వో కిరణ్‌కుమార్, అనిల్‌శాస్త్రీ, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే చదలవాడ ఆర్థిక సహాయం

**నరసరావుపేట, జనవరి 3 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శు క్రవారం నియోజకవర్గంలో పర్యటించారు. పార్టీ నాయకులు మృతిచెందడం పట్ల విచారం వ్యక్తం చేశారు. పట్టణంలోని 5వ వార్డు క్రిష్టియన్‌పాలెంకు చెందిన జంగాల కిష్టఫర్, అన్నవరప్పాడుకు చెందిన సిరిమెల్ల సన్నిధి, చంద్రబాబునాయుడు కాలనీకి చెందిన ఆర్.శివ భౌతికకాయాలను ఎమ్మెల్యే అరవింద్‌బాబు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన వారి మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు. అదే విధంగా ఆ కుటుంబ అవసరాలకు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్లేయ డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అందజేశారు. పార్టీ నాయకులు, స్థానిక పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పరస్పర దాడులు ముగ్గురికి గాయాలు

**దుర్గి, జనవరి 3, ప్రభాతవార్త :** అడిగొప్పలలో శుక్రవారం జరిగిన పరస్పర దాడుల్లో ముగ్గురికి గాయాలయ్యాయి. పాతకక్షల నేపథ్యంలో టిడిపికి చెందిన కొత్తా హనుమంతరావు, వైసిపికి చెందిన జంగా యలమంద, జంగా శ్రీనివాసరావుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో ఇరువర్గాలు పరస్పర దాడులకు దిగారు. ఈ సంఘటనలో హనుమంతరావు, యలమంద, శ్రీనివాసరావులకు గాయాలయా ్యయి. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు దుర్గి ఎస్సై సుధీర్‌కుమార్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మహిళా సాధికారతకు పునాది సావిత్రిబాయి పూలే

**కర్లపాలెం,జనవరి03,ప్రభాతవార్త:** భారతదేశ ప్రముఖ సంఘ సంస్కర్తల్లో సావిత్రిబాయి పూలే ఒకరని కర్లపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు అన్నారు.శుక్రవారం స్థానిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పాఠశాల మహిళా ఉపాధ్యాయులు ఏర్పాటు చేయగా తొలిత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి మహిళా ఉపాధ్యాయులు ఆమెను స్మరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భారత దేశంలో మొదటి మహిళా పాఠశాలల స్థాపించిన ఘనత సావిత్రిబాయి పూలే అన్నారు.మరియు సాంఘిక దురాచారం తొలగించి మూఢనమ్మకాలను ప్రజల నుంచి తొలగించి సమసమాజం స్థాపనలో సావిత్రిబాయి పూలే కృషి వెనలేనిది అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు మొవ్వ వీర జ్యోతి,మున్నంగి ఇందుమతి,దేగల లీలా ప్రసన్న,ఎస్ఎంసి ఛైర్ పర్సన్ వల్లూరి లక్ష్మీప్రియ తదితరులు పాల్గొన్నారు.



# పేరలి పంచాయితీ సర్పంచ్‌గా గొర్రె ముచ్చు వీరయ్య

**కర్లపాలెం,జనవరి03,ప్రభాతవార్త:** కోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రస్తుత పేరలి సర్పంచ్ మల్లెల ఆదాం అలియాస్ వెంకటేశ్వర్లుపై అనార్హత వేటు పడిందని ఎంపిడివో శ్రీనివాసరావు తెలిపారు.శుక్రవారం కోర్టు ఉత్తర్వుల మేరకు పేరలి పంచాయితీ సర్పంచ్‌గా గొర్రె ముచ్చు వీరయ్య ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార కార్యాక్రమంలో పంచాయితీ కార్యదర్శి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచి వీరయ్య మాట్లాడుతూ తనకున్న తక్కువ కాలంలో గ్రామ అభివృద్ధికి ధ్యేయంగా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారి పులి శరత్ బాబు,పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎంఐఎం పార్టీ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుంది : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, జనవరి 3 ప్రభాతవార్త :** ఎంఐఎం పార్టీ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో నూతన క్యాలెండర్లను ఆవిష్కరించి మాట్లాడారు. దివంగత సిఎం వై.ఎస్. రాజశేఖరరెడ్డి కుటుంబానికి ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసి మంచి సంబంధాలు ఉండేవని తెలిపారు. మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత వై.ఎస్.రాజశేఖం ్రరెడ్డికే దక్కుతుంద న్నారు. ఆయన తనయుడు, మాజీ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీలపై ఎంతో అభిమానంతో అనేక సంక్షేమ కార్యక్రమాలను వారికి అందించారని తెలిపారు. గత ఎన్నికల్లోనూ తమకు నియోజకవర్గంలో అండగా నిలవడం జరిగిందన్నారు. ఆ పార్టీ కార్యక్రమాలకు తమవంతు సహకారాన్ని అంద జేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు కరిముల్లా, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.


# పల్నాడు జిల్లా సైన్స్ ఫెయిర్‌ను విజయవంతం చేయండి : డిఈవో

**నరసరావుపేట టౌన్, జనవరి 3 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో సైన్స్ ఫెయిర్‌ను విజయవంతం చేయాలని డిఈవో ఎల్.చంద్రకళ సూచించారు. శుక్రవారం జరిగిన ప్లానింగ్ సమావేశంలో వారు మాట్లాడారు. మొత్తం 13 కమిటీలు ప్రధానోపాధ్యాయులు ఛైర్మన్‌గా ఏర్పాటు చేశామన్నారు. 28 మండలాల నుండి వ్యక్తిగత, 28 గ్రూపు టీములు పోటీలలో పాల్గొంటాయన్నారు. మొత్తం 84 టీములు ప్రదర్శనలో పాల్గొనడం జరుగుతుంద ్నారు. 8,9,10 తరగతులకు ఒక్కొక్కరు గా క్విజ్‌లో పాల్గొంటారన్నారు. కమిటీలు విజయవంతం చేయడంతో పాటు రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రదర్శనకు విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందిన విద్యార్థులు జనవరి 7,8 తేదీలలో రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో పాల్గొంటారని డిఈవో ఎల్.చంద్రకళ తెలిపారు. హెచ్ఎంలు గోవిందరాజులు, వరప్రసాద్, రవికాంత్, వెంకటరావు, రామారావు, హనుమంతరావు, నగేష్, వీరప్పయ్య, రాజశేఖర్, ఏప మధుకుమార్, సీతారామయ్య పాల్గొన్నారు.



# హిందూ ఫార్మసీ కళాశాలకు నాక్ గుర్తింపు

**గుంటూరు విద్య,జనవరి 3,ప్రభాతవార్త :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలకు నేషనల్ అసెసె ్మంట్ అండ్ అక్రిడియేషన్ కౌన్సిల్ గుర్తింపు వచ్చినట్లు కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు,కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు తెలిపారు.ఈ సందర ్భంగా కళాశాల్లో ఏర్పాటుచేసిన సమావేశానికి కళాశాల చైర్మన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ 2024 నవంబర్ 5,6 తేదీల్లో జరిగిన నాక్ పీర్ టీమ్ సందర్శన సమయంలో అవసరమైన వివరాలను క్రోడీకరించి వివిధ క్రైటేరియాల్లో పొందుపరచి సమరి ్పంచన డేటా తయారు చేసిన కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందికి తమ అభినందనలు తెలియజేశారు.కళాశాల అధ్యాపకులు నూతన సంవత్సరం 2025లో రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయిలో కాన్ఫరెన్స్‌లను నిర్వహించి ఫార్మసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తూ నూతన ఆవిష్కరణపై అవగాహన కల్పించాలన్నారు.బయో టెక్నాలజీ,కృత్రిమ మేధ,మెషిన్ లెర్నింగ్,డెటా అనలైటిక్స్ పై విద్యార్థులకు శిక్షణా తరగతులు నిర్వహించి ఆయా రంగాల్లో నిష్ణాతులుగా తయారు చేయాలన్నారు.కళాశాల అధ్యాపకులకు,అధ్యాపకేతర సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం పబ్లిష్ చేసిన డైరీలను పంపిణీ చేశారు.



# ఘనంగా వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ

**వినుకొండ,జనవరి3,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వడ్డెర్లతో సహా అన్ని కులవృత్తుల వారికి అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం అని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. స్థానిక నర్సరావుపేట రోడ్డు నందు ఏర్పాటు చేసిన వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ సాతంత్ర్యసమరయోధులు వడ్డె ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉదన్నారు. ప్రభుత్వం వడ్డెర్ల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. బడుగుబలహీన వర్గాలకు సీఎం చంద్రబాబునాయుడు ంతో ప్రాధాన్యత ఇస్తున్నారని అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవిన్యూ సదస్సులు

**నూజెండ్ల,జనవరి3,ప్రభాతవార్త:** మండలంలోని చింతలచెరువు గ్రామంలో రెవిన్యూ సదస్సు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. తహశీల్దార్ రమేష్‌కుమార్, రెవిన్యూ సిబ్బంది హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవిన్యూ సదస్సులు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. మండల దేవాదాయ శాఖాధికారి సుధాకర్ ్ఒడ్డి భూ సర్వే చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు కార్యక్రమంలో డి.టి వెంకటేశ్వర్లు, సర్వేయర్ చండీరాణి, వీఆర్వో గ్రామస్తులు పాల్గొన్నారు.



# అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

**వినుకొండ,జనవరి3,ప్రభాతవార్త:** నిబంధనలను అతిక్రమించి మద్యం విక్రయాలు, అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు హెచ్చరించారు. మండలంలోని ఉప్పరపాలెం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున ్న ఓ మహిళను



అరెస్టు చేసి ఆమె వద్ద ఉన ్న అక్రమ మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఎస్ఐ వినీల, సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.

# ఉప్పరపాలెం గ్రామంలో రెవిన్యూ గ్రామసభ

**వినుకొండ,జనవరి3,ప్రభాతవార్త:** మండలంలోని వెంకుపాలెం గ్రామంలో రెవినూ ్య గ్రామ సభ శుక్రవారం జరిగింది. మండల స్పెషలాఫీర్, డిప్యూటి కలెక్టర్ శ్రీరాములు, మండల తహశీల్ధార్ సురేష్, వీర్వోలు హాజరయ్యారు. పాసు పుస్తకాలు, పొలం ఆన్‌లైన్‌కు సంబంధించి రైతులు, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**నూజెండ్ల,జనవరి3,ప్రభాతవార్త:** మండలంలోని పెద్దరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు సావిత్రిబాయి పూలే జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను విదా ్యర్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మూల్పూరు రెవిన్యూ సదస్సుకు 21 ధరఖాస్తులు

**అమృతలూరు, జనవరి 3, ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగే రెవిన్యూ



సదస్సులను ప్రజలు వినియోగించుకోవాలని తహశీల్ధార్ కె.నెహ్రుబాబు తెలిపారు. శుక్రవారం మూల్పూరు గ్రామంలో రెవిన్యూ అధికారులు రెవిన్యూ సదస్సును నిర్వహించారు. సదస్సులో తహశీల్ధార్ నెహ్రుబాబు మాట్లాడుతూ భూ సమస్యలు, గతంలో జారి చేయబడిన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల్లో ఎమైనా మార్పులు, చేర్పులు ఉండే రెవిన్యూ సదస్సులో ధరఖాస్తు చేసుకుంటె వాటిని పరిశీలించి తక్షణమే సర్టిఫికేట్స్ జరిచేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ఓ మహిళ 1బి కోసం ధరఖాస్తు చేసుకోగా వెంటనే అందించామని చెప్పారు. ఈ సదస్సులో 21మంది వివిధ సమస్యలను పరిష్కరించాలని ధరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో డిటి ఎం.శివయ్య, ఆర్ఐ సౌజన్య, పంచాయతీ కార్యదర్శి కె.సాంబశివరావు, వివిధ శాఖల అధిరులు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైకాపాలో పదవులు పొందిన వారు పార్టీ పటిష్టతకు కృషిచేయాలి

## -వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త అశోక్‌బాబు

**వేమూరు(అమృతలూరు) జనవరి 3, ప్రభాతవార్త:** వైయస్ఆర్‌సిపిలో పదవులు పొందిన నాయకులు పార్టీ పటిష్టత కోసం కష్టపడి పనిచేయాలని వేమూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు సూచించారు. వైకాపా బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన కోగంటి లవకుమార్, వైకాపా నాయకులు, మహిళా కార్యకర్తలు శుక్రవారం అశోక్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి పార్టీలో పదవి కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు లవకుమార్‌ను అభినందించి పార్టీ మీపై పెట్టిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తూ అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. పార్టీ ప్రతిష్ట పెంచేందుకు పట్టుదలతో పనిచేస్తానని లవకుమార్ అశోక్‌బాబుకు హామీ ఇచ్చారు. అశోక్‌బాబును కలిసిన వారిలో వైకాపా నాయకులు దున్న మేరీష్‌బాబు, కూచిపూడి మోషే, గుమ్మడి దానియేలు, ముఖ్య నాయకులు, మహిళ కార్యకర్తలు ఉన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం, కోర్టు తీర్పులను విమర్శించడం శోచనీయం : ఎమ్మార్పీయస్‌యస్

**నరసరావుపేట టౌన్, జనవరి 3 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై తీసుకున్న నిర్ణయాన్ని మాలమహానాడు సంఘాలు విమర్శించడం శోచనీయమని పల్నాడు జిల్లా ఎమ్మార్పీయస్‌యస్ అధ్యక్షులు చింతిరాల మీరయ్య అన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్‌కు నిజమైన నివాళి ఎస్సీ వర్గీకరణతోనే సాధ్యమవుతుందన్నారు. కోర్టు తీర్పులను ఎందుకు తప్పుబడుతున్నారని విమర్శించారు. రిజర్వేషన్ ఫలాలను ఒక కులం మాత్రమే అనుభవించడం దారుణమన్నారు. 59 కులాల వారికి అన్యాయం జరుగుతుందన్నారు. ఎన్ని కుట్రలు చేసినా ఎస్సీ వర్గీకరణ ఆగబోదని చింతిరాల మీరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాల్మన్, మధు, జాంబయ్య, రమణారావు పాల్గొన్నారు.

# జలజీవన్ మిషన్ పనులను ప్రాధాన్యత ఇవ్వండి : ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, జనవరి 3 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నియోజకవర్గంలో జలజీవన్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో అధికారులతో



మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయితీలలో రక్షిత పథకాలు పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పథకాలపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలన్నారు. మండలాల వారీగా పనుల ప్రగతిని సమీక్షించారు. ఏవైనా రక్షణ పథకాలు పని చేయకుంటే వాటికి కారణాలను తెలియజేయాలన్నారు. వాటిని వినియోగంలోకి తీసుకురావాలన్నారు. వేసవికి ముందే త్రాగునీటి సమస్య పరిష్కారం కావాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు.

# సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు

**సత్తెనపల్లి, జనవరి 3 ప్రభాతవార్త :** సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను స్థానిక 5వ వార్డులోని ప్రాథమిక పాఠశాలలో బిసి నాయకులు పత్తిపాటి హరేకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కుల,మతాలకు అతీతంగా సావిత్రిబాయి పాటుపడ్డారన్నారు. ఆధునిక విద్య ద్వారానే విముక్తి సాధ్యపడుతుందని నమ్మి బాలికల



పాఠశాలను దేశంలోనే తొలిసారిగా పూణేలో ప్రారంభించారన్నారు. మహిళా ఉపాధ్యాయురాలిగా ఆమె ఘనత సాధించారని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందు, దస్తగిరి, నాగేశ్వరరావు, బ్రహ్మం, షరీఫ్, వెంకటరావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

# జవ్వాజిని సత్కరించిన రాఘవేంద్ర బాలకుటీర్ కార్యవర్గం

**సత్తెనపల్లి, జనవరి 3 ప్రభాతవార్త :** వాసవి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాఘవేంద్ర బాలకుటీర్ కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ వెలుగూరి సుబ్బారాయుడు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్రముఖ వ్యాపారవేత్త జవ్వాజి రామ్మోహన్‌రావును సత్కరించారు. సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రమాణం చేసిన



సందర్భంగా రామ్మోహన్‌రావుకు ఈ సత్కారం జరిగింది. సామాజిక సేవలో ముందుకు వెళ్తున్న ఆయన ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గీతాంజలి, పద్మాకర్ మురళీకృష్ణ, రమణ, సుధాకర్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

# కెఎన్‌ఆర్ విద్యాసంస్థలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**రాజుపాలెం, జనవరి 3 ప్రభాతవార్త :** పిడుగురాళ్ళ - కొండమోడులోని కెఎన్‌ఆర్ సంస్థల పి.ఎస్.ఆర్.డిగ్రీ కాలేజ్ నందు భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, రచయిత్రి సావిత్రిబాయి పూలే బాలికల విద్య కోసం కృషి చేశారన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కె.ఎన్.ఆర్.విద్యాసంస్థల డైరెక్టర్స్



కోనేటి నరసింహారావు, బడిసే మస్తాన్‌రావు, కళాశాలలోని మహిళా అధ్యాపకులు కోనేటి ప్రసన్న, షేక్.రజియా, ఇందూ లను ఈ సందర్భంగా సత్కరించారు. అధ్యాపకులు నరసింహారావు, శ్రీనివాసరావు, వీరాంజనేయులు, యాకోబు, రాజా, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

**సత్తెనపల్లి, జనవరి 3 ప్రభాతవార్త :** పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూరిగాయి. ధనుర్మాస పూజలలో భాగంగా శ్రీవారికి దివ్య అలంకార శోభితమూర్తిగా అలంకరణ చేశారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారిని భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.



# రెవెన్యూ సదస్సుకు 17అర్జీలు

**పొన్నూరు, జనవరి 3,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర, శాశ్వత పరిష్కారానికే కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. మండల పరిధిలోని నిడుబ్రోలు గ్రామంలో



శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. రెవెన్యూ సదస్సులకు అర్జీదారులు హాజరైన సమస్యల పరిష్కారానికి అర్జీలను అందజేస్తున్నారన్నారు. మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వసతుల కల్పనకు పురపాలక సంఘం విశేషంగా కృషి చేస్తుందన్నారు. ప్రజలు కూడా పురపాలక సంఘానికి సహకరించాలని కోరారు. పురపాలక సంఘానికి బకాయి పడ్డ గృహ యజమానులు సత్వరమే ఇంటిపన్ను, నీటి పన్ను, ఖాళీస్థల పన్నులను చెల్లించి సహకరించాలన్నారు. పట్టణంలో పారిశుధ్య సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకొంటున్నామన్నారు. ప్రజలు కూడా చెత్తా చెదారాలను కాలువల్లో, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ పడవేయవద్దని కోరారు. తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుకు మ్యుటేషన్ల కోసం-5, అండగల్ సవరణ కోసం-3, పట్టాదారుపాసుపుస్తకం మార్పిడికి ఒకరు, ఎఫ్‌లైన్ పిటీషన్‌లు-5, డిజిటల్ సిగ్నేచర్ కోసం ఇరువురు, ఆదాయ ధృవీకరణ పత్రం కోసం ఒకరు వెరశి మొత్తం 17అర్జీలు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్లు రామారావు, హసన్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# 5న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**పొన్నూరు, జనవరి 3,ప్రభాతవార్త:** శ్రీభావనారాయణస్వామి సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఈ నెల 5వ తేదీన నిర్వహించనున్నట్లు కళాశాల పూర్వవిద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. సంస్కృత కళాశాల స్థాపించిన నాటి నుంచి ఎంతోమంది విద్యార్థులు విద్యనభ్యసించి వివిధ హోదాలలో పనిచేయడం జరిగిందన్నారు. కొందరు రిటైర్డ్ కూడా అయ్యారన్నారు. మరికొంత మంది ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారన్నారు. శ్రీ భావనారాయణస్వామి



సంస్కృత కళాశాలలో విద్యనభ్యసించిన ఏ ఒక్క విద్యార్థి కూడా ఖాళీగా లేదని, ఏదో ఒక విధి నిర్వహిస్తూనే ఉన్నారన్నారు. ఈ కళాశాలలో చదివిన ఎంతో మంది విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, లెక్చరర్లు, రీడర్లుగా పనిచేశారన్నారు. ఎంతో మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన శ్రీ భావనారాయణస్వామి సంస్కృత కళాశాల ప్రస్తుతం లేకపోవడం బాధాకరమైనప్పటికీ, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ఏమి చేలేమన్నారు. కళాశాల స్థాపించిన నాటి నుండి విద్యనభ్యసించిన ప్రతి ఒక్కరూ ఆదివారం జరిగే సమ్మేళనానికి హాజరుకావాలని వారు కోరారు. సమావేశంలో పూర్వ విద్యార్థి సంఘం నాయకులు పిన్నమనేని గాంధీ, కలపాల పద్మేశ్వరరావు, దావులూరి రాజేంద్రప్రసాద్, నూకవరపు వెంకట్రావు తదితరులున్నారు.

# నృత్య కళాభారతి 26వ వార్షిక సంబరాలు

**గుంటూరు కల్చరల్,జనవరి 3,ప్రభాతవార్త :** స్థానిక శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరం వేదికగా నృత్య కళాభారతి అధ్యక్షుడు నాట్య విశారద ఎన్.బాలు,నాట్యాచారిణి నవ్యశ్రీ దంపతుల ఆధ్వర్యంలో జనవరి 5 సంస్థ వార్షికోత్సవాల సందర్భంగా శ్రీనవదుర్గాన్వితం,మహిషా మర్దనం అనే ఒక ప్రత్యేకాంశంతో నృత్య ప్రదర్శన ఉంటుందని నాట్యాచార్య ఎన్.బాలు తెలిపారు.ఈ సందర్భంగా నాట్యాచారిణి నవ్యశ్రీ మాట్లాడుతూ 85మంది విద్యార్థినుచే ప్రత్యేకాంశంతో పాటు కూచిపూడి నృత్యప్రదర్శన జరుగుతాయని,కళాకారులు ,కళాభి మానులు విశేషంగా పాల్గొని కళాకారులను అభినందించాలి,అనేక మంది పుర ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

# కూటమి నేతలు ఇబ్బంది పెట్టలేదు

## -ఎమ్మెల్యే యరపతినేనికి కృతజ్ఞతలు తెలిపిన ఉప్పు బ్రహ్మం

**గురజాల, జనవరి 3 ప్రభాతవార్తః** పట్టణానికి చెందిన ఉప్పు బ్రహ్మం పట్టణంలో తోపుడు బండిపై వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నాడు. అయితే తన బండి వెనుక ఉన్న దుకాణం యజమాని తన వద్ద రూ. 10 వేలు అద్దె వసూలు చేశాడంటూ బ్రహ్మం శుక్రవారం సోషల్‌మీడియాలో వీడియో పోస్టు చేశాడు. స్పందించిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అరగంటలోనే సమస్యను పరిష్కరించి దుకాణం యజమాని తీసుకున్న రూ. 10 వేలను ఇప్పించారు. దీనిపై బ్రహ్మం మాట్లాడుతూ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే యరపతినేనికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు రుణపడి ఉంటానన్నారు. తనను కూటమి నేతలు ఇబ్బంది పెట్టలేదని, కొన్ని ఛానల్స్‌లో తనను కూటమి నేతలు ఇబ్బంది పెట్టారంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**చిలకలూరిపేట,జనవరి3,ప్రభాతవార్త:** చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు పట్టణంలో రాజకీయపార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సేవాసంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో కస్తూరిబాయి రోడ్‌లో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కోట పవన్‌కుమార్ గాంధి, ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షుడు పోట్రు పూర్ణచంద్రరావు, ఉప్పాల బాస్కరరావు, పల్నాడు జిల్లా కార్యదర్శి కస్తూరి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, ఆదిమూలం గురుస్వామి, పొత్తూరి బ్రహ్మానందం, పులుగుజ్జ మహేష్, గట్టా హేమ, గోరంట్ల పిచ్చయ్య





తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో :** సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కస్తూరిబాయి రోడ్‌లో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు బి శ్రీనునాయక్, వెంకటేశ్వర్లు ఏసురాజు, సాతులూరి రవి, సాపా ఆదినారాయణ, తుర్లపాటి వెంకట నగేష్, కె నాగేశ్వరరావు, పి చిన్నా,పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి కార్యాలయంలో :** భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి పట్టణ అధ్యక్షుడు కుప్పం కళ్యాణ దుర్గారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అన్నపురెడ్డి లక్ష్మణ్, గుమ్మా బాలకృష్ణ, పోతవరం సుభాని, జోలాపరం రాయుడు తదితరులు పాల్గొన్నారు.



**గార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో :** జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (గార్డ్స్) సంస్థ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఓల్గా అనువాదం చేసి జనవిజ్ఞానవేదిక ప్రచురించిన నేను సావిత్రిబాయి అనే పుస్తకాన్ని ఆవిష్కరించి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దాసరి చిట్టిబాబు, కంచర్ల శ్రీనివాసరావు, గోరంట్ల నారాయణ, గేరా యాకోబు, పి బుల్లిబాబు, ఎన్ దానయ్య, వి చంద్రం, బాలల సాహితీవేత్త దార్ల బుజ్జిబాబు, బత్తుల విక్రం పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

**రెంటచింతల, జనవరి 3 ప్రభాతవార్త:** బాల్యవివాహాలను నివారించడం సమాజంలోని ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఐసీడీఎస్ రెంటచింతల సెక్టార్-2 సూపర్‌వైజర్ నాగమణి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తుమ్మకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



నిర్వహించిన కార్యక్రమంలో కిశోర వికాసం - బాల్య వివాహాల నిర్మూలనపై ఆమె విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, దుష్పరిణామాలను, రక్తహీనతను అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థినులకు వివరించారు. సాంఘిక దురాచారమైన బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకం కలిగించడమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందన్నారు. ఈ సాంఘిక దురాచారం రూపుమాపేందుకు సమాజంలో ప్రతిఒక్కరూ భాగస్వాములై బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేద్దామని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైద్యులు సుమన్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**గురజాల, జనవరి 3 ప్రభాతవార్తః** పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో శుక్రవారం వైసీపీ మండల కన్వీనర్ సిద్ధారపు గాంధీ ఆధ్వర్యాన సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ మాట్లాడుతూ మహిళలకు విద్య ఎంతో



అవసరమని, విద్యతోనే మహిళా సాధికారిత సాధ్యమవుతుందని పూలే బడుగు, బలహీన వర్గాల మహిళలకు విద్యను అందించారన్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని స్త్రీలకు విద్యనందించిన సావిత్రిబాయి పూలే అందరికీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, జక్కా సత్యం, జంజం తిరుపతిరావు, సన్నెబోయిన శ్రీను, పల్లెగుంత శ్రీను, వంకాయల అంజి, పోలా సతీష్, గడిపూడి శ్రీనివాసరావు, రవికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రికెట్ ఛాంపియన్‌షిప్ విజేత విజ్ఞాన్స్ వర్సిటీ

**పొన్నూరు, జనవరి 3,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో 18వ ఎడిషన్ మహోత్సవ్-2025లో భాగంగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి క్రికెట్ చాంపియన్‌షిప్ విజేతగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ నిలిచింది. వడ్లమూడి



విజ్ఞాన్స్ యూనివర్సిటీ గ్రౌండ్‌లో జరిగిన ఫైనల్ మా ్యచ్‌లో నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలపై విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు 25పరుగుల తేడాతో గెలిచి చాంపియన్స్‌గా నిలిచారన్నారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు నిర్ణీత 14 ఓవర్లలో 5వికెట్లు కోల్పోయి 99పరుగులు చేసింది. జట్టులో కెప్టెన్ తరుణ్ మల్ల మూడు ఫోర్లతో 31పరుగులు, అఫ్రీద్‌ఖాన్ రెండు ఫోర్లు, ఒక సిక్స్‌తో 22పరుగులు, అభిషేక్ 18పరుగులు, మాటిన్ 14పరుగులు చేశారు. నరసరావుపేట కళాశాల బౌలర్ మనోహర్‌కు మూడు వికెట్లు లభించాయి. అనంతరం 100పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల జట్టు నిర్ణీత 14ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 74పరుగులు మాత్రమే చేసి 25పరుగుల తేడాతో ఓటమి చెందింది. నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల బ్యాట్స్‌మెన్‌లలో కెప్టెన్ అమర్ట్స్ 15, జయంత్ 14, ఫారుఖ్‌ఖాన్ 2, జశ్వంత్ 12పరుగులు చేశారు. మూడోస్థానంకు జరిగిన పోటీలలో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలపై ఎన్‌ఆర్‌ఐ ఇంజనీరింగ్ కళాశాల 16పరుగుల తేడాతో గెలుపొందింది. విజేతలుగా నిలిచిన జట్లకు ప్రశంసాపత్రాలు, మెడల్స్‌తోపాటు విన్నర్‌కు రూ.50వేలు, రన్నర్‌కు రూ.30వేలు, మూడోస్థానంకు రూ.20వేలు, నాలుగో స్థానానికి రూ.10వేలు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వీసి పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, ఫిజికల్ డిపార్టుమెంట్ డైరెక్టర్, కోచ్‌లు, మెంటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చేతి వృత్తుల నైపుణ్య శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళరమేష్‌బాబు



**పొన్నూరు, జనవరి 3,ప్రభాతవార్త:** చేతి వృత్తుల వారికి మెరుగైన, ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చేందుకు మెప్మా విభాగం శ్రీకారం చుట్టిందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు సూచించారు. పట్టణ ప్రాంతంలో చిన్న చిన్న చేతివృత్తుల వారు అయిన ప్లంబర్, ఎలక్ట్రీషియన్, కార్పెంటర్, టీవి మెకానిక్, ఏసి మెకానిక్,గీజర్ మెకానిక్ బ్యూటీషన్ల వారికి నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందన్నారు. శిక్షణ పొందాలనుకునేవారు ఈ నెల 5 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.పూర్తి వివరాలకు పురపాలక సంఘ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. నమోదు చేసుకొనే దరఖాస్తుదారులు ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, ఫాన్‌కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటో జతచేయాలన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**నాదెండ్ల,జనవరి3,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు యూటిఎఫ్ సహకారంతో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం10వ తరగతి విద్యార్దులు 50మందికి స్టడీ మెటీరియల్ అందచేశారు. ఈ కార్యక్రమంలో చాగంటి అమరమ్మ, జగన్నాధమ్మ, శ్రీధం బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వైకాపా పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యమైంది : కొమ్మాలపాటి శ్రీధర్

**నరసరావుపేట, జనవరి 3 ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తును గత పాలన అంధకారం చేసిందన్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయన్నారు. విద్యా విధానంలో తల, తోక లేని నిర్ణయాలు తీసుకున్నారన్నారు. విద్యావ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందన్నారు. విద్యావ్యవస్థ సంస్కర్తగా మాజీ సిఎం చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు.



# ఏటిఎంలో చోరీకి ప్రయత్నం

**నకరికల్లు, జనవరి 3 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నకరికల్లులో బ్రిడ్జి క్రింద ఉన్న ఏటిఎంను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. శుక్రవారం తెల్లవారుజామున ఈ సంఘటన జరిగినట్లు స్థానికులు చెప్తున్నారు. డబ్బులు చోరీ చేసే ప్రయత్నం దృశ్యాలు సి.సి.కెమేరాలలో నమోదైనట్లు చెప్తున్నారు. ఏటిఎం స్క్రీన్‌ను, కీ బోర్డును, కార్డు రైడర్‌లను ధ్వంసం చేసి వెళ్ళినట్లు తెలిపారు. అయితే ఎటువంటి నగదు చోరీకి గురి కాలేదని ఫ్రాంచేజ్ మేనేజర్ నాగపవన్‌కుమార్ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి

**నరసరావుపేట టౌన్, జనవరి 3 ప్రభాతవార్త :** బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణంలో నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు గంగుల పెద్దిరెడ్డి లు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. వితంతు పునర్ వివాహం, బాల్య వివాహాలపై అవగాహన, మూఢ నమ్మకాల నిర్మూలన అంశాలపై ఆమె ఎంతో పోరాటం చేశారని గుర్తు చేశారు. అదే విధంగా మున్సిపల్ పాఠశాల బాలికలకు నోట్ పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు విశ్వేశ్వరరావు, బాలాజీ, కోటపాటి ప్రసాద్, సంజీవరావు, మల్లికార్జునరావు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**సావిత్రిబాయికి నివాళులర్పించిన ఎమ్మెల్యే అరవింద్‌బాబు...**

సావిత్రిబాయికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు స్థానిక పార్టీ కార్యాలయంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్‌ప్రసాద్, బిసి నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు పాల్గొన్నారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. చదువుల తల్లిగా మహిళా విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తెలియజేశారు.

# ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల క్రికెట్ జట్టు ప్రతిభ

**రొంపిచర్ల, జనవరి 3 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల క్రికెట్ జట్టు ఈతరం స్పోర్ట్స్ లీగ్ 2024 ఫైనల్ మ్యాచ్‌కి అర్హత సాధించింది. జిల్లాలోని కైట్ కళాశాల మైదానంలో నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్‌లో చీరాల సెయింట్‌ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల జట్టుతో పోటీ పడింది. రన్నరప్‌గా ఏఎంరెడ్డి విద్యార్థుల జట్టు నిలిచింది. అద్భుతమైన ప్రదర్శనతో తమ విద్యార్థులు ఫైనల్స్‌కు



చేరారని కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి తెలిపారు. భవిష్యత్తులో తమ జట్టు మంచి విజయాలను సాధిస్తుందన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని విద్యార్థులను కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.మల్లికార్జున, డాక్టర్ కె.కృష్ణారెడ్డి, కిషోర్‌రెడ్డి, పీడి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివి పాఠశాలలో బాలికల హక్కులపై అవగాహన

**రొంపిచర్ల, జనవరి 3 ప్రభాతవార్త :** మండలంలోని సంతగుడిపాడు గ్రామంలో



కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం బాలికల హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అధికారులు బి.కృష్ణారెడ్డి, కె.శైలజా, హ్యూమన్ ట్రాఫీకింగ్ అధికారులు కోటేశ్వరరావు, మంగమ్మ పాల్గొని మాట్లాడారు. కిశోరి వికాసం, చిన్నారుల ట్రాఫీకింగ్ పై మాట్లాడుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేసుకోరాదన్నారు. అలా చేయడం చట్టరీత్యా నేరమన్నారు. బాలికల విద్యపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే తెలియని వ్యక్తుల మాటల నమ్మి మోసపోవద్దని, ఆకర్షణలకు గురి కావద్దని, తల్లిదండ్రుల ఆకాంక్షలను, ఆశయాలను సాధించాలని సూచించారు.

# సావిత్రిబాయి పూలే జీవితచరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి : డాక్టర్ కత్తి పద్మారావు

**పొన్నూరు, జనవరి 3,ప్రభాతవార్త:** సావిత్రీబాయిపూలే జీవిత చరిత్రను ఆరవ తరగతి నుండి ఎంఏ వరకు పాఠ్యాంశంగా చేర్చాలని డాక్టర్ కత్తి పద్మారావు డిమాండ్ చేశారు. సావిత్రీబాయిపూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని ముప్పై యేళ్ళుగా పోరాడుతున్నామన్నారు. ఇప్పటికి తెలంగాణా ప్రభుత్వం తీర్మాణం చేయడం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ తీర్మానాన్ని చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ప్రతి పాఠశాలలో, మరీ ముఖ్యంగా బాలికల పాఠశాలల్లో, హాస్టళ్ళలో సావిత్రీబాయి పూలే చిత్రపటాలు, విగ్రహాలు ఆవిష్కరించాలన్నారు.సావిత్రిబాయి పూలే భారతదేశంలో స్త్రీ విద్యా విప్లవాన్ని ప్రారంభించిన సాంస్కృతి యోధురాలు అని చెప్పారు. ఆమె మహోజ్వలమైన చరిత్ర భారతదేశంలో స్త్రీల సీధికారతకు బాటలు వేసిందని కొనియాడారు. నేడు స్త్రీలు విద్యల సామాజిక సాంస్కృతిక సాంకేతిక రంగాల్లో అద్వితీయ పాత్ర వహించడానికి పునాది వేసిందన్నారు. నేటి స్త్రీలకు సావిత్రిబాయిపూలే జీవితం ఆదర్శం కావాలన్నారు. నిరంతర అధ్యయనం, బోధన, వ్యక్తిత్వ నిర్మాణం, సేవాగుణం, నైతికశక్తి ఆమె నుండి ఇప్పుడున్న ఉపాధ్యాయులు కూడా దర్శంగా తీసుకోవాలన్నారు. కత్తి స్వర్ణకుమారి మాట్లాడుతూ భారతదేశంలో మొదటిగా స్త్రీ విద్య పాఠశాలను నిర్మించింది సావిత్రిబాయిపూలే అని చెప్పారు. తొలుత సావిత్రీబాయి పూలే విగ్రామానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాతా రమాబాయి అవార్డు గ్రహీత కత్తి స్వర్ణకుమారి, దాసరి శ్యామల, కట్టా సృజన, గేరా ప్రసన్న, రాణి, శాంతి, హేమ, మాధవ్, అక్కిదాసు జాషువా తదితరులు పాల్గొన్నారు.



## వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ల జయమ్మ

**చిలకలూరిపేట,జనవరి3,ప్రభాతవార్త:** వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం రాత్రి చిలకలూరిపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యురావు, ఒయాసిస్ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్



కందిమళ్ల జయమ్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఒయాసిస్ సంస్థ ప్రధాన కార్యదర్శి కరణం విజయలక్ష్మీ, కళాసదస్సు అధ్యక్షులు కందిమళ్ల నారాయణమూర్తి, వార్త స్టాఫ్ రిపోర్టర్, చిలకలూరిపేట ఆర్‌సి సెంటర్ ఇన్‌చార్జి దండా గోపి, ఒయాసిస్ సభ్యులు డాక్టర్ ప్రత్తిపాటి ప్రఫుల్లాదేవి, నాగబైరు సుబ్బాయమ్మ, దండా విజయశ్రీ, చెరుకుపల్లి నిర్మల, ఒయాసిస్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జయమ్మ మాట్లాడుతూ వార్త దినపత్రిక యాజామాన్యానికి, ఆ పత్రికలో పనిచేస్తున్న విలేఖరుల బృందానికి, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.

## హైందవ శంఖారావం కార్యక్రమానికి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌కు ఆహ్వానం

**చిలకలూరిపేట, జనవరి3, ప్రభాతవార్త:** విజయవాడలో ఈనెల 5వతేది ఆదివారం జరగనున్న హైందవ శంఖారావం బహిరంగ సభలో పాల్గొనవలసినదిగా కోరుతూ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌కు హైందవ శంఖారావం నాయకులు ఆహ్వానాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ అధ్యక్షురాలు కృష్ణవేణి, ఖండ ప్రముఖ్ వెల్లంపల్లి



రాము, ఖండ సహప్రముఖ్ సీతారామాంజనేయులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పోలూరి శ్యామ్ మోహనరావు, గోగినేని నాగేశ్వరరావు, తోట బ్రహ్మస్వాములు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు భారతరత్న ఇచ్చి గౌరవించాలి

### ఇండియా కూటమి ప్రజా సంఘాల నాయకులు

**చిలకలూరిపేట,జనవరి3,ప్రభాతవార్త:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇచ్చి గౌరవించాలని శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఇండియా కూటమి



ప్రజా సంఘాల సమావేశంలో నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా పలు ప్రజాసంఘాల, రాజకీయ పార్టీల నాయకులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి, అదే విధంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెసేతర పక్షాల పాలనలో దిగజారిపోయిన ఆర్థిక పరిస్థితి నుండి దేశాన్ని కాపాడుకోవడం కోసం, చితికిపోయిన ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం కోసం నాటి ప్రధాని పివి నరసింహరావు, ప్రముఖ ఆర్థికవేత్త అయిన మన్మోహన్‌సింగ్‌ను ఆర్థికశాఖ మంత్రిగా నియమించి పలు విప్లవాత్మక సంస్కర ణలతో దేశ ఆర్థిక రంగాన్ని పరుగులు పెట్టించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఐ నాయకులు మారుతీ వరప్రసాద్, సిపియం నాయకులు వై రాధాకృష్ణ, లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర నాయకుడు మాదాసు భానుప్రసాద్, విసికె పార్టీ జిల్లా కార్యదర్శి వంజా ముత్తయ్య, జనక్రాంతి పార్టీ నాయకుడు షేక్ గౌస్, షేక్ అల్లాభక్షు, ఎమ్మార్పిఎస్ నాయకులు అడపా మోహన్‌రావు తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక క్యాలెండరు ఆవిష్కరణ

**అమరావతి, జనవరి 3 ప్రభాతవార్త :** "వార్త" తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను శుక్రవారం శ్రీ అమరేశ్వరస్వామి దేవాలయంలో ఈవో సునీల్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్తలను నిర్భయంగా రాస్తూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళే పరిష్కారానికి కృషి



చేస్తున్న వార్త యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయులకు శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో రిపోర్టర్ రాజు, ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీల్లో ఆంధ్ర రాష్ట్రం జట్టుకు ఎంపికైన నేహా

**పెదకూరపాడు, జనవరి 3 ప్రభాతవార్త :** ఇటీవలే విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన సీనియర్ వాలీబాల్ పోటీల్లో జిఆర్‌సిఆర్‌కె శ్రీ చైతన్యస్కూల్ విద్యార్థిని సాధినేని నేహా ఆంధ్ర రాష్ట్రం జట్టుకు ఎంపికయ్యారు. రాజస్థాన్‌లో ఈ నెల 7,8,9,10 తేదీలలో జరుగుతున్న జాతీయస్థాయి పోటీల్లో నేహా పాల్గొననున్నారు. జాతీయస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి పెదకూరపాడుకు మంచి పేరు తీసుకురావాలని స్కూల్ డైరెక్టర్ రాము, కవిత లు విద్యార్థిని నేహాను అభినందించారు.



## హైంద శంఖారావానికి వేలాదిగా తరలిరావాలి


**అమరావతి, జనవరి 3 ప్రభాతవార్త :** స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిరంలో నిర్వహించిన సమావేశంలో అమరావతి హైందవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దేవాలయాలను ప్రభుత్వ కబంధహస్తాల నుండి విడిపించుకు



నేందుకు విశ్వహిందూ పరిషత్ తలపెట్టినటువంటి హైందవ శంఖారావ సభను జయప్రదం చేయాలన్నారు. ప్రతి ఒక్క హిందూ సోదరుడు ఇందుకోసం కృషి చేయాలని, ముక్తకంఠంతో నినదించారు. జనవరి 5న జరిగే సమావేశానికి అందరూ మండల వ్యాప్తంగా వేలాదిగా తరలి వెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పులిపాటి వెంకట పవన్‌కుమార్, కోలా వెంకటేశ్వరరావు, కౌశిక ప్రసాద్, కోలా మల్లికార్జునరావు, వారణాసి వెంకటేశ్వరశర్మ, భువనగిరి సాయిబాబు, శంకరమంచి శ్రీనివాస్, బాలనాగు కృష్ణప్రసాద్, పారేపల్లి రాధాకృష్ణ, పసుపులేటి రామనాథ్, కోలా రమణ, వాకా వెంకటేశ్వర్లు, మానూరు రమేష్, అప్పికట్ల శ్రీనివాసరావు, బెల్లపు సుబ్బారావు, రాయి సత్యనారాయణ, అలా వీరబాబు, పలువురు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సావిత్రిబాయికు ఘన నివాళులు

**అమరావతి, జనవరి 3 ప్రభాతవార్త :** ప్రముఖ సంఘసంస్కర్త, విద్యా సమాజంలో జీవితాన్ని త్యాగం చేసిన ధీర వనిత సావిత్రిబాయి జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి



పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆడది అబల కాదు సబల అని సావిత్రిబాయి పూలే నిరూపించారని తెలియజేశారు.

## సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన కాపు తెదేపా నాయకులు

**కారంపూడి, జనవరి 3 ప్రభాతవార్త:** కారంపూడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సీఐ శ్రీనివాసరావును తెదేపా కాపు నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొమ్మిన శేషగిరిరావు, జక్కా నరసింహారావు, గణిత అమరయ్య, కాపు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## తెదేపా నేతలపై నిందలు వేయడం సరికాదు : తెదేపా నాయకులు

**కారంపూడి, జనవరి 3 ప్రభాతవార్త:** తెదేపా నేతలపై నిందలు వేయడం సరికాదని తెదేపా నాయకులు పంగులూరి అంజయ్య, గోళ్ల సురేష్‌యాదవ్‌లు అన్నారు. శుక్రవారం కారంపూడిలోని తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వైకాపా మహిళా కన్వీనర్ మేకపోతు వెంకటరమణ చినకొదమగుండ్లలో నాగులేరు వాగుకు చెందిన ఎకరా భూమిని ఆక్రమించి బంతితోట సాగు చేసుకుంటూ పంచాయతీకి సంబంధించిన బోరును వాడుకుంటూ ఇటీవల పంచాయతీబోరు చెడిపోవడంతో నీరు లేకపోవడంతో ఆమె అర్థరాత్రి తోటను ధ్వంసం చేసుకుని తెదేపా నేతలపై నిందలు మోపడం సరికాదన్నారు. వైకాపా మహిళా



కన్వీనరు అయినప్పటికీ కూటమి ప్రభుత్వంలో కూడా వారి కుటుంబంలో డ్వాక్రా యానిమేటర్‌గా పనిచేస్తున్నారు. ప్రభుత్వం మారినా వారినే కొనసాగిస్తున్నామంటే అది తెదేపా కూటమి ప్రభుత్వం గొప్పతనమన్నారు. గత వైకాపా హయాంలో వైకాపాకు చెందినవారే పనిచేసేవారు. కూటమి ప్రభుత్వంలో వైకాపా వారు కూడా ఇప్పటికీ పనిచేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేర్పిన నీతి అని కొనియాడారు. మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుంటే ఓర్వలేక వైకాపా నేతలు కావాలని తెదేపా నేతలపై అసత్య ప్రచారాలు మొదలుపెట్టారని వారు అన్నారు. ఇప్పటికైనా వైకాపా నేతలు అసత్య ప్రచారాలు మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ నాగులునాయక్, తెదేపా నాయకులు నాగారపు రాముడు, తుపాకుల రత్తయ్య, తెదేపా దళిత నాయకులు కాల్వ పేరయ్య, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జూలకంటికి శుభాకాంక్షలు తెలిపిన సీపీఐ నేతలు

**కారంపూడి, జనవరి 3 ప్రభాతవార్త:** మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డిని సీపీఐ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మేకపోతు



శ్రీనివాసరెడ్డి, కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా, మండల సహాయ కార్యదర్శి కూరాకుల వెంకటశివయ్య, మేకపోతు చిన్న కోటిరెడ్డి, కారంపూడి పట్టణ కార్యదర్శి సూరె హనుమంతరావు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య పల్నాడు జిల్లా కార్యదర్శి ఏకే నాగమణి, ఒప్పిచర్ల సీపీఐ శాఖ కార్యదర్శి ఇందూరు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## మిరపలో తెగుళ్ల నివారణపై విస్తృత ప్రచారం

### - మాచర్ల ఉద్యాన అధికారి ఎన్.సురేష్

**మాచర్ల, జనవరి 3 ప్రభాతవార్త:** మిరపలో నల్లతామర పురుగు, తెగుళ్ల సమగ్ర నివారణపై విస్తృత ప్రచారం చేపట్టినట్లు మాచర్ల ఉద్యాన అధికారి ఎన్.సురేష్ అన్నారు. మాచర్ల మండలం రాయవరం, తాళ్లపల్లి గ్రామాల్లోని మిరప పొలాలను పరిశీలించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిరపలో వచ్చిన తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. ఎకరాకు



200 కేజీల వేపపిండి భూమిలో వేయాలని తెలిపారు. దీనివల్ల తామరపురుగును నియంత్రించవచ్చన్నారు. అవసరమైన పురుగు మందులు పిచికారీ చేయాలన్నారు. బొబ్బర తెగులు ఆశించిన పొలాల్లో నివారణ కోసం తెగులు ఆశించిన మొక్కలను ప్రారంభ దశలోనే పీకి కాల్చివేయాలన్నారు. వైరస్ వ్యాపింపజేసే తెల్లదోమను నివారించాలని తెలిపారు. అంతేకాకుండా గట్ల మీద కలుపు లేకుండా చూసుకోవాలని తెలిపారు. కాయకుళ్లు, కొమ్మకుళ్లు నివారణకు కాప్టాన్, టెబుకొనజోల్ మందులను పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌ఏలు శివబాయి, కరుణానాయక్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నేటి విద్య రేపటి భవితకు ప్రయోజనకరంగా ఉండాలి

**తెనాలి, జనవరి 3 (ప్రభాతవార్త) :** నేటి విద్య రేపటి భవితకు ప్రయోజనకరంగా ఉండాలన్న లక్ష్యంతో బట్టీ పట్టే విధానం



కాకుండా విద్యార్థులలో సృజనాత్మకతకు మెరుగులుదిద్దుతు దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా వారిలో పరివర్తనకు బాటలు వేసున్నామని, నెహ్రూనికేతన్ ఎమ్‌డి మురళీకాంత్ దాసరి పేర్కొన్నారు. స్థానిక నెహ్రూనికేతన్‌లో శుక్రవారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు సృజనాత్మకంగా రూపొందించిన వివిధ పాఠ్యాంశాల ప్రయోగ పరికరాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తాము రూపొందించిన అంశాలను వారి తల్లిదండ్రులకు విశ్లేషించడం గమనార్హం. ఈ సందర్భంగా స్కూల్ ఎమ్‌డి మురళీకాంత్ మాట్లాడుతూ నేటి విద్యార్థుల ప్రతిభకు మార్కులు మాత్రమే కొలమానం కాదని, విద్య వారి భవిష్యత్ జీవితానికి అన్ని విధాలుగా తోడ్పడాలన్న లక్ష్యంతో సృజనాత్మకమైన విద్యా విధాన్ని కొనసాగిస్తామని అన్నారు. విద్యార్థులు అలవర్చుకునే కమ్యూనికేషన్ స్కిల్స్ వారి భవిష్యత్ వికాసానికి దోహదం కాగలవన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సావిత్రీబాయ్ పూలే ఆశయాలను సాధించడమే ఆమెకు ఘన నివాళి

### -ప్రధానోపాధ్యాయుని షేక్ మౌలాబి

**తెనాలి, జనవరి 3 (ప్రభాతవార్త) :** మహిళా విద్యా వికాసం కోసం పాటుపడిన సావిత్రిబాయ్ పూలే జయంతిని పురస్కరించుకుని, మున్సిపల్



బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు విద్యార్థుల కోలాహలం నడుమ ఘనంగా నిర్వహించారు. స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సావిత్రిబాయ్ పూలే జయంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి స్కూల్ ప్రధానోపాధ్యాయని షేక్ మౌలాభి మాట్లాడుతూ నాటి సమాజంలో ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని మహిళల విద్యా వికాసానికి సాహసోపేతంగా ముందడుగు వేసిన తొలి ఆదర్శ ఉపాధ్యాయని సావిత్రిబాయి పూలే అన్నారు. ఆమె విద్యా సేవలను స్మరించుకోవడం మంటే ఆమె ఆలోచనను ముందుకు తీసుకు వెళ్ళడమే అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దటమే కాకుండా, ఇటీవల జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అసోసియేషన్ గేమ్స్ నందు ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో స్థానం సంపాదించేలా 33మంది విద్యార్థులను తీర్చిదిద్దిన స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రసాదకుమారిని దుశ్శాలువ పుష్పమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్, సభ్యులు చుక్కా భానుప్రసాద్, ఎన్ఆర్‌కె శర్మలు పర్యవేక్షించగా, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి: సీఐ ప్రభాకరరావు

**మాచర్ల, జనవరి 3 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణ ప్రధాన సెంటర్లలో ఉన్న వ్యాపారస్థులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పట్టణ సీఐ పచ్చిపాల ప్రభాకరరావు అన్నారు. పట్టణంలోని ప్రధాన సెంటర్లలో ఉన్న వ్యాపారస్తులను ఆయన స్వయంగా కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి



అల్లర్లు, గొడవలు, చోరీలు జరిగిన వెంటనే పసిగట్టేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. మాచర్ల పట్టణ ప్రధాన సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని సీఐ కోరారు. దీనిపై వ్యాపారస్థులు సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణ ఎస్సై సంధ్యారాణి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## టౌన్ పోలీసులపై ఆరోపణలు అవాస్తవం: సీఐ

**మాచర్ల, జనవరి 3 ప్రభాతవార్త:** పట్టణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని పోలీసులపై కంభంపాటి ప్రేమ్‌కుమార్ చేసిన ఆరోపణలు అవాస్తవమని సీఐ ప్రభాకరరావు అన్నారు. ప్రేమ్‌కుమార్ తన సోదరుడు, తల్లిపై ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు. మద్యం మత్తులో స్టేషన్లో ఉన్న సెంట్రీ విధులకు ఆటంకం కలిగించి, పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించిన ప్రేమ్‌కుమార్‌పై కూడా కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.



## దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా మలేరియా అధికారి టిఎమ్.సుబ్బరాయణం

**తెనాలి, జనవరి 3 (ప్రభాతవార్త) :** దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నివాస పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చేసుకోవడం ద్వారా దోమల ఉత్పత్తిని నివారించవచ్చని జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం క్షేత్రస్థాయి పరిశీలనలో ప్రజలకు వివరించారు. స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఉప ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఇ.అన్నపూర్ణ జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. చినరావూరులో ఫ్రైడే డ్రై కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం నందులపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పట్టణంలోని ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య కార్యకర్తలకు వార్డు హెల్త్ సెక్రటరీలకు ల్యాబ్ టెక్నీషియన్లకు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఇ.అన్నపూర్ణ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు, మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలు, ఎన్‌సిడిసిడి గురించి వివరించారు. వైద్య సహాయం కోసం పట్టణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో, లభించే ఉచిత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకునేల చూడాలన్నారు. జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం మాట్లాడుతూ నీటి నిల్వలు లేకుండా చూసుకొనట ద్వారా దోమలు అభివృద్ధి కాకుండా ఉంటాయని తద్వారా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా డెంగూ , చికెన్ గునియా, బోధకాలు మెదడువాపు వ్యాధి వంటి లక్షణాలు ప్రబలకుండా ఉంటాయని తెలియజేశారు. ప్రజలకు దోమతెరల యొక్క ప్రాముఖ్యతను వివరించాలని, 2030నాటికి మలేరియా రహిత భారతదేశం రూపొందాలనే లక్ష్యంగా ముందుకు వెళ్ళాలన్నారు. అనంతరం ఆరోగ్య కార్యకర్తలకు ల్యాబ్ టెక్నీషియన్లకు 2025సంవత్సరానికి మలేరియా రికార్డ్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రాదమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు దేవరపల్లి సుభాష్ రమాదేవి, కిషోర్, మౌనిక కుమార్, మహిత, హన్స్నిక్, హరణి, సహాయ మలేరియా అధికారులు ధరావత్‌రాజునాయక్, చిరసాని ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సబ్ యూనిట్ అధికారులు శ్రీకంఠ ఉమాకాంత్, వంగల పున్నారెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, దాసరి మల్లేశ్వరరావు, బండారు మల్లేశ్వరరావు, దీపాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మండలాల కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షుల నియామకాలు పూర్తి

### -నియోజకవర్గ ఇన్‌ఛార్జి రామచంద్రారెడ్డి

**మాచర్ల, జనవరి 3 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు మాచర్ల నియోజకవర్గంలోని మండలాల అధ్యక్ష, ఉపాధ్యక్షుల నియామకం పూర్తి చేసినట్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డా॥ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన ఎంపికైన వారి పేర్లను ప్రకటించారు. మాచర్ల పట్టణ అధ్యక్షులుగా కొమ్ము కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా షేక్ నాజర్‌వలి, మాచరన్ల మండల అధ్యక్షులుగా గాదె పుల్లారెడ్డి,



ఉపాధ్యక్షులుగా ముత్యాల బ్రహ్మయ్య, వెల్దుర్తి మండల అధ్యక్షులుగా వంగపాటి నాగరాజు, ఉపాధ్యక్షులుగా గాలం పెద్ద అంజయ్య, దుర్గి మండల అధ్యక్షులుగా చిమటా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా వేంపాటి నారాయణరెడ్డి, కారంపూడి మండల అధ్యక్షులుగా సంకూరు రాజారావు, ఉపాధ్యక్షులుగా మట్టుపల్లి కాశయ్య, రెంటచింతల మండల అధ్యక్షులఉగా దొడ్డ వెంకట శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా తిక్కా జయరాజులు నియమితులైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పట్టణ నాయకులు, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్‌కేబీఆర్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**మాచర్ల, జనవరి 3 ప్రభాతవార్త:** మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు పట్టణంలోని శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీకుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని, గొప్పతనాన్ని, స్త్రీవిద్యలో ఆమె పాత్ర వివరించారు. స్త్రీల కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయడంలో భర్తతోపాటు నడిచిన ఆమె ఔన్నత్యాన్ని కొనియాడారు. ప్లేగు వ్యాధి నిర్మూలనలో వారి కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సమన్వయ కమిటీ సభ్యులు విద్యార్థులకు స్నాక్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్, గుండల సైదులు యాదవ్, జిల్లా కన్వీనరు పఠాన్ జానీబాషా, ప్రధాన కార్యదర్శి గురజాల అప్పారావు, మహిళా కోఆర్డినేటర్ జ్యోతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### పివికె నాయుడు మార్కెట్ నిర్మాణంపై వ్యాపారుల సంఘ

## ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం

**గుంటూరు కార్పోరేషన్, జనవరి 3 ప్రభాతవార్త :** గుంటూరు నగరానికి ఐకాన్ సింబల్స్‌గా శంకర్ విలాస్ ఆర్‌ఓబి, పివికె నాయుడు మార్కెట్‌ల నిర్మాణం జరగనున్నదని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో పివికె నాయుడు మార్కెట్ నిరామ్ణంపై మార్కెట్ వ్యాపారుల సంఘ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో పివికె నాయుడు మార్కెట్ సుమారు రూ.152 కోట్లతో 8 అంతస్తులుగా నిర్మాణం చేయడానికి ప్రభుత్వ అనుమతి అనంతరం టెండర్ ప్రక్రియ ముగిసిందన్నారు. అతి త్వరలో పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మార్కెట్ నూతన భవనంలో గ్రౌండ్, మొదటి అంతస్తుల్లో సుమారు 307 మందికి స్టాల్స్ కేటాయించవచ్చని, వ్యాపారస్తుల సంఘ ప్రతినిధులతో మార్కెట్ నిర్మాణ పనుల పర్యవేక్షణకు కమిటీని వేస్తామని తెలిపారు. వ్యాపారస్తులు ఏ విధమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిర్మాణ సమయంలో వారు వ్యాపారాలు చేసుకోవడానికి వీలుగా ప్రత్యామ్నాయ స్థల సేకరణ చేస్తున్నామన్నారు. వారి దృష్టిలో ఉన్న స్థలాలు కూడా తెలిపితే పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ అందరికీ అమోదయోగ్యంగా గుంటూరు నగరానికి మణిహారంగా పివికె నాయుడు మార్కెట్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఎన్నికలకు ముందు మార్కెట్‌లోని వ్యాపారులు మార్కెట్ నిర్మాణంపై



తమ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని నిర్మాణం చేయాలని తమ దృష్టికి తెచ్చారని, అందులో భాగంగా వ్యాపారస్తుల సంఘ ప్రతి నిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రస్తుతం వ్యాపారం చేస్తున్న ప్రతి ఒక్కరికీ నూతన భవనంలో పారదర్శకంగా షాప్ కేటాయింపు జరుగుతుందన్నారు. పనులు ప్రారంభించిన రెండేళ్ళలోపు పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, నిర్మాణ కాలంలో వ్యాపారాలు చేసుకోవడానికి ప్రత్యామ్నాయ స్థల సేకరణ జరుగుతుందని ఎమ్మెల్యే గల్లా మాధవి తెలియజేశారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, ఎస్.ఈ. నాగమల్లేశ్వరరావు, సిటిప్లానర్ రాంబాబు, ఈఈలు సుందర్‌రామిరెడ్డి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## సజావుగా బిపిఈడి,ఎంపిఈడి పరీక్షలు


**గుంటూరు,జనవరి 3,ప్రభాతవార్త :** వర్సిటీలో బిపిఈడి,ఎంపిఈడి మూడవ సెమిస్టర్ పరీక్షలు సజావుగా ప్రారంభమయ్యాయని పిజి అండ్ ప్రొఫెషనల్ కోర్సుల కోఆర్డినేటర్ ఆచార్య ఎం.సుబ్బారావు తెలిపారు.వరి స్టీలోని యోగా కేంద్రంలో జరుగుతున్న ఈ పరీక్షలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్ష రాస్తున్న విద్యార్థుల హాల్ టిక్కెట్లను పరిశీలించారు.పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను తనిఖీచేశారు.ముఖ్యంగా మంచినీటి సౌకర్యం,ఎలక్ట్రిసిటీ,ప్యాన్ సౌకర్యాలు సరిగా లేకపోవడం గుర్తించారు.వీటిని వెంటనే ఏర్పాటు చేయాలని చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర డి.సూర్యనారాయణకు అదేశాల జారీ చేశారు

**-హాల్ టిక్కెట్ లేకుండా పరీక్ష రాస్తున్న విద్యార్థులు గుర్తింపు**

ఏఎన్‌యులో ఇంజనీరింగ్ మూడో సెమిస్టర్ పరీక్షల్లో గురువారం కొందరు విద్యారు ్థలు హాల్ టిక్కెట్ లేకుండా పరీక్షకు హాజరుకావడం పరీక్షల కోఆర్డినేటర్ పరిశీలించారు.హాల్ టిక్కెట్ లేని విద్యార్థులను ఎగ్జామ్స్ సెంటర్‌నుంచి బయటకు పంపారు.సదరు విద్యార్థులు హాల్ టిక్కెట్లు తెచ్చుకున్న అనంతరం చీఫ్ సూపరింటెండెంట్ అనుమతితో పరీక్ష రాసేందుకు అనుమతి ఇచ్చినట్లు పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం.సుబ్బారావు తెలిపారు.

## స్కోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రిభాయిపూలే జయంతి

**గుంటూరు విద్య,జనవరి 3,ప్రభాతవార్త :** నంబూరు దగ్గర ఆలీ రఫాత్ కాలనీలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు స్కోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్కారావు అధ్యక్షతన జరిగాయి.సో ్కప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కొండలరావు మాట్లాడుతూ మహిళలకు మేలుకొలుపు స్త్రీ జాతులకు అక్షర గురువు,మహిళలకు తొలి పాఠశాల ఏర్పాటుచేసి దేశంలోనే మొట్టమొదటి పంతులమ్మగా నిలిచిన సంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలే అని కొనియాడారు.చదువు రాకపోయినా భర్త మహాత్మా జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో చదువు నేర్చుకొని అహోరాత్రులు చదివి మహిళలకు విద్యాబోధన చేసి దేశంలోనే దీన మహిళలకు తొలి బడి పెట్టి చదువు



నేర్పించిన సావిత్రిబాయి పూలే ధన్యురాలని పేర్కొన్నారు.ఏఎన్యూ ఉద్యోగి అక్కారావు మాట్లాడుతూ ఆరోజుల్లో మహిళలకు ఆమె విద్య నేర్పించి వెలుగు మార్గాన్ని చూపించారన్నారు.ఏఎన్యూ బ్యాంక్ ఉద్యోగి అశోక్,తపతి భార్యాభర్తల సహకారంతో పిల్లలకు బట్టలు,స్వీట్స్,పంచడం జరిగింది.కార్యక్రమంలో పాస్టర్ అబ్రహాం,స్వరూప పాల్, చారి అంజి,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

4-1Pg5.qxd:4-1Pg5.qxd 01/01/01 7:06 AM Page 1



# ఢిల్లీని కప్పేసిన దట్టమైన మంచు

## 202 విమాన సర్వీసులు విపరీత జాప్యం, 24రైళ్ల రాకపోకలపైనా ప్రభావం



**న్యూఢిల్లీ, జనవరి 3:** దట్టమైన మంచుప్రభావంతో ఢిల్లీ విమానాశ్రయానికి రావాల్సిన విమానాలు కొన్ని దారిమళ్లాయి. మరికొన్ని సర్వీసులను రద్దు చేయాల్సి వచ్చింది. ఉత్తరభారతం మొత్తం దట్టమైన మంచుదుప్పటితో సతమతం అవుతోంది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి రావాల్సిన సుమారు 202 విమానాలు విపరీత జాప్యంతో వచ్చాయి. మంచు ప్రభావంతో దశ్యవీక్షణ(విజిబిలిటీ) జీరోస్థాయికి పడిపోయింది. 24 గంటల డేటానుపరిశీలిస్తే ఢిల్లీ గరిష్ట ఉష్ణోగ్రతలు కేవలం 16 డిగ్రీల సెల్సియస్‌గా మాత్రమే ఉన్నాయి. సాధారణ సగటుకంటే కనిష్టంగా మూడు డిగ్రీలు తగ్గింది. కనిష్ట ఉష్ణోగ్రతలు 7.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఇదే మంచు ప్రభావం ఈనెల 8వ తేదీవరకూ ఉంటుందని వాతావరణ అధికారులు పేర్కొంటున్నారు. ఈనెల 6వ తేదీ స్వల్పమోతాదులో వర్షం కూడా కురిసే అవకాశం ఉంది. శుక్రవారం ఉదయం ఢిల్లీనగరంలో ఉష్ణోగ్రతలు 09.6డిగ్రీల సెల్సియస్‌గా ఉంది. వరుసగా ఐదోరోజు కూడా దట్టమైన మంచుతో ఢిల్లీ నగరం మునిగి ఉందని వాతావరణశాఖ నివేదికలు విడుదల చేసింది. ఉదయం ఎనిమిది గంటలకు ఢిల్లీలోని పాలమ్ విమానాశ్రయంలో దృశ్యవీక్షణ జీరోస్థాయికి పడిపోయింది. సఫ్దర్‌జంగ్ ఎయిర్‌పోర్టులో 50మీటర్ల మేర విజిబిలిటీ కనిపించింది. ఈ రెండు విమానాశ్రయాలు కూడా వాణిజ్య సర్వీసులు నడిపేందుకు వీలులేని విధంగా దట్టమైన మంచుతో కప్పబడినట్లు ఐఎండి వెల్లడించింది కేంద్ర కాలుష్య నియంత్రణశాఖ అంచనాల ప్రకారం వాయునాణ్యత సూచీ 309గా నమోదయింది. లోధీరోడ్డు స్టేషన్‌లో వాయునాణ్యత వెరీపూర్ కేటగిరీకి చేర్చారు. అనేక విమానసంస్థల సర్వీసులు స్పైస్‌జెట్, ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థల విమానాలు సర్వీసులకు తీవ్ర అంతరాయం కలిగింది. ఢిల్లీ విమానాశ్రయంలో సగటున విమానాల లాండింగ్ ఆరునిమిషాలు ఆలస్యం అవుతుంటే అనేక విమానసర్వీసులకు 47 నిమిషాలు కూడా ఆలస్యం అవుతోంది. స్పైస్‌జెట్ అమృత్‌సర్; గువాహతికి వెళ్లే అన్ని సర్వీసులు దెబ్బతిన్నాయి. ఇండిగో ఇప్పటికే ట్రావెల్ సూచన కూడా జారీచేసింది. ఢిల్లీ, అమృత్‌సర్, లక్నో,బెంగళూరు, గువాహతి రూట్లపై ప్రయాణీకులను అప్రమత్తంచేసింది. ఎయిర్‌లైన్స్ ఇప్పటికే అందరుప్రయాణీకులకు బయలుదేరేముందు విమాన షెడ్యూళ్లు చూసుకుని రావాలని సూచించింది. దశ్యవీక్షణ ఇలాగే ఉంటే విమాన సర్వీసులు రద్దుచేసే అవకాశం ఉందని, కేవలం విజిబిలిటీ వల్లనే ఈ సమస్య ఉత్పన్నం అవుతున్నదని అన్నారు. అలాగే ఢిల్లీకి వచ్చేపోయే రైళ్లు కూడా విపరీత జాప్యంతోనే నడుస్తున్నాయి. కొన్ని రూట్లలో వేళలను మార్చి నడుపుతున్నారు.

ఢిల్లీనుంచి వెళ్లే 24 రైళ్లు వాతావరణ ప్రభావంతోనే విపరీత జాప్యంతో నడుస్తున్నాయి. అయోధ్య ఎక్స్‌ప్రెస్, గోరఖ్ ధామ్ ఎక్స్‌ప్రెస్, బీహార్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్,శ్రమ్‌శక్తి ఎక్స్‌ప్రెస్‌లు కనీసం మూడు గంటల జాప్యంతో నడుస్తున్నాయి. ఢిల్లీ, లక్నో బెంగళూరు, అమృత్‌సర్, గువాహతిల్లో దట్టమైన మంచు ప్రభావంతోనే ఈసమస్యలు తలెత్తుతున్నట్లు ఐఎండి వెల్లడించింది. ఢిల్లీ, రాజస్థాన్‌లోని కోట, బుండి, సికర్, ఝుంఝును, చురు, శ్రీగంగా నగర్, టాంక్, పంజాబ్‌లోని అమృత్‌సర్, గురుదాస్‌పూర్, తరన్‌తరన్,కపుర్తలా, హర్యానాలోని కురుక్షేత్ర, అంబాలా, పంచ్‌కుల, యమునా నగర్‌లలో దట్టమైన మంచు నగరాలను కప్పేసింది. కనిష్ట ఉష్ణోగ్రతలు పదిడిగ్రీలకంటే తక్కువకు పడిపోయాయి. కనిష్టంగా 4.5 డిగ్రీలు ఉష్ణోగ్రతలు కూడా నమోద య్యాయి. ఇక గౌతమ్ బుధ్‌నగర్ యంత్రాంగం మంచు కారణంగానే ఎనిమిదో తేదీవరకూ అన్ని స్కూళ్లను బంద్ చేస్తున్నట్లు ప్రకటించింది.



# మెడికల్ సీట్లు ఖాళీగా ఉంచొద్దు

## కేంద్రానికి 'సుప్రీం' ఆదేశం

**న్యూఢిల్లీ, జనవరి 3:** మెడికల్ సీట్లకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వైద్యకళాశాలల్లో మెడికల్ సీట్లు ఖాళీగా ఉండటానికి వీల్లేదని పేర్కొంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలతో సహా ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీనిపై ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. వైద్య విద్యకు సంబంధించి సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో దాదాపు వెయ్యికి పైగా సీట్లు ఖాళీగా ఉండటంపై ఏప్రిల్ 2023లో సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఓ వైపు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో వైద్యుల కొరత ఉండటం, మరోవైపు ఇలా సీట్లు మిగిలిపోవడంపై తీవ్రఆందోళన వ్యక్తం చేసింది. దీంతో చర్యలు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు, ప్రైవేట్ మెడికల్ కాలేజీల ప్రతినిధులతో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తాజాగా కొన్ని సిఫార్సులు చేయడంతో ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ అంశానికి సంబంధించిన పిటిషన్‌ను శుక్రవారం విచారించిన జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీంధర్మాసనం మెడికల్ సీట్లు ఖాళీగా ఉండ కూడదని స్పష్టం చేసింది.

వివిధ భాగస్వామ్య పక్షాలతో సమా వేశం ఏర్పాటుచేసి ఆ తర్వాత ఓ ఖచ్చి తమైన ప్రతిపాదనతో వస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించిన న్యాయస్థానం మూడు నెలల్లో పూర్తి చేయాలని పేర్కొంటూ తదుపరి విచారణ ఏప్రిల్‌లో చేపడతామని తెలిపింది.

# ప్రపంచం ముందు అభాసుపాలైన అమెరికా

## వరుస ఘటనలపై డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్య



**వాషింగ్టన్, జనవరి 3:** న్యూ ఇయర్ వేళ అగ్రరాజ్యం యుఎస్‌ఎలో వరుస ఘటనలు చోటు చేసుకున్న విషయం విదితమే. ఈ క్రమంలో అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచం ముందు అమెరికాను నవ్వులపాలు చేశారంటూ డెమోక్రట్లపై విరుచుకుపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. 'అమెరికా విఫలమైంది. ప్రపంచమంతా మనల్ని చూసి నవ్వుతోంది. సరిహద్దులు తెరిచిపెట్టడం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. బలహీనమైన, అసమర్థమైన, మనుగడలేని నాయకత్వమే వీటికి కారణం. డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ (డిఒజె), ఎఫ్‌బిఐ, డెమోక్రట్ల ప్రభుత్వం, స్థానిక న్యాయవాదులు తమ విధిని సరిగా నిర్వహించడంలేదు. రాజకీయ ప్రత్యర్థులపై చట్టవిరుద్ధమైన దాడి చేయడానికే ఎక్కువ సమయాన్ని వెచ్చించారు. దేశం లోపల, బయట జరుగుతున్న హింసాత్మక ఘటనల గురించి, వాటి నుంచి అమెరికన్లను రక్షించడం వంటి వాటిపై దృష్టి సారించలేదు ఫలితంగా చొరబాటుదారులు మన దేశం, ప్రభుత్వం వంటి అన్ని అంశాల్లోకి ప్రవేశించారు. దేశంలో ఇలాంటివి జరిగినందుకు డెమోక్రట్లు సిగ్గుపడాలి. మరింత ఆలస్యం కాకముందే సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సిఐఎ) రంగంలోకి దిగాలి. అమెరికాలో జాతీయ భద్రతా, ప్రజాస్వామ్యం క్షీణిస్తోంది. బలమైన, శక్తివంతమైన నాయకత్వం ఉన్నప్పుడే దానిని ఆపగలదు. జనవరి 20న కలుద్దాం' అని రాసుకొచ్చారు.

బుధవారం న్యూ ఆర్లీన్స్‌లో కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా ఓ దుండగుడు తన వాహనంతో బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 15 మంది మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. ఇంతలోనే లాస్‌వెగాస్‌లో మరో పేలుడు చోటుచేసుకుంది. అది కూడా అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చెందిన ఇంటర్నేషనల్ హోటల్ వెలుపల ఉన్న టెస్లా కారులో ఈ పేలుడు జరిగింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా ఏడుగురు గాయపడ్డారు. కారులో ఉన్న పేలుడు పదార్థాల కారణంగా ఈ ఘటన చోటుచేసుకుందని అధికారులు తెలిపారు. మరోవైపు న్యూయార్క్‌లోని క్వీన్స్ కౌంటీకి చెందిన అమజురా నైట్‌క్లబ్‌లో జరిగిన కాల్పుల్లో 11 మంది గాయపడ్డారు. ఈ వరుస ఘటనలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.



# చైనాలోని ఓ గ్రామంలో అమ్మాయిలకు పొడవాటి జుట్టు ప్రత్యేక ఆకర్షణ

**బీజింగ్, జనవరి 3:** వాలుజడ అమ్మాయిలకు ఎంత ఇష్టమో. పొడవాటి జుట్టు ఆడవారికి ప్రత్యేక ఆకర్షణ. దీనిపై కవుల కలం నుంచి జాలువారిన పాటలెన్నో. ఆ గీతాల్లో వర్ణనకు అచ్చంగా సరిపోతారు. రెడ్ యావో మహిళలు. వారి లాంగ్ హెయిర్ దృశ్యాలు మరోసారి నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. చైనాలోని గాంగ్జీ జువాంగ్‌కు చెందిన హాంగ్లూ గ్రామంలో రెడ్ యావో జాతికి చెందిన మహిళల గురించి మాట్లాడాల్సి వస్తే వారి పొడవైన కురులే గుర్తొస్తాయి. ఆ ప్రత్యేకత వల్లే లాంగ్ హెయిర్ విలేజ్‌గా పాపులర్ అయిన ఆ గ్రామానికి ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు వస్తుంటారు. ఆ పొడవాటి జడలే వారికి దీర్ఘాయుష్షు, శ్రేయస్సును అందిస్తాయని వారు విశ్వసిస్తుంటారు. వయసు మీదపడినా నెరవని పొడవైన జుట్టుకోసం వారు వాడేది పులియబెట్టిన రైస్ వాటర్ కీలకం. బియ్యం కడిగిన నీరు తీసుకుని, గది ఉష్ణోగ్రత వద్ద ఒకరోజు ఉంచుతారు. దానిలో కొన్ని మూలికలు జతచేసి ఉడికించి చల్లారబెడతారు. తర్వాత ఆ మిశ్రమాన్ని కుదుళ్ల వద్ద ఉంచి చివరి వరకు చేరేలా ఒక చెక్క దువ్వెనతో దువ్వుతారు. ఇలా పొడవాటి జుట్టు కోసం ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. వీరు జుట్టును ఎంతో పవిత్రమైన అంశంగా చూస్తారు. బ్లాక్ స్కార్ఫ్ ధరించని, కొప్పుపెట్టని జుట్టును బయటి మగవారు చూడటంపై ఆంక్షలున్నాయి. ఎప్పుడు ఎరుపు రంగు దుస్తుల్లో కనిపించే ఈ మహిళలకు 80 యేళ్ల వరకు తెల్లజుట్టు రావడం అరుదట. ఈ పొడవాటి వెంట్రుకల విషయంలో వీరిపై గిన్నిస్ రికార్డు కూడా ఉంది. 250 మంది మహిళలు కలిసి ఒక గొలుసులా ఏర్పడి ఒకరి జుట్టును మరొకరు దువ్వుతూ దీనిని సాధించుకున్నారు.

# ఆస్తులను ప్రకటించిన థాయ్ ప్రధాని షినవత్ర



**బ్యాంకాక్, జనవరి 3:** థాయిలాండ్ చరిత్రలోనే అతిపిన్న వయసు ప్రధానిగా వచ్చిన పేటోంగ్‌ట్రాన్ షినవత్ర తన ఆస్తులను వెల్లడించారు. శుక్రవారం ఆమె తన ప్రకటనలో 400 మిలియన్ డాలర్ల ఆస్తులను ప్రకటించినట్లు ఆమె పార్టీ ప్రకటించింది. 200కిపైగా డిజైనర్ హ్యాండ్‌బ్యాగ్‌లున్నాయి. 75 లగ్జరీ వాచ్‌లు ఐదు మిలియన్ డాలర్ల విలువైనవి కూడా ఉన్నాయి. టెలికాం బిలియనీర్ మాజీ ప్రధాని థక్సిన్ షినవత్ర చిన్న కుమార్తె అయిన పేటోంగ్‌టర్న్ కుటుంబ వారసురాలిగా నాలుగో వ్యక్తిగా గత ఏడాది సెప్టెంబరులో ప్రధానిగా ప్రమాణం చేసారు. గడచిన 20యేళ్లపాలనలో నాలుగో వ్యక్తిగా షినవత్ర కుటుంబ ప్రతినిధిగా ఆమె పగ్గాలుచేపట్టారు. నేషనల్ యాంటి కరప్షన్ కమిషన్ కమిషన్ ఆదేశాలమేరకు ఆమె తనకున్న ఆస్తులు ఆదాయాలను ప్రకటించారు. 400 మిలియన్ డాలర్ల విలువైన ఆస్తులు ఉన్నట్లు మీడియా వెబ్‌సైట్లలో డాక్యుమెంట్‌ను పోస్టు చేసారు. 11 బిలియన్ థాయ్‌బాత్‌ల విలువైన పెట్టుబడులు కూడా ఉన్నాయి. ఆమెకున్న ఇతర ఆస్తులపరంగా 162 మిలియన్ థాయ్‌బాత్‌ల విలువైన 75 వాచ్‌లున్నాయి. 76 మిలియన్ బాత్‌ల విలువైన హ్యాండ్‌బ్యాగ్‌లు కూడా ఉన్నట్లు ఆ వెబ్‌సైట్‌లో ఉంది.

అలాగే లండన్, జపాన్ ప్రాంతాల్లోకూడా ఆస్తులున్నట్లుప్రకటించారు. అలాగే ఆమకు ఐదు బిలియన్ బాత్‌ల అప్పులున్నట్లు వెల్లడించారు. దీనితో ఆమె నికర ఆస్తుల విలువ థాయ్ కరెన్సీలో 8.9 బిలియన్ బాత్‌లుగా ఉన్నాయి. అదే డాలర్లలో అయితే 258 మిలియన్ డాలర్లని స్థానిక మీడియాలు కథనాలుప్రచురించాయి. థక్సిన్ తన ఆస్తుల నుంచి వచ్చే ఆదాయాలు ప్రధానంగా షిన్‌కార్ప్ టెలికమ్యూనికేషన్స్ నుంచే వచ్చాయి. అక్కడి నుంచే తాను రాజకీయాల్లోకి వచ్చానని, తన కుటుంబం కూడా రాజకీయాల్లో ఇదేవిధంగా వచ్చినట్లు ప్రకటించారు. తిరుగుబాటు సమ యంలో ఆయన విదేశాల్లో ఆశ్రయం పొందిన సమయంలో కూడా థక్సిన్ కుటుంబపరపతి థాయ్‌లో ఎక్కడా తగ్గలేదు. ఆమెకు ముందు పనిచేసిన ప్రీమియర్ స్రెట్టా థావిసిన్ 985 మిలియన్ బాత్‌ల విలువైన ఆస్తులున్నట్లు ప్రకటించారు.

అయితే థాయిలాండ్ రాజ్యాంగ కోర్టు ఆమెను డిస్మిస్ చేసింది.

# దక్షిణ కొరియాలో కుప్పకూలిన ప్రజాస్వామ్యం

## ఉత్తరకొరియా ఎద్దేవా



**ప్యాంగ్యాంగ్, జనవరి 3:** దక్షిణ కొరియాలో నెలకొన్న రాజకీయ సంక్షోభాన్ని ఉత్తరకొరియా న్యూస్ ఏజెన్సీ ఎద్దేవా చేసింది. ఈ మేరకు పాంగ్యాంగ్‌లోని కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ(కెసిఎన్ఎ) కథనం వెలువరించింది. చాలా అరుదుగా మాత్రమే దక్షిణ కొరియా విషయాలపై ఈ పత్రిక స్పందిస్తుంది. 'డిసెంబరు 3వ తేదీన మార్షల్ లా తర్వాత కీలుబొమ్మ దేశమైన దక్షిణ కొరియాలో అసాధారణంగా అభిశంసనలు చోటుచేసుకొంటున్నాయి. ఇప్పటికే అధ్యక్షుడిపై అరెస్టు వారెంట్ జారీ అయ్యింది. అక్కడ సామాజిక, రాజకీయ గందరగోళం నెలకొంది' అని పేర్కొంది.

దక్షిణ కొరియాలో ప్రభుత్వ రంగ సంస్థలు, వ్యవస్థలను ఉత్తర కొరియా తరచూ అమెరికా చేతిలో కీలుబొమ్మలుగా అభివర్ణిస్తుంది. అయితే డిసెంబరు 3న మార్షల్ లా ప్రకటనపై మాత్రం ఆ దేశ పత్రికలు ఏమీ స్పందించలేదు. కిమ్ పాలనలో రాజకీయ సుస్థిరతను హైలైట్ చేసేందుకు ఈ కథనాలు, వ్యాఖ్యానాలు ప్రచురిస్తున్నట్లు దక్షిణ కొరియా సంస్థ యోన్ హాప్ పేర్కొంది. ప్రస్తుతం ఇరు కొరియా దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గతేడాది వరుసగా ప్యాంగ్యాంగ్ క్షిపణి పరీక్షలు చేయడంతో పరిస్థితి దిగజారింది. దీంతోపాటు సియోల్‌పై వేల సంఖ్యలో చెత్త బెలూన్లను ప్రయోగించడంతో అక్కడి విమానయాన సంస్థలు తీవ్రంగా ఇబ్బందిపడ్డాయి. కొన్ని సందర్భాల్లో విమాన సర్వీసులను గంటలకొద్దీ నిలిపివేయాల్సిన పరిస్థితి నెలకొంది.

# డిఎంకె మంత్రి, కుమారుని ఇళ్లు, ఆఫీసుల్లో ఇడి సోదాలు



**వెల్లూరు, జనవరి 3:** తమిళనాడు డిఎంకె మంత్రి దురైమురుగన్ ఆయన కుటుంబసభ్యులు, బంధువుల ఇళ్లల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. 2019 నుంచి కూడా దురైమురుగన్ ఆయన బంధువులు కుటుంబసభ్యుల ఇళ్లపై అటు ఆదాయపు పన్ను అధికారులు ఇటు ఈడీ అధికారులు సోదాలు కొనసాగిస్తూనే ఉన్నారు. వెల్లూరులోని ఆరు చోట్ల శుక్రవారం ఆకస్మిక సోదాలునిర్వహించారు. జలవనరుల మంత్రి దురైమురుగన్ గాంధీనగర్ నివాసం, కాట్పాడి నివాసాల్లో ఈ దాడులు జరిగాయి. వెల్లూరు ఎంపి, దురైమురుగన్ కుమారుడు కథిర్ ఆనంద్ ఆయన ఆస్తులు నగదు వంటి వాటిపైనా సోదాలునిర్వహించారు. అలాగే పల్లికొండన్ ప్రాంతంలోని వ్యాపారి పూంచోలై శ్రీనివాసన్, ఆయన బంధువుల ఇళ్లల్లో కూడా ఈడీ సోదాలు నిర్వహించింది. శుక్రవారం ఉదయంనుంచి ప్రారంభించిన ఈ సోదాలు సాయంత్రంవరకూ కొనసాగుతూనే ఉన్నాయి.

మంత్రి దురై మురుగన్; ఎంపి కథిర్ ఆనంద్‌లు సోదాలు జరిగే సమయంలో వెల్లూరులో లేరని తేలింది. వీరిద్దరిపైనా దాడులుచేయడం ఇదేమీ కొత్తకాదు. 2019 పార్లమెంటరీ ఎన్నికల సందర్భంగా కథిర్ ఆనంద్‌వెల్లూరు లోక్‌సభ నియోజకవర్గంనుంచి పోటీచేసి గెలిచారు. 2019 మార్చి 29న ఆదాయపు పన్నుశాఖ అధికారులు దురైమురుగన్ నివాసం, కథిర్ ఆనంద్ ఆధ్వర్యంలో నడుస్తున్న కళాశాలపైనా దాడులుచేసారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసారని, వారికి సొమ్ములు పంపిణీ చేసారన్న ఆరోపణలతో ఈ దాడులు చేసారు. ఆనాడు 10.57 లక్షల నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత 2019 ఏప్రిల్ ఒకటవ తేదీ మరోసారి దాడులుచేసారు. ఈసారి ఆదాయపు పన్ను అధికారులు చెన్నై నుంచి కేంద్ర బలగాలతో వచ్చి దాడులుచేసారు. ఆరు చోట్ల జరిగిన ఈ దాడులు అప్పట్లో సంచలనం కలిగించాయి. పూంచోలై శ్రీనివాసన్‌కు చెందిన సిమెంట్ గోదాము, ఆయన బంధువుల ఆస్తుల్లో దాడులు జరిగాయి.

యొత్తం 11.51 కోట్లనగదు స్వాధీనం చేసుకున్నారు. బాక్సుల్లో కట్టలుకట్టి భద్రం చేసిన నగదు ఐటి అధికారులు పట్టుకెళ్లారు. ఈడీఅధికారులు ఇపుడు ఇసుక అక్రమ క్వారీయింగ్‌పైనా దాడులు జరుపుతున్నారు. ఇప్పటికే ఐదుగురుజిల్లా కలెక్టర్లు వెల్లూరు, అరియాలూర్, కరూర్, ట్రిచి, తంజావూర్ ప్రాంతాల వారు ఇడి ముందు హాజరయి ఇసుక తవ్వకాలపై తమ తమ నివేదికలు ఇచ్చారు.

### పట్టాలపై కూర్చొని పబ్జి ఆట

## రైలు ఢీకొని ముగ్గురు మృతి

**పాట్నా, జనవరి 3:** రైలు పట్టాలపై కూర్చొని పబ్జి ఆడుతుండగా రైలు ఢీకొనడంతో ముగ్గురు యువకులు మృతిచెందిన ఘటన బీహార్‌లో చోటుచేసుకుంది. పాట్నాలోని పశ్చిమ చంపారన్ జిల్లాకు చెందిన ముగ్గురు యువకులు నార్కటియాగంజ్, ముజఫర్‌పుర్ రైల్వే మార్గంలో పట్టాలపై కూర్చొని పబ్జీ ఆడుతుండగా అదే మార్గంలో వచ్చిన రైలు వారిపై నుంచి దూసుకెళ్లింది. దీంతో వారు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. యువకులు ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని ఉండటం వల్ల తమ వైపు వస్తున్న రైలును గమనించకపోవడంతో ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. మృతులను ఫర్కన్ ఆలం, సమీర్ ఆలం, హబీబుల్లా అన్సారీగా గుర్తించామన్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టంకు తరలించామని తదుపరి విచారణ కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇటీవల పలువురు యువకులు ఈ విధంగా సురక్షితం కాని ప్రదేశాల్లో పరధ్యానంగా ప్రవర్తించడం వల్ల వారి ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్నారని పోలీసులు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ఉండేందుకు బహిరంగ ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత గురించి తల్లిదండ్రులు, అధికారులు పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు.

# కర్ణాటకలో బస్‌ఛార్జీలు 15% పెంపు

## ప్రభుత్వంపై వెల్లువెత్తిన నిరసన

**బెంగళూరు, జనవరి 3:** కర్ణాటక ప్రజలపై అక్కడి సిద్ధరామయ్య కాంగ్రెస్‌ప్రభుత్వం భారం మోపింది. ఆర్టీసీ బస్సు ఛార్జీలను 15శాతం పెంచుతూ సిద్ధరామయ్య సర్కారు నిర్ణయాన్ని ప్రకటించింది. శక్తిపథకం పేరుతో అమలు చేస్తున్న ఉచిత బస్సు భారం తగ్గించుకునేందుకు ఈనిర్ణయం అమలుచేస్తున్నదన్న విమర్శలు పెరిగిపోయాయి.

ప్రభుత్వానికి చెందిన కర్ణాటక రాష్ట్ర రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ కెఎస్‌ఆర్టీసీ నార్త్‌వెస్ట్ కర్ణాటక రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, కల్యాణ కర్ణాటక రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ బిఎంటిసిల్లో బస్సు టికెట్ల ఛార్జిలను పెంచుతున్నట్లు మంత్రి హెచ్‌కెపాటిల్ ప్రకటించారు. నిర్వహణ ఖర్చులు, డీజిల్‌ధరలు పెరగడం వల్లనే ఛార్జీలు పెంచినట్లు ఆయన తెలిపారు.

2023లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మహిళలను ఆకర్షించడానికి కాంగ్రెస్ పార్టీ శక్తిపేరుతో గ్యారంటీని ప్రకటించింది. మహిళలకు ఉచితబస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చింది. 2023 జూన్‌నుంచి ఈ పథకం అమలు కువచ్చింది. ఈ పథకం రాష్ట్ర ఖజానాకు భారంగా మారింది.



నవంబరు నాటికి నాలుగు ఆర్టీసీలకు ప్రభుత్వం 1694 కోట్లు బకాయి పడింది. జీతాలు కూడా ఇవ్వలేనిస్థితికి ఆర్టీసీ కార్పొరేషన్‌లు చేరాయి. ఉచితబస్సు భారం తగ్గించేందుకు ప్రభుత్వ బకాయిలతో దివాలా తీస్తున్న ఆర్టీసీని గాడిన పెట్టేందుకు ప్రభుత్వం టికెట్ ధరలు పెంచుతున్నదని ప్రతిపక్షాలు విమర్శి స్తున్నాయి.

ఈ పథకం ప్రభుత్వానికి గుదిబండగా మారడంతో ఎత్తివేసే ప్రయత్నాలు కూడా జరిగాయి. ఈ క్రమంలోనే మహిళలు టికెట్లు కొంటామని చెపుతున్నారని, పథకంపై సమీక్ష చేస్తామని అక్టోబరులో డిప్యూటి సిఎం డికెశివకుమార్ తెలిపారు. ఈ పథకం నిలిపే స్తారా అనే విమర్శలు రావడంతో ప్రభుత్వ ప్రయత్నాలు వికటించాయి. దీనికి ప్రత్యామ్నాయంగా ఇపుడు టికెట్ల రేట్ల పెంపుతో భారం కొంత తగ్గించుకోవాలని నిర్ణయించింది.



# మణిపూర్ గవర్నర్‌గా అజయ్‌కుమార్ భల్లా ప్రమాణ స్వీకారం

**గువాహతి, జనవరి 3:** మణిపూర్ రాష్ట్రానికి 19వ గవర్నర్‌గా కేంద్ర మాజీ హోంశాఖ కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇంఫాల్‌లోని రాజ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్‌గా అజయ్‌కుమార్ భల్లాతో మణిపూర్ హైకోర్టు చీఫ్‌జస్టిస్ డి. కృష్ణకుమార్ పదవీప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మణిపూర్ రైఫిల్స్ సిబ్బంది నిర్వహించిన గౌరవవందనం స్వీకరించారు. 1984 బ్యాచ్‌కు చెందిన అసోం–మేఘాలయా కేడర్‌కు చెందిన ఐఎఎస్ అధికారి అజయ్‌కుమార్ భల్లా గత యేడాది ఆగస్టులో కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా పదవీవిరమణ చేశారు. ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ భల్లాకు తన పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎక్స్‌లో పోస్టు చేశారు. అజయ్‌కుమార్ భల్లా తెలివైన, సమర్థవంతుడైన వ్యక్తి అని, మణిపూర్‌లో నెలకొన్న సవాళ్లను అధిగమించడానికి భల్లాను గవర్నర్‌గా నియమించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుందని ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ అన్నారు.

కేంద్రంలోని ఎన్నో కీలకమైన పదవుల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన అజయ్‌కుమార్ భల్లా గురించి తనకు స్వయంగా తెలుసునని, ఈ సం దర్భంగా ప్రధాని మోడీని, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ప్రశంసిస్తున్నామని అన్నారు.

4-01pg6exHMNWJQE.qxd:4-01pg6exHMNWJQE.qxd 01/01/01 9:53 AM Page 1



# విద్యార్థులు ప్రయోగాల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

## సైన్స్ ఫేర్‌లో కలెక్టర్ వెంకటేశ్వరన్



విద్యార్థి, ఉపాధ్యాయులకు మెమొంటో అందిస్తున్న కలెక్టర్

**శ్రీకాళహస్తి,జనవరి 3 ప్రభాతవార్త** విద్యార్థులు విన్నూత్న ప్రయోగాల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరన్ పిలుపు నిచ్చారు. తిరుపతిజిల్లా సైన్స్ ఎగ్జిబీషన్ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఆయన విద్యార్థుల నుద్దేశించి మట్లాడుతూ నేడు యువత ఆలోచనలు,విజ్ఞానం పుంతులు తొక్కుతూ కొత్త ఆవిష్కరణల వైపు పరుగులు తతీస్తుందన్నారు.ప్రతి ఒక విద్యార్థి తనలోని ఆలోచనా శక్తిని సద్వినియోగం చేయాలన్నారు.శ్రీకాళహస్తిలోని రాజాపానుగంటి నయనం గారి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబీషన్‌ను నిర్వహించారు.ఈ సభకు ముఖ్యఅతిధిగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ హాజరయ్యారు. పాఠశాలలో విద్యార్థులు చదువులతో పాటు సంప్రదాయాలు, సంస్కారం సాంకేతికతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థిలోని ప్రతిభను గురువులు గుర్తించాలన్నారు.వారిని తల్లిదండ్రులు బలవంతంగా చదువులను రుద్ద కూడదన్నారు. విద్యార్థులకు శ్రద్ద ఉన్న చదువులకే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఇలాంటి వేదికలు విద్యార్థుల్లోని పరిశోధనాత్మక ఆలోచనలకు వేదికలు కాగలవన్నారు. న సమాజం అభివృద్ధికి సైన్స్ మూలస్థంభాలుగా ఉందన్నారు. నేడు మనకు సమీపంలోని శ్రీహరికోట విన్నూత్న ప్రయోగాలకు వేదికగా ఉందన్నారు. ఆ స్ఫూర్తితో విద్యార్థి దశ నుంచే ఆసక్తి ఎపెంచుకోవాలని విద్యార్థులకు హితవు చెప్పారు. సాధారణ సాధనాల నుంచి ఆధునిక సాంకేతికతల వరకు మన ప్రయాణం ఎందరో శాస్త్రవేత్తల కృషి ద్వారా సాధ్యమైందని కలెక్టర్ వివరించారు. విశ్వం గురించి మన అవగాహనను విస్తరించి మన జీవితాలను మెరుగుపరచిన శాస్త్రవేత్తల కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.ఇప్పటికే విద్యాశాఖ మండలాల్లో జరిగేలా చర్యలు తీసుకోవటం అభినందనీయం అన్నారు.ఇక్కడ ఎన్నికైన వారు రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొంటారన్నారు.నేటివిద్యార్థుల విద్య యాంత్రీకంగా మారిందని మార్పు తీసుకురావటానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

# ఎక్కడున్నా తెలుగువారంతా ఒక్కటే

### ఎఐ, డీప్ టెక్నాలజీని తెలుగువారు అందిపుచ్చుకోవాలి
### ప్రవాసాంధ్రులు తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెంచాలి
### ఎన్టీఆర్ ఆత్మాభిమానం, పివి చాణక్య నీతి తెలుగువారి సొంతం
### ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి3:** నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఎపి సిఎం నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఎఐ,డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలని కోరారు. శుక్రవారం సాయంత్రం హెచ్ఐసిసి వేదికగా ఏర్పాటు చేసిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలను చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ చేతుల మీదుగా తొలిసారి ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకు శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకు ఎక్కడ ఉన్నా తెలుగువారంతా ఒక్కటేనన్నారు. తెలంగాణ, ఎపి,ఆస్ట్రేలియా,ఆమెరికా... ప్రపంచ నలుమూలల నుంచి తెలుగు అభిమానులు, వివిధ దేశాల సమాఖ్యల అధ్యక్షులు ఇక్కడకు రావడం ఎంతో సంతోషకరమన్నారు. తెలుగురాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాలన్నారు.జీరో పావర్టీ మన లక్ష్యంకావాలని, ప్రతిఇంట్లో ఒకపారిశ్రామికవేత్త ఉండాలని పిలుపు నిచ్చారు. ప్రతిరెండేళ్లకు ఒకసారి ఈఉత్సవాలు నిర్వహించుకుంటామన్నారు.



శుక్రవారం హెచ్ఐసిసిలో ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఎపి సిఎం చంద్రబాబు నాయుడు

# మహిళల విద్యకు సావిత్రిబాయి ఫూలే కృషి : మంత్రి సవిత



**సచివాలయం,జనవరి 3,ప్రభాతవార్త :** బాల్య వివాహాలు,సతీ సహగమనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సావిత్రిబాయి ఫూలే...అట్టడుగు వర్గాలు,మహిళల విద్యకోసం చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర బిసి,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు.శుక్రవారం సావిత్రిభాయి పూలే జయంతోత్సవం సందర్భంగా తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిభాయి పూలే మహిళా,బాలికల విద్యకోసం ఎంతో కృషి చేశారన్నారు.దేశంలోనే మొట్టమొదటి బాలికా పాఠశాలను ఆమె నెలకొల్పారన్నారు.విద్యతోనే మహిళలకు గౌరవం లభిస్తుందని నమ్మిన వ్యక్తిఅని అన్నారు.మహిళల విద్యకోసం సావిత్రిభాయి చేసిన సేవలను గుర్తిస్తూ.. ఆమె జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు.వితంతు వివాహాలు జరిపిన మహోన్నతురాలు సావిత్రభాయిపూలే అని,తన భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక సేవలో కొనసాగారని మంత్రి సవిత తెలిపారు.కార్యక్రమంలో ఏపి గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంటక గురుమూర్తి,డైరెక్టర్లు శొంఠి శివరామప్రసాద్,శింగం వెంకన్న ,వల్లూరి మధుసూదనరావు,టిడిపి నాయకులు వేములకొండ శ్రీనివాసరావు,మరకా శ్రీనివాస్ యాదవ్,పేరేపి ఈశ్వరరావు,కత్తుల మణికంఠ,బడుగు తిరుపతిరావు,పిరియా సోమేశ్వరరావు,కార ్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అశాశ్వత శరీరంపై వాంఛతో బంధాలను విస్మరిస్తున్నారు!

### 9న ఒంగోలు ఇజితిమాకు తరలండి - హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్

**శ్రీకాళహస్తి,జనవరి 3 ప్రభాతవార్త** మానవుని సృష్టించిన అతీతమైన శక్తి తనను ఆరాధించమని ఆదేశించిందని అయితే అన్ని సుఖాలను అనుభవిస్తూ అశాశ్వతమైన శరీరంపై వాంఛతో మానవుడు తన జీవిత రహాస్యాన్ని తెలుసుకోలేక సతమతమౌతున్నాడని హాఫీజే ఖుర్ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియామస్జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా ఆయన ఆలోచనాత్మక ప్రసంగాన్ని అందించారు.మనిషి జీవితాన్ని గురించి తెలుసుకోవాలంటే దైవ మార్గంలో నడవాలని ఈ నెల 9 నుంచి 11 వరకు ఒంగోలు జరిగే ఇజితిమాను విజయవంతం చేయాలని మహోమహులు, మత పెద్దల ప్రవచనాలను విని జీవన గమనాన్ని మార్చుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. సమాజంలో నేడు నైతిక విలువలు సన్నగిల్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. అశాశ్వతమైన శరీరంపై వాంఛతో పొరుగువారికి సహాయం పడాలనే అల్లాహ్ ఆజ్ఞలను విస్మరిస్తున్నామన్నారు. మహమ్మద్ ప్రవక్త కాలంలో కూడా కరువు కాటకాలు రాజ్యమేలాయని అయితే నాడు మానవీయ విలువలు ఉండేవన్నారు. పేద వారిని ఆదరించుటకు దత్తత తీసుకునే వారని వివరించారు. నేడు మన సమాజంలో పొరుగు వారికి కాదు కదా బంధువులను కూడా ఆదరించటం లేదన్నారు. మన విలాసాలకు లక్షలు వెచ్చిస్తాము కానీ మన తండ్రికి మందులకు కాణీ ఇవ్వము. సొదరుడు కష్టాల్లో ఉంటే ఆదుకోవాలనే దాన గుణం రాదన్నారు. అల్లాహ్ కు మన మీద కోసం వస్తే మొదట మన నుంచి ఆధ్యాత్మిక చింతనను దూరం చేస్తారనే సత్యాన్ని తెలుసుకోవాలన్నారు.'

# సంస్కరణలు సత్ఫలితాలనిచ్చాయి

### - హుండీ రాబడి రూ.1.76కోట్లు : ఇఒ బాపిరెడ్డి



**శ్రీకాళహస్తి,జనవరి 3 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత కొంత కాలంగా చేపట్టిన సంస్కరణలతో ఓ వైపు ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు, మరో వైపు ప్రతి ఒక్కరు టిక్కెట్టు కొనుగోలు చేయాలనే నిబంధనతో రోజుకు రూ.70వేలకు పైగా ఆదాయం వస్తుందని గతంలో ఈ ఆదాయాలు కొందరు దళారుల జేబుల్లో వెళ్ళేదని ఇఒ టి.బాపిరెడ్డి అభిప్రాయపడ్డారు. తాను బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయంలో సమగ్ర మార్పులు, సంస్కరణలు అమలు చేసినట్లు వివరించారు.ఈ నేపథ్యంలో హుండీల ఆదాయాలు కూడా పెరిగాయని ఆయన వివరించారు. శుక్రవారం స్వామి అమ్మవార్ల ఆలయాల్లోనూ, పరివార దేవతల ఆలయాల్లో ఏర్పాటు చేసిన హుండీల్లో భక్తులు నెల రోజుల పాటు సమర్పించిన కానుకలను లెక్కించామని రూ.1,76కోట్లు వచ్చిందని వివరించారు. కార్తీక మాసంలో అయితే రూ.2కోట్లుకు పైగా ఆదాయాలు వచ్చాయని వివరించారు. ఓవైపు ఆలయ ఆదాయాలను పరిరక్షించుకుంటూ అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ భక్తుల సదుపాయాలకు పెద్ద పీట వేస్తున్నామని వివరించారు. ఇప్పటికే 'మహాశివరాత్రికి సంబంధించిన' పనులను చేపట్టుటకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తి అయ్యిందన్నారు. వచ్చేనెల 21 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమౌతాయని ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం అన్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయాధికారి బాపిరెడ్డి వివరించారు.

# దేశ ఆర్థికవ్యవస్థ పటిష్టతకు మన్మోహన్ పునాదులువేశారు - సంతాపసభలో కాంగ్రెస్ నేతలు

తిరుపతి,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:
బారతదేశ ఆర్థిక వ్యవస్థ నేడు బలంగా ఉండటానికి, అభివృద్ధి వైపుపరుగులు తీయడానికి ప్రధానిగా ఆరోజు మన్మోహన్‌సింగ్ గట్టి పునాదులు వేశారని తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు గుర్తుచేశారు. బ్యాంకింగ్ రంగాన్ని, ఆర్థక రంగాన్ని సంస్కరించడంలో ఆయన చూపిన చొరవ,తీసుకున్న చర్యలు మరువలేనివన్నారు. అమ్మకం పన్నుస్థానంలో వ్యాట్ పన్నును ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇది దేశప్రగతికి మూల కారణమైందన్నారు. 2005లో గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రవేశంపెట్టి గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు జీవనోపాధి, ఉపాధి ,సామాజిక భద్రత కల్పించడం జరిగిందన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టి దేశప్రధానిగా ఆయన ఎదగడం, ఆర్థిక బలోపేతానికి సేవలు అందించడం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. శుక్రవారం తిరుపతిలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు, జిల్లా అధ్యక్షుడు బాలగురవంబాబు, జిల్లా నేతలు మాంగాటి గోపాల్‌రెడ్డి, దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి, వెంకట నరసింహులు, వెంకటాచలపతి, దామోదర్‌రెడ్డి, చిత్తూరు శివశంకర్, తలారి గోపీ, గోడుగుచింత గోపీ, కబీర్, పార్థసారధి, చిరంజీవి, మల్లికార్జున,శివబాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లులో రైల్వే విద్యుదీకరణ - వందేళ్ల వసంతోత్సవం



**గుంతకల్లు రైల్వే,జనవరి 3,ప్రభాతవార్త** రైల్వేలో విద్యుదీకరణ వందశాతానికి సమీపంలో ఉందని వక్తలు తెలిపారు. భారతీయ రైల్వేలో విద్యుదీకరణ ప్రారంభమై వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్బంగా శుక్రవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో రైల్వే విద్యుదీకరణ వందేళ్ల వసంతోత్సవం వేడుకలు జరిగాయి. అదనపు డిఆర్ఎం సుధాకర్,సీనియర్ డిఇఇలు యల్లయ్య,వీరయ్య,సీనియర్ డిఓఎం శ్రావణ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ భారతదేశంలో ప్రప్రథమంగా తొలివిద్యుత్ రైలు 1924జనవరి 3న బొంబాయి వీటి-కుర్లాస్టేషన్ల మధ్య ప్రారంభమైందన్నారు. నాడు 4కి.మీతో ప్రారంభమైన రైల్వే విద్యుదీకరణ ప్రయాణం నేడు దేశవ్యాప్తంగా విస్తరించి సమీప భవిష్యత్తులో వందశాతం మైలురాయికి దగ్గరలో ఉందన్నారు. గుంతకల్లు రైల్వే డివిజన్‌లో సింగల్ లైన్ రైలుమార్గంలో సైతం వందశాతం విద్యుదీకరణ పూర్తి చేసి రైలు సర్వీసులను నడుపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా రైల్వే కార్యాలయాలు,కాలనీలలో ర్యాలీలు సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు,రైల్వే విద్యుత్ టిఆర్‌డి,నిర్వహణ,టిఆర్ఎస్ఒ,విద్యుత్ లోకో షెడ్‌లకు చెందిన అధికారులు,సీనియర్ సబార్డినేట్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పురస్కారాలు బాధ్యతలను మరింత పెంచుతాయి!

### - రైల్వేజోనల్ వారోత్సవ వేడుకల్లో జిఎం జైన్



రైల్వే పాఠశాల ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని జీఎం జైన్ నుంచి అందుకుంటున్న యాజమాన్యం

**గుంతకల్లు రైల్వే,జనవరి 3,ప్రభాతవార్త** అవార్డులు, పురస్కారాలు బాధ్యతలను మరింత పెంచుతాయని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ ఉద్ఘాటిం చారు. భారతీయ రైల్వే 69వ వారోత్సవ జోనల్ స్థాయి వేడుకలు శుక్రవారం రైల్ కళారంగ్‌లో ఆడంబరంగా జరిగిన కార్యక్రమం అదనపు జీఎం నీరజ్ అగర్వాల్,ఎస్‌డిజీఎం జీ.వినయన్, డిజీఎం కోట్ల ఉదయ్‌నాథ్‌లు ప్రసంగిస్తూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సైతం రైల్వే బోర్డు నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు ప్రతిఒక్కరు అంకితభావంతో కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలలోని రైల్వే జోన్ పరిధిలో అత్యుత్తమ ప్రతిభ సామర్థ్యాలను కనబరిచిన వివిధ రైల్వే విభాగాలకు డివిజన్‌లకు/రైల్వే వర్క్‌షాపులకు ఉత్తమ ప్రతిభ పురస్కారాలను షీల్డులను జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అతివిశిష్ట్ రైల్ సేవ పురస్కారాలను ప్రధానం చేశారు. 2023-24ఆర్థిక సంవత్సరంలో విశిష్ట ప్రతిభా సామర్థ్యాలను కనబరిచిన 76మంది సిబ్బందికి వ్యక్తిగత అవార్డులను సైతం ఆయన ప్రధానం చేశారు. విద్యుత్ ట్రాక్షన్ (టిఆర్‌డి)షీల్డ్‌ను గుంతకల్లు డివిజన్ కైవసం చేసుకోగా ఉత్తమ ట్రాక్ మిషన్ల వినియోగానికి సంబంధించిన షీల్డ్‌ను గుంటూరు,గుంతకల్లు డివిజన్లు సంయుక్తంగా,ఉత్తమ రైల్వే ట్రాక్ షీల్డ్‌ను సికింద్రాబాద్,గుంతకల్లు డివిజన్లు సంయుక్తంగా దక్కించుకున్నాయి.

## ఆలయ మాఢవీధుల్లో విష్ణుసహస్రనామ పారాయణగోష్టి

**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో వ్రతం ఆచరించిన సందర్భంగా శుక్రవారం సాయంత్రం ధర్మగిరి వేదపాఠశాల విద్యార్థులు ఆలయ మాఢవీధుల్లో విష్ణుసహస్రనామ పారాయణం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వేదవిద్యార్థులకు శ్రీవారి దర్శనం కల్పించారు.లోకక్షేమం, సకల జీవరాశులు ఆయురారోగ్యం కాంక్షిస్తూ ఈ గోష్టి నిర్వహించారు.

# మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

### మత్స్య శాఖ మంత్రి అచ్చన్నాయుడు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో జనవరి 3 ప్రభాతవార్త** మత్స్యవృత్తి చేస్తూ జీవనోపాధి కోల్పోయిన వారికి ఓఎన్జిసి ద్వారా నష్టపోయిన రైతులకు ఈరోజు 23,450 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 63,250 రూపాయల చొప్పున మొత్తం 148 కోట్ల 37 లక్షల 18,500 రూపాయల నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పసు సమర్థత, మత్స్య శాఖ మంత్రివర్యులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. శుక్రవారం తాళ్లరేవు మండలం కోరంగి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా , కాకినాడ జిల్లాలోని మత్స్యకారులు ఓఎన్జిసి పైప్ లైన్ వల్ల నష్టపోయిన వారికి నష్టపరిహారం ఓఎన్జిసి సంస్థ నుండి చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు . మత్స్యకారులను అన్ని విధాల ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం ముందుంటుందని ఆయన తెలిపారు. మన రాష్ట్రంలో సుమారు 950 కిలోమీటర్ల కోస్టల్ ప్రాంతం ఉందని ఆ ప్రాంతంలో అనువైనచోట్ల ఆర్బర్లు, జెట్టీలు, ల్యాండింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే సహాయాన్ని పదివేలనుండి 20 వేల రూపాయలకు పెంచింది.అది ఏప్రిల్ ఒకటిన 20 వేల జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# సావిత్రిబాయి పూలే మహిళల విద్య కోసం ఎంతగానో కృషి చేశారు : సినీ నటి రేణుదేశాయ్

### - ఉపాధ్యాయుల గౌరవించాలి: ప్రముఖ కమెడినియన్ బ్రహ్మానందం
### - విజయవాడలో ఘనంగా సావిత్రబాబు పూలే జయంతి ఉత్సవం



జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో రేణుదేశాయ్, బ్రహ్మానందం

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళల విద్య కోసం సావిత్రిబాయిపూలే ఎంతో కృషి చేశారని చలన చిత్ర నటి,సామాజిక సేవకురాలు రేణుదేశాయ్ అన్నారు విజయవాడలోని లెమన్ ట్రీ హోటల్‌లో సావిత్రిబాయి ఫులే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీనటుడు, కామెడియన్ బ్రహ్మానందం, సినీ నటి, సామాజిక కార్యకర్త రేణుదేశాయ్ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో ఈకార్యక్రమం ప్రారంభమైంది. రేణుదేశాయ్‌ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళల విద్య కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. అయితే తనకు నచ్చని రెండే రెండు విషయాలు ఒకటి రాజకీయాలకు దూరంగా ఉండడం. రెండోది అవార్డు ఫంక్షన్స్ కు అని అన్నారామె. 'రాజకీయాలకు ఎందుకు దూరంగా ఉంటానో అందరికీ తెలుసు. మరి ఈ కార్యక్రమానికి ఎందుకు హాజరయ్యాను అంటే.. సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం, ఉపాధ్యాయుల కోసం ఈవెంట్ అని చెప్పడంతో వెంటనే ఒకే చెప్పాను. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందం, రేణు దేశాయ్‌తో పాటు బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరజ్ మండల్ తదితరులు పాల్గొన్నారు. ఈవెంట్ చివర్లో రేణు దేశాయ్ ఉపాధ్యాయులకు అవార్డులు ఇచ్చారు. ఉపాధ్యాయులను గౌరవించాలని సినీనటుడు బ్రహ్మానందం అన్నారు. ఏపీలోని వివిధ ప్రాంతాల నుంచి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి అవార్డులు ఇస్తున్నారని చెప్పారు. బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలు గతంలో ఉండేవని.. అనేక మూఢనమ్మకాలు కొన్నేళ్ల క్రితం ఎక్కువగా ఉండేవని చెప్పారు. ఇప్పటికీ స్త్రీ తక్కువ అనే భావన ఉందని అన్నారు ఉపాధ్యాయుడులు భవిష్యత్తు మార్గదర్శి అన్నారు.. సావిత్రిబాయిపూలే గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. మహిళల కోసం జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి సావిత్రిబాయిపూలే అని చెప్పారు. మంచి కార్యక్రమాల్లో పాల్గొంటే వయస్సు పెరుగుతుందన్నారు.

# తల్లిదండ్రులు పిల్లలకు పుస్తక పఠనం అలవాటు చేయండి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిఆర్పీ సిసోడియా



**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:**పుస్తక పఠనం అలవాటు చేసే బాధ్యతను తల్లి తండ్రులు తీసుకోవాలని రెవిన్యూ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా అన్నారు. పుస్తకాలు మంచి నేస్తాల వంటివని, వాటి సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. విజయవాడ పుస్తక మహోత్సవంలో శుక్రవారం నిర్వహించిన దక్షిణ పశ్చిమ కవి సమ్మేళనంకు కవి, రచయిత, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిసోడియా విభిన్న కవితల సారాంశాన్ని వివరిస్తూ మనుషులందరూ ఒకేలా ఉన్నప్పుడు భిన్న మతాలకు వేర్వేరుగా దేవుడు ఎందుకు ఉన్నాడన్నారు. ఆచార వ్యవహారాల్లో మతం పేరుతో ఉన్న అంతరాలు, భేధాలు ఎందుకున్నాయని ప్రశ్నించారు. హిందూ,ముస్లిం వ్యక్తులు ఆరాధనకు వేరు వేరు మందిరాలకు వెళ్తారు కాని మధుశాలకు మాత్రం కలిసే వెళతారని ఒకే విధమైన గ్లాసులో ఒకే బార్ మద్యం సేవిస్తారంటూ హరి వంశరాయ్ బచ్చన్ చెప్పిన కవితను ఉదహరించారు. మనిషిని మనిషిగా చూడకుండా, ఒకరాయిని దేవుడు అని చెప్పటం, ఆరాయిని చూసి భయపడటం ఏమిటి? అని ఒక కవిగా ప్రశ్నించారు. మత గ్రంథాలను దేవుడు రాయలేదని, అందుకే అవి సత్య దూరంగా ఉన్నాయని వాటిని మనలాంటి మనుషులే రాసి శాసనాలుగా చెబుతున్నారని రచయితగా తన తన భావజాలాన్ని వెల్లడించారు. దీనివల్ల కొందరి మనోభావాలు దెబ్బతింటున్నాయని సిసోదియా వివరించారు.

# నగదు రహిత చికిత్సల్లో హైబ్రిడ్ విధానం1.43కోట్ల కుటుంబాలకు లబ్ధి

### - వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



**సచివాలయం,జనవరి 3,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ ఎక్కడికి పోలేదని ఎన్టీఆర్ వైద్యసేవ పేరుతో మరింత మెరుగైన వైద్యసేవలు అందించేలా రూపాంతరం చెందినట్లు ఆరోగ్య శాఖమంత్రి సత ్యకుమార్ యాదవ్ స ్పష్టం చేశారు.ఏప్రిల్ 1 నుంచి నగదు రహిత చికిత్సల్లో హైబ్రిడ్ విధానం అమలువుతుందన్నారు.దీంతో 1.43కోట్ల కుటుంబాల్లో 4.30కోట్ల మంది పేదలకు ఉచితంగా రూ.25లక్షలవరకు వైద్యసాయం అందుతుందదన్నారు.వెలగపూడి లోని ఏపి సచివాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడినమంత్రి,హైబ్రిడ్ విధానంలో బీమా,కేంద్రప్రభుత్వం ఆయుష్మాన్ భారత్,రాష్ట్రంలోని ఎన్టీఆర్ వైద్య సేవ అనుసంధానం అవుతాయని తెలిపారు.హైబ్రిడ్ మెడల్ వల్ల రూ.2.5లక్షలోపు ఉచిత వైద్యసేవలు ఉండవని,పేదలకు అందించే వైద్యసేవను ట్రస్ట్ మోడల్ నుంచి ఇన్సూరెన్స మోడల్‌లోకి మారుస్తున్నట్లు జరగుతున్న ప్రచారంలో నిజంల లేదని మంత్రి సత్యకుమార్ చెపా ్పరు.రూ.2.5లక్షల్లోపు క్లెయిమ్స్ కోసం బీమా పద్దతిలో కి మారాలని నిర్ణయించినట్లు తెలిపారు.రాష్ట్రంలోని 61లక్షల కుటుంబాలకు ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.5లక్షల వరకు వైద్యసేవ అందుతుంది కాబట్టి దాన్ని అనుసంధానం చేసుకుంటూ రూ.2.5లక్షల నుంచి రూ.25లక్షల వైద్యసేవల ఖర్చును ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ భరించేలా నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

# దుర్గమ్మ సేవలో ఎంపి డికె అరుణ




డికె అరుణ దంపతులకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జనవరి 3, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారిని శుక్రవారం మెహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణదర్శించుకున్నారు. ఎంపి దుర్గమ్మ దర్శనం చేసుకున్న తరువాత దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,01,116 లను విరాళంగా మచిలీపట్నంకు చెందిన కృష్ణా డిటెక్టివ్, భారతిదేవి దంపతులు శుక్రవారం ఇఓ కె రామచంద్రమోహన్ కు అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమెొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - అద్భుతంగా నృత్యనీరాజనం : దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం జరిగిన నృత్యనీరాజనం భక్తులను అలరించింది. విజయవాడకు చెందిన శ్రీ నాట్యవేద ఆర్ట్స్ అకాడమి ఆచార్యులు మసనం లలితాదేవి నేతృత్వంలో 25 మంది శిష్యబృందం పాల్గొని తాండవ నృత్యకరి, పలుకే బంగారుమాయెనా, శృంగార లహరి, వందే వాణి భవానీ, స్వరజతి, లింగాష్టకం, అదివో అల్లదివో, థిల్లానా లకు తమ కూచిపూడి నృత్యశైలితో అద్భుత ప్రదర్శనలిచ్చారు.

# సావిత్రిబాయి పూలేకు జగన్ నివాళి

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమెకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్



జగన్మోహనరెడ్డి నివాళులర్పించారు.విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి, బాలికా విద్య ఉద్యమానికి పునాది వేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలేగారు.అని ఆయన తన "ఎక్స్" ఖాతాలో పోస్టు చేసారు.ఆమె పోరాటాలను, సేవలను స్మరించుకుంటూ సావిత్రిబాయిగారి జయంతి సందర్భంగా నివాళుల అర్పిస్తున్నానన్నారు.తమ ప్రభుత్వం బాలికా విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడమే కాకుండా,వారిలో ఆత్మస్థయిర్యం నిలిపిందన్నారు.

# అక్రమ సంబంధం..ఆ ఇంటి దీపం ఆర్పేసింది!

**గంగవరం, జనవరి 3, ప్రభాతవార్త :** భర్త అక్రమ సంబంధం ఓ ఇంటి దీపం ఆర్పేసిన సంఘటన శుక్రవారం మండలంలో వెలుగు చూసింది. మృతురాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు..బైరెడ్డిపల్లె మండలం కొత్తూరు గ్రామానికి చెందిన లేట్ కాంతరాజు కుమార్తె ప్రభావతి(29)ను పలమనేరు పట్టణంలోని కాకాతోపుకు చెందిన బాలరాజు సుజాత దంపతుల కుమారుడు శ్రీకాంత్(32)తో ఆరేళ్ల క్రితం హిందూ సాంప్రదాయం ప్రకారం వివాహం జరిగింది. వీరి దాపత్య జీవితానికి గుర్తుగా విహాన్(5), రుషిక్(2)లు సంతానం. ప్రభావతి పలమనేరు బజారు వీధిలోని ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ నందు పని చేస్తుంది. భర్త శ్రీకాంత్ కర్నాటక రాష్ట్రం బెంగళూరులో ఓ ప్రైవేటు కంపనీ నందు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అత్త, మామలు మండలంలోని సరస్వతి నగర్ సమీపంలో కొంత భూమిని కౌవులకు తీసుకుని వ్యవసాయం, పాడి పశువులతో జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 2న సాయంత్రం ప్రభావతి పశుగ్రాసం కొరకు వెళ్లి ఎంతకీ ఇంటికి రాకపోవడంతో అత్త సుజాత చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో గాలించినా ప్రభావతి ఆచూకీ తెలియలేదు. చివరకు తాము కౌవులకు చేస్తున్న పొలంలోని వ్యవసాయ బావిలో గాలించగా ప్రభావతి చెప్పులు బావి గట్టున వదిలి బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుసుకున్న కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు, మృతురాలి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. అయితే మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు మాత్రం తమ కుమార్తెది ఆత్మహత్య కాదని అత్తారింటి వారే తమ కుమార్తెను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని బోరున విలపించారు. తమ అల్లుడు శ్రీకాంత్‌కు ఇతర మహిళలతో అక్రమ సంబంధం పెట్టుకుని తమ కుమార్తెను శారీరకంగా, మానసికంగా చిత్రహింసలకు గురిచేసే వాడని, గతంలో కూడా తమ కుమార్తెను శరీరమంతా ఎక్కడపడితే అక్కడ విచక్షణ రహితంగా చితకబాది చంపడానికి పాల్పడ్డాడని, గతంలో తమ కుమార్తె ఒంటిపై అల్లుడు చేసిన గాయాలను సైతం పోలీసులకు, స్థానికులకు చూపిస్తూ బోరున విలపించారు. తమ కుమార్తెను తమ అల్లుడు అతని తల్లిదండ్రులే హత్య చేసింటారని వారు పేర్కొన్నారు. తల్లి మృతి చెందడంతో ఇద్దరు చిన్నారులు తల్లి ప్రేమకు దూరమై దిక్కులేనివారైపోయారని వాపోయారు.



# ఆరోగ్యశ్రీని ప్రైవేటు బీమా కంపెనీకి అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది

## -వైఎస్సార్సీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

**విజయవాడ. జనవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచితంగా అందిస్తున్న వైద్యం బాధ్యతల నుంచి తప్పుకునేందుకు ప్రభుత్వం కుట్రపూరితంగా ఈ నిర్ణయం తీసుకుందని వైయస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటు బీమా కంపెనీకి అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారుజ నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఆరోగ్యశ్రీ పథకాన్ని కాపాడుకునేందుకు వైయస్సార్‌సీపీ ప్రజా ఉద్యమం చేపడుతుందని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రైవేటు బీమా కంపెనీకి కేటాయించి నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతో అడుగులు వేస్తోంది. ఆరోగ్యశ్రీ పథకం దేశంలోనే ఒక అద్భుతమైన పథకంగా గుర్తింపు పొందింది. స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి గారు ఈ పథకాన్ని ప్రారంభించినప్పుడు ఇది దేశంలోనే ఆదర్శవంతమైన పథకంగా అందరి మన్ననలను అందుకుంది. వివిధ రాష్ట్రాల నుంచి అధికారులు వచ్చి ఈ పథకాన్ని పరిశీలించి తమ రాష్ట్రాల్లో అమలు చేశారు. ప్రాణాంతకమైన గుండె జబ్బులకు ఖరీదైన వైద్యం చేయించుకోలేక ప్రాణాలను కోల్పోతున్న ఎందరో పేదలకు ఈ ఆరోగ్యశ్రీ అపర సంజీవనిలా వారి ప్రాణాలను కాపాడింది. ఈ పథకం వల్ల ఎందరో పేదలు కార్పొరేట్ వైద్యాన్ని పొందారు. ముఖ్యమంగా గుండె ఆపరేషన్లు, వివిధ రకాల ఆపరేషన్లను చేయించుకున్నారు. ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా పేర్లు మారాయే తప్ప ఈ పథకాన్ని తీసేసే సాహసం ఎవరూ చేయలేదు. అంత గొప్పగా ఈ ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్లింది. ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీని ఎత్తివేసి, బీమా కంపెనీకి ప్రీమియం చెల్లించడం ద్వారా ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తోంది. దీన్ని వైయస్సార్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈరోజు రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కింద కుటుంబానికి రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యసేవలు పొందే అవకాశం ఉంది. అదే బీమా కంపెనీకి ప్రీమియం చెల్లించినా, చికిత్స వ్యయంలో కేవలం రూ.2.5 లక్షల వరకు ఆ సంస్థ నుంచి చెల్లింపులు జరుగుతాయి. అంతకంటే ఎక్కువ అయితే దాన్ని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా పొందాల్సి వస్తుంది. ఆ ప్రొసీజర్లన్నింటినీ అనుమతిస్తారా? గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ పరిధిని బాగా విస్తరించి, మొత్తం 3257 ప్రొసీజర్లను అనుమతించాం. ఇప్పుడు కూటమి ప్రభుత్వం బీమా కంపెనీకి ప్రీమియం చెల్లించి చేతులు దులుపుకుంటే, మరి ఆ మొత్తం ప్రొసీజర్లను ఆ బీమా కంపెనీ కవర్ చేస్తుందా? అది ఖరీదైన వైద్యానికి చెల్లింపులు చేస్తుందా?. ఉదా: కాంక్లియార్ ఇంప్లాంటేషన్‌కు దాదాపు రూ.6.5 లక్షల చొప్పున రూ.13 లక్షల వరకు ఖర్చవుతుంది. ఇంకా బోన్‌మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్‌కు దాదాపు రూ.15 లక్షల వరకు ఖర్చవుతుంది.

# ద్విచక్రవాహనాన్ని ఢీ కొన్న బొలెరో వాహనం

## - భార్యాభర్తలు మృతి

**యాడికి, జనవరి 3 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా రాయలచెరువు - క్రిష్టిపాడు గ్రామాల నడుమ జాతీయ రహదారిపై ఇండియన్ పెట్రోల్ పంపు సమీపంలో శుక్రవారం బొలెరో వాహనం ద్విచక్రవాహనాన్ని ఢీ కొన్న సంఘటనలో రాజశేఖర్ (37), సుమలత (32) అనే భార్యాభర్తలు మృతి చెందారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్నూల్ జిల్లా తుగ్గలి మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలైన రాజశేఖర్, సుమలతలు తమ గ్రామంలో ఈ నెల 21, 22తేదీల్లో జాతర జరగనున్న నేపథ్యంలో వారు యాడికి మండల కేంద్రానికి వచ్చి పట్టుచీరలతో పాటు పలు వస్త్రాలు కొనుగోలు చేసి తిరిగి ద్విచక్రవాహనంలో తమ గ్రామానికి వెళుతుండగా ప్రధాన జాతీయ రహదారిపై బొలెరో వాహనం ద్విచక్రవాహనాన్ని ఢీ కొంది. దీంతో భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. కాగా దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె వున్నట్లు స్థానికులు తెలిపారు. బంధువుల రోధనలతో మిన్నంటాయి.

# మహాత్మా జ్యోతిబా పూలే చిత్రం టైటిల్ లోగో ఆవిష్కరణ



**విజయవాడ, జనవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** మహాత్మా జ్యోతిరావు పూలే ఆత్మకథను చలనచిత్ర రూపంగా తెలుగువారికి అందించాలనే ప్రయత్నం అభినందనీయమని ఎన్టీఆర్ లిటరరీ ట్రస్టు ఛైర్మన్, ఎమ్మెల్సీ టి.డి జనార్ధన్ వ్యాఖ్యానించారు. ఈ చిత్రాన్ని ఓటీటీతో సహా అన్ని మాధ్యమాల ద్వారా ప్రజలకు దగ్గరగా తీసుకుని వెళ్ళాలన్నారు. చెలిమి విజన్ పతాకంపై పి.యం. సుందరరావు దర్శకత్వంలో రూపొందిన మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రం టైటిల్ లోగోను ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం పుస్తక మహోత్సవ వేదికపై సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఎన్టీఆర్ లిటరరీ ట్రస్టు ఛైర్మన్, ఎమ్మెల్సీ టి.డి జనార్ధన్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి.డి. జనార్ధన్ మాట్లాడుతూ ఈ చిత్రం ద్వారా జ్యోతిరావు పూలే జీవిత చరిత్రను ఈతరం వారికి పరిచయం చేయడం ఎంతో ముదావహం అన్నారు.

కార్యక్రమంలో ఆంధ్రా ఆర్ట్స్ వ్యవస్థాపకులు గోళ్ళ నారాయణరావు, విద్యావేత్త, రచయిత డా గుమ్మా సాంబశివరావు, మల్లెతీగ కలిమిశ్రీ, చిత్రకారులు కళాసాగర్, వేణుగోపాల్, రచయిత శ్యామ్. వి, నిర్మాత దర్శకుడు పి.యం. సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

# కొన్ని కులాల పేర్ల మార్పునకు బిసి కమిషన్ ప్రతిపాదనలు

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణ బీసీ కమిషన్ శుక్రవారం చైర్మన్ నిరంజన్ అధ్యక్షతన సమావేశమైంది. సమావేశంలో గతంలో జరిగిన బహిరంగ విచారణలో తమ కులాల పేర్లను సమాజంలో న్యూనతా భావంతో చూస్తున్నారని .. ఆయా పేర్లను మార్చాలని వచ్చిన విజ్ఞప్తుల మేరకు దొమ్మర, పిచ్చిగుంట్ల, తమ్మలి బుడబుక్కల, కుమ్మర, వీరముష్టి కులాల ప్రతినిధులతో జరిపిన చర్చలను సమావేశంలో సమీక్షించారు. కుమ్మర, రజక, మేర కులాల వారు.. వారికి ప్రస్తుత పేర్లకు అదనంగా ప్రాచుర్యంలో ఉన్న కొన్ని పేర్లను పర్యాయ పదాలుగా చేర్చాలనే విషయాన్ని సమావేశంలో సమీక్షించినట్టు కమిషన్ ప్రకటించింది. ఇందుకు సంబంధించి కమిషన్ శుక్రవారం ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ విడుదలైన జనవరి 4 నుండి 18 వరకు.. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో అందజేయవల్సిందిగా కమిషన్ కోరింది. దాంతోపాటు ప్రభుత్వ శాఖల, సంస్థల లోని నియామకాలలో, ప్రమోషన్లలో బీసీ రిజర్వేషన్ పాటిస్తున్నారా? లేదా? అనే విషయాన్ని పరిశీలించాలని నిర్ణయించారు. అదేవిధంగా వివిధ ప్రభుత్వ శాఖల, సంస్థలలో రోస్టర్ పాయింట్స్ రిజిస్టర్‌లను మెయింటైన్ చేస్తున్నారా? లేదా? అనే విషయాన్ని కూడా పరిశీలించాలని కమిషన్ నిర్ణయించింది. సంచార జాతుల ప్రస్తుత స్థితి గతులను, సామాజిక పరిస్థితులను అధ్యయనం చేయడానికి జనవరి మూడో వారంలో వారు నివసించే ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని కమిషన్ నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం పొదుపు చర్యలు పై రాసిన లేఖ మేరకు ..రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పొదుపు చర్యలను తీసుకోవాలని కమిషన్ నిర్ణయిచింది. కమిషన్ ఖర్చులలో ఏ మేరకు తగ్గించగలము అనే అంశంపై చర్చించారు. సిబ్బంది నియామకంలో అవసరమైన మేరకు మాత్రమే నియామకాలు జరపాలని..ఆతిథ్య వ్యయం భారీగా తగ్గించాలని నిర్ణయించింది. చైర్మన్, సభ్యులు, అధికారులకు వెసులుబాటులో ఉన్న ఫోన్ తదితర సౌకర్యాలను స్వచ్ఛందంగా వదులుకోవాలని నిర్ణయించినట్టు కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది.

# కెటిఆర్ రోజుకో మాట మాట్లాడుతున్నారు

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** సిగ్గు, శరం లేకుండా కెసిఆర్ కుటుంబం వాళ్ల ఆరు గ్యారెంటీలు, అవినీతిపై రోజూ విమర్శలు చేస్తూ మాటా ్లడుతున్నారని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రణాళిక అమలు పరచడానికి ప్రజలు ఐదు ఏళ్ల సమయం ప్రభుత్వానికి ఇచ్చారని అన్ని ఒకేసారీ అమలు చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. ఉద్యమంలో ఆస్తులు అమ్ముకుంటే 2009 నుంచి 2014లో మీ ఆస్తులు ఎలా పెరిగాయి అని ఆయన ప్రశ్నించారు. ఎలక్షన్‌లో చూపిన అఫిడవిట్ ప్రకారం 2009లో కెసిఆర్ ఆస్తులు రూ.432కోట్లు ఉంటే 2014లో అవి రూ.8కోట్లకు చేరుకున్నాయని వివరించారు. ఉద్యమ సమయంలోనే కెసిఆర్ ఆస్తులు పెరిగాయని అన్నారు. ఎవరైనా ఉద్యమం చేస్తే ఆస్తులు అమ్ముకొంటారని కెసిఆర్ ఎలా సంపాదించారని ఆయన ప్రశ్నించారు. 2018లో 41కోట్ల ఆస్తులు 2023లో 53 కోట్ల రూపాయలకు చేరా యని ఆయన తెలిపారు. హరీష్ రావు, కవిత ఆస్తులు రాజకీయాల్లోకి వచ్చాక ఇబ్బడి ముబ్బడిగా పెరుగు తున్నాయి అని ఆయన ఎత్తిచూపారు. 2009లో 67 లక్షల రూపాయల ఆస్తులు ఉంటే 2023నాటికి 24కోట్లకు పెరిగాయని తెలిపారు. 2014లో నాలుగుకోట్ల ఆస్తులు ఉన్న కవితకు రూ.39కోట్ల మేరకు ఆస్తులు పెరిగాయని ఆయన తెలిపారు. ఇవన్ని వారి వ్యక్తిగత ఆస్తులేనని కుటుంబ ఆస్తులు చూపించడంలేదని చెప్పారు. నేను 40 సంవత్సరాలు రాజకీయాల్లో ఉన్నాను మంత్రిగా కూడా పనిచేశాను కానీ నేను ఇంత ఆస్తులు పోగేసుకోలేదని ఆయన చెప్పారు. కేసిఆర్ వద్ద అల్లా ఉద్దీన్ అద్భుత దీపం ఏం ఉందో చెప్పాలి అని ఆయన నిలదీశారు. మేము ప్రతి ఎలెక్షన్ కి ఆస్తులు అమ్ముకుంటున్నాం, కానీ మీ ఆస్తులు పెరుగుతున్నాయి. మీ అక్రమాల కారణంగానే మీ ఆస్తులు పెరిగాయని నేనుకేటీఆర్ కి ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నా ఆయన స్పందిస్తారా అని షబ్బీర్ ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేస్ లో కేటీఆర్ రోజుకు ఒక మాట మాట్లాడు తున్నారు. కేటీఆర్ ఐఏఎస్ లను బకరా చేసిండు. నాకేం సంబంధం అధికారులు చూసుకోవాలి అని కోర్టులో అంటుండు అని ఆయన తెలిపారు. లిక్కర్ రాణిమ్మ కవిత మీరు ఇచ్చిన లిక్కర్ సప్లై పర్మిషన్ లతోనే క్రైమ్ రేట్ పెరుగుతుంది అని తెలిపారు.



శుక్రవారం గాంధీభవన్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ

# మహిళల ఆర్థికస్థితి మెరుగుదలకే మహిళా శక్తి పథకం

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



మోడల్ ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ, చిత్రంలో ఎంపి రఘునందన్‌రావు

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 3, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణంలో పురపాలక శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికీ మంచినీరు సరఫరా చేయాలనే సంకల్పంతో 44 కోట్ల రూపాయలతో అమృత్ జల పథకాన్ని, మహిళల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి పథకాన్ని చేపట్టిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా షాపింగ్ కాంప్లెక్స్‌ను, స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మోడల్ ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన కార్యక్ర మాలలో మంత్రి పాల్గొన్నారు. మహిళా శక్తి పథకంలో భాగంగా రాష్ట్రంలోని మొట్టమొదటి మహిళా పెట్రోల్ పంపును మంత్రి దామోదర రాజనర్సింహ మెదక్ ఎంపీ రఘునందన్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మహిళా సమాఖ్య సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వివిధ రంగాలలో పెట్టుబడులు పెట్టే స్థాయికి ఎదగాలన్నది ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి పథకాన్ని ఏర్పాటు చేసిందన్నారు. మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో 11 అంబులెన్సు వాహనాలను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పెట్రోల్ పంపు, మహిళ షాపింగ్ కాంప్లెక్స్ మంజూరు చేసి వారి ఆర్థిక ఎదుగుదలకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు ఆత్మనూన్యతా భావం నుండి బయటపడాలన్నారు. టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం మహిళా శక్తి పథకం అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మీ, కార్పొరేషన్ చైర్మన్లు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్‌డీవో జ్యోతి, డీఆర్‌వో రవీందర్ రెడ్డి, ఇండియన్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి రామ్ ఇప్పిలి, సీడీసీ చైర్మన్లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయ కస్టమ్స్‌అధికారులపై సిబిఐ కేసు నమోదు

## ప్రయాణికుల నుంచి అక్రమంగా విదేశీ కరెన్సీ స్వీకరణ

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** శంషాబాద్ అంతర్జాతీయ విమా నాశ్రయంలో పనిచేస్తున్న ముగ్గురు కస్టమ్స్ అధికారులపై సిబిఐ శుక్రవారం కేసు నమోదు చేసి ంది. విమానాశ్రయంలో కస్టమ్స్ విభాగంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న పేరి చక్రపాణి, మాజీ సూపరింటెండెంట్ ఎరుకల శ్రీనివాసు, ఇన్‌స్పెక్టర్ పంకజ్ గౌతం లపై సిబిఐ కేసు నమోదు చేసింది. ఈ ముగ్గురు అధికారులు గత ఏడాది మార్చి నెల 16వ తేదీన గల్ఫ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన హైదరాబాద్ వాసులైన తండ్రి కొడుకుల నుంచి 2,93 లక్షల రూపాయల విలువచేసే విదేశీ కరెన్సీనీ అక్రమంగా తీసుకుంటున్న తరుణంలో అక్కడే విధుల్లో వున్న సిఐఎస్ఎఫ్ అధికారులు పట్టుకునా ్నరు. నిబంధనల ప్రకారం విదేశాల నుంచి వచ్చే ప్రయాణీకులు విదేశీ కరెన్సీ తేవడపై పరిమితులు వుంటాయి. అయితే ఈ పరిమితులను మించి ఇద్దరు హైదరాబాద్ వాసులు 2.93 లక్షల రూపాయల విదేశీ కరెన్సీ తేగా ఈ సందర్భంగా విధుల్లో వున్న ముగ్గురు కస్టమ్స్ అధికారులు లం చాలకు మరిగి కేసును నీరుగార్చారు.

# సావిత్రిబాయి పూలేకు నివాళులర్పించిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 3:** తెలంగాణ భవన్‌లో సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. బడుగుల అభ్యున్నతి కోసం, స్త్రీ విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యానికి బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు

## విప్ అడ్లూరి లక్ష్మణ్ విమర్శలు

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రజాపాలన సాగిస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిర్వీర్యంచేయడానికి బిజెపి, బిఆర్ఎస్ నేతలు కంకణం కట్టుకొన్నాయని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లురి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ బిజెపి తెలంగాణ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్రప్రభుత్వంపై విమర్శలు ఆపి కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చే ప్రయత్నంచేయాలని హితవుచెప్పారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటి అమలు చేస్తున్నామని నిత్యం ప్రజల్లో ఉంటున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రజల్లో ఎంతో మార్పు వచ్చిందని వారి భవిష్యత్‌పై చింతలేకుండా చేశామని ఆయన తెలిపారు. మహిళలకు ఉచిత బస్సుప్రయాణం అందుబాటులోకి తెచ్చాం. ఐదువందలకు సిలెండర్ ఇస్తున్నాం, కరెంటు 200యూనిట్లు ఉచితంగా ఇస్తున్నామన్నామని తెలిపారు. పేద విద్యార్థులడైట్ చార్జీలు పెంచామని తెలిపారు. ఎన్నో సంక్షేమపథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతులను రెచ్చగొట్టేలా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ మాట్లాడుతున్నారు పదేళ్లు రైతులను పట్టించుకోలేదని విమర్శించారు. సంక్రాంతికిరైతుభరోసా ఇస్తాం అని తెలిపారు. ధర్మపురిలోనే గుట్టలకు పాడుపడిన భూములకు వెయ్యికోట్లు ఇచ్చారని దుయ్యబట్టారు. 22వేల కోట్లు గుట్టలకు కొండలకు ఇచ్చారని అన్నారు. హైదరాబాద్, బెంగుళూర్‌లో వ్యాపారులకు రైతుబంధు చెల్లించారని ఆయన విమర్శించారు. ఎరువులు ఉచితంగా ఇస్తామని రైతులను కెసిఆర్ మోసం చేసిండు అని అన్నారు. రైతుభరోసా మీద మాట్లాడే అర్హత కిషన్‌రెడ్డికిలేదని ఆయన అన్నారు.

# మెరుగైన పాస్‌పోర్టు సేవలు అందించాం

## రీజనల్ పాస్‌పోర్టు ఆఫీసర్ స్నేహజరెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జనవరి 3, ప్రభాతవార్త:** 2024 సంవత్సరానికి తెలంగాణలో తొమ్మిది లక్షల పాస్ట్‌పోర్ట్ దరఖాస్తులకు మె రుగైన సేవలు అందించ ౕడంతోపాటు 7లక్షలమేర పాస్‌పోర్ట్‌లను అందిం చామని హైదరాబాద్ రీజనల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ స్నేహజరెడ్డి తెలిపారు. సికిందరాబాద్ రీజనల్ పాస్ పోర్ట్ కార్యాలయంలో 2024 సంవత్సర వార్షిక నివేదికను ఆమె ప్రక టించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు వారంరోజుల వ్యవధిలో సాధారణ పాస్‌పోర్ట్, తత్కాల్ పాస్ పోర్ట్‌ను రెండు రోజల్లో అందించేలా సేవలను విస్తృతం చేసినట్లు ఆమె వివరించారు. గతం లో పాస్‌పోర్ట్ అపాయింట్‌మెంట్‌ల కోసం నెలరోజులు వేచి ఉండ వలసిన పరిస్థితి ఉండేదని,

కానీ ఇప్పుడు ఆరేడు రోజల్లోనే అపాయింట్ మెంట్ అందే లా చర్యలు తీసుకున్నామని, బయటి దేశాలకు వెళ్లేవారి కోసం ప్రత్యేకంగా బ్రాండ్ సెక్రటేరియట్‌తో సర్టిఫికేట్ల స్టాంపింగ్ కూడ నిర్వహిస్తున్నట్లు స్నేహజరెడ్డి స్పష్టం చేశారు. 5 పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు, 14 పోస్ట్‌ఆఫీస్ కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నట్లు స్నేహజరెడ్డి తెలిపారు.



హైదారాబాద్ రీజనల్ పాస్‌పోర్ట్ అధికారి స్నేహజరెడ్డి

# 'రైతు భరోసా'కు మళ్లీ దరఖాస్తు చేయాలనడం తగదు

## రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి సాగర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 3, ప్రభాతవార్త:** రైతు భరోసా కొరకు రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలనడం సరైనది కాదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి.సాగర్ అన్నారు. శుక్రవారం చైతన్య సేద్యం 2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. పోతినేని సుదర్శన్, సాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత వానాకాలం యాసంగి పంటలకు ఎకరాకు పంటకు 7500 ఇస్తానన్న వాగ్దానాన్ని పక్కనపెట్టి రైతులు మళ్లీ అప్లై చేసుకోవాలనడం జరిగింది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని భూభారతి 2024గా పేరు మార్పు చేసిందని, గవర్నర్ ఆమోదించిన తరువాత గెజెట్ ప్రకటించాల్సి వుంది, ఆతరువాత చట్టానికి రూల్స్ రూపొందించాలన్నారు. సాగుదారుల హక్కులు నమోదు చేస్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించినప్పటికీ భూ భారతి చట్టంలోని 23 సెక్షన్‌లలో ఎక్కడా పేర్కొనలేదని, రాష్ట్రంలో 16 లక్షల మంది కౌలు దారులు, మరో 6 లక్షల మంది సాగుదారులు పట్టా దారులు లేకుండా సాగు చేస్తున్నారన్నారు. వీరికి సాగు హక్కు కల్పిస్తే ప్రభుత్వ పథకాలు, పంట రుణాలు, పంటల బీమా వర్తిస్తాయని, భూయజమానులతోపాటు, సాగుదారులకు హక్కులు కల్పించాలి, తహశీల్దార్, ఆర్‌డిఓ, కలెక్టర్, సిసిఎల్ఎ కార్యాలయాల వద్ద గతంలో జరిగిన లోపాలను సరిచేసే విధంగా చూడాలి, ట్రిబ్యూనల్ ఏర్పాటు, గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారుల నియామకానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి, సాగుభూములను, సాగేతర భూములను విడివిడిగా రిజిష్టరు తయారు చేయాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల రుణ మాఫీలో ఇప్పటికి 60 శాతమే విడుదల చేశారని, 18 లక్షల మంది రుణమాఫీ కొరకు ఎదురు చూస్తున్నార న్నారు. కార్యక్రమంలో చైతన్యసేద్యం మాస పత్రిక ఎడిటర్ ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు సారంపెల్లి మల్లారెడ్డి, రాష్ట్ర ఉపాధ్య క్షుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర ఉపాధ్య క్షులు పి జంగారెడ్డి, మాదినేని రమేష్, నున్నా నాగేశ్వరరావు వీరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



చైతన్య సేద్యం 2025 డైరీని ఆవిష్కరిస్తున్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి సాగర్

# ఎఐ, డేటాసైన్స్, మిషన్ లెర్నింగ్‌లపై నైపుణ్యం పెంచుకోవాలి

## ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ స్నాతకోత్సవంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జనవరి 3, ప్రభాతవార్త:** రోజురోజుకు కొత్తపుంతలు తొక్కుతున్న టెక్నాలజీని నేటి యువత అందిపుచ్చుకోవాలని, నేడు ప్రపంచ వ్యాప్తంగా తీవ్రచర్చకు దారితీస్తున్న ఎఐ, డేటాసైన్స్, మిషన్ లెర్నింగ్‌ల మీద నైపుణ్యం పెంచుకోవాలని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పిలుపునిచ్చారు. గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఎస్కి)లో నిర్వహించిన స్నాతకోత్సవానికి శుక్రవారంగవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. స్కూల్ ఆఫ్ పోస్టుగ్రాడ్యుయేట్ స్టడీస్‌లో కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకు మారుతుందని, మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుంటేనే నేటి యువత జీవితంలో రాణిస్తారన్నారు. మార్కెట్‌లో అందుబాటులోకి వస్తున్న సరికొత్త సాంకేతిక నైపుణ్యాలకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని సూచించారు. భవిష్యత్ మొత్తం ఆర్టిషియల్ ఇంటలిజెన్స్, డేటా సైన్స్, మిషన్ లెర్నింగ్‌లదేనని, అందుకు అనుగుణంగా మానవ వనరులను అభివృద్ధి చేస్తే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. యువశక్తిలో ఉన్న మేథా సంపత్తిని సక్రమంగా వినియోగించుకుంటేనే రానున్న రోజుల్లో భారత్ విశ్వవేదికపై అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా వివిధ కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ అధ్యక్షుడు బిబి.సింగ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి ముందే ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ ఏర్పాటు జరిగిందని, నేడు దేశంలోని 125 నగరాల్లో తమ శాఖలు ఉన్నాయని, ఈ శాఖలతో 2.60 లక్షల మంది ఇంజనీర్లు సభ్యులుగా అనుసంధానమై ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ పోస్టుగ్రాడ్యుయేట్స్ స్టడీస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి, ప్రొఫెసర్లు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు స్నాతకోత్సవంలో పాల్గొన్నారు.

# 185 పరుగులకు భారత్ ఆలౌట్

## సిడ్నీ టెస్టులో తొలి రోజు ఆస్ట్రేలియాదే పైచేయి



**న్యూఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా జట్ల మధ్య ఐదో టెస్టు మ్యాచ్‌లో తొలిరోజు ఆట పూర్తయింది. సిడ్నీ వేదికగా శుక్రవారం ప్రారంభమైన ఈ టెస్టులో తొలిరోజు ఆస్ట్రేలియాదే పైచేయిగా సాగింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్సీ బాధ్యతలను జస్ప్రీత్ బుమ్రా చేపట్టాడు. రోహిత్ శర్మ వరుస మ్యాచ్‌లలో పరుగులు రాబట్టడంలో విఫలమవుతున్న వేళ ఈ టెస్టులో ఆయన్ను పక్కకు తప్పించి, జట్టు పగ్గాలను బుమ్రాకు అప్పగించారు. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా తొలి టెస్టుకు బుమ్రానే కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ టెస్టులో భారత్ జట్టు విజయం సాధించింది. తరువాత మూడు టెస్టుల్లో రోహిత్ సారథ్యంలో భారత జట్టు పేలవ ప్రదర్శనను కనబర్చింది.

ఇక శుక్రవారం నాడు మ్యాచ్ తొలి రోజు మొదట బ్యాటింగ్ చేసిన భారత్ జట్టు 185 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. బుమ్రా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే, ఆసీస్ బౌలర్ల ముందు టీమిండియా బ్యాటర్లు నిలవలేక పోయారు. క్రీజులోకి వచ్చినవారు వచ్చినట్లు అవుట్ అవుతూ పెవిలియన్ బాటపట్టారు. దీంతో రిషబ్ పంత్ (40) మినహా మిగిలిన బ్యాటర్లు చెప్పుకోదగ్గ స్కోర్ చేయలేక పోయారు. ఓపెనర్లు యశస్వీ జైస్వాల్ (10), కేఎల్ రాహుల్ (4) పరుగులు మాత్రమే చేయగలిగారు. శుభమన్ గిల్ (20), విరాట్ కోహ్లీ (17), రిషబ్ పంత్ (40), రవీంద్రజడేజా (26), నితీశ్ కుమార్ (0), వాషింగ్టన్ సుందర్ (14), జస్ప్రీత్ బుమ్రా (22), మహమ్మద్ సిరాజ్ (3) పరుగులు మాత్రమే చేశారు. దీంతో 72.2 ఓవర్లలో భారత్ జట్టు 185 పరుగుల వద్ద ఆలౌట్ అయింది.

ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ మూడు వికెట్లు పడగొట్టగా, పాట్ కమ్మిన్స్ రెండు, స్కాట్ బోలాండ్ నాలుగు, నాథన్ లైయన్ ఒక వికెట్ దక్కించుకున్నారు. టీమిండియా ఆలౌట్ అయిన తరువాత ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ ప్రారంభించింది. ఓపెనర్లుగా క్రీజులోకి కొన్ స్టాస్, ఉస్మాన్ ఖవాజా వచ్చారు. అయితే, జస్ప్రీత్ బుమ్రా వేసిన రెండో ఓవర్లో చివరి బంతికి ఉస్మాన్ ఖవాజా (2) ఔట్ అయ్యాడు. ఆట ముగిసే సమయానికి మూడు ఓవర్లు బ్యాటింగ్ చేసిన ఆసీస్ జట్టు ఒక వికెట్ కోల్పోయి తొమ్మిది పరుగులు చేసింది. సామ్ కొంస్టాప్ (7) క్రీజులో ఉన్నాడు.

## అదరగొట్టిన భారత్ మహిళా జట్టు

### 11-1 గోల్స్ తేడాతో మాల్దీవులు చిత్తు



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా) స్నేహపూర్వక మ్యాచ్‌లో మరోసారి భారత మహిళల జట్టు అదరగొట్టింది. తొలి పోరులో 14-0తో మాల్దీవులును చిత్తు చేసిన భారత్ బెంగుళూరులో జరిగిన రెండో మ్యాచ్‌లో 11-1 గోల్స్ తేడాతో మట్టికరిపించింది. ఈ మ్యాచ్ ద్వారానే జాతీయ జట్టు తరఫున అరంగేట్రం చేసిన ఫార్వర్డ్ ప్లేయర్ లింగ్డైకిమ్ 12వ, 16వ, 56వ, 59వ నిమిషాల్లో నాలుగు గోల్స్తో విజృంభించింది. స్క్రిమన్ గురుంగ్ 62వ, 68వ నిమిషాల్లో రెండు గోల్స్‌తో సత్తా చాటింది. మరో అరంగేట్ర ప్లేయర్ సిబాని దేవి 45+1వ నిమిషంతో పాటు కాజల్ డిసౌజా 15వ నిముషంలో, పూజ 41వ నిముషంలో, భూమిక దేవి 71వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. మాల్దీవుల తరఫున మరియం రిఫా 27వ నిముషంలో ఏకైక గోల్ సాధించగా, ఆ జట్టు కెప్టెన్ హనీఫా 17వ నిముషంలో గోల్ చేసి భారత్ ఆధిక్యాన్ని మరింత పెంచింది. తొలి అర్థ భాగం ముగిసే సరికి 6-1తో ఆధిక్యంలో నిలిచిన భారత జట్టు ద్వితీయార్థం లో కూడా అదేజోరు కొనసాగిస్తూ ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా తిరుగులేని విజయం సాధించింది.

### జింబాబ్వేపై తొలి ఇన్నింగ్స్‌లో..

## 157 పరుగులకు అఫ్ఘాన్ ఆలౌట్



**న్యూఢిల్లీ:** అద్వితీయ బ్యాటింగ్‌తో జింబాబ్వేతో తొలి టెస్టును డ్రా చేసుకున్న ఆఫ్ఘనిస్థాన్ జట్టు, రెండో టెస్టులో స్వల్ప స్కోరుకే ఆలౌటైంది. రషీద్ ఖాన్ (20 బంతుల్లో 25 పరుగులు, 4 ఫోర్లు ) టాప్ స్కోరర్ కాగా, మిగిలిన వాళ్లలో ఏ ఒక్కరూ 20 పరుగుల మార్క్ దాటలేకపోయారు. కెప్టెన్ హష్మ తుల్లా (13), రహమత్ షా (19), అబ్దుల్ మాలిక్ (17), రియాజ్ హసన్ (12), అఫ్సర్ (16), షహీదుల్లా (12), ఇస్మత్ ఆలమ్ (0) ఒకరి తర్వాత ఒకరు పెవిలియన్‌కు వరసకట్టారు. జింబాబ్వే బౌలర్లలో సికందర్ రజా, న్యూమన్ న్యాముురి చెరో 3 వికెట్లు పడగొట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన జింబాబ్వే 3 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 6పరుగులుచేసింది. వర్షంకారణంగా మ్యాచ్ అర్థంతరంగా నిలిచిపోయింది. చేతిలో 10 వికెట్లు ఉన్న జింబాబ్వే ప్రత్యర్థి స్కోరుకు ఇంకా 151 పరుగులు వెనుకబడిఉంది. జాయ్‌లార్డ్ గుంబీ 4పరుగులు, బెన్‌కరన్ 1పరుగుతో క్రీజులో ఉన్నారు.

# సిడ్నీలో టీమిండియాకు షాక్!



**న్యూఢిల్లీ:** సిడ్నీ గడ్డపై భారత జట్టు రికార్డు ఏమంత బాగా లేదు. ఈ మైదానంలో భారత్ ఎక్కువసార్లు ఓడిపోయింది. దీంతో భారత జట్టు చివరిసారిగా 1978లో విజయం సాధించింది. సిడ్నీ మైదానంలో శుక్రవారం ప్రారంభమైన 5వ టెస్ట్‌లో భారత జట్టు తప్పక గెలవాల్సి ఉంది. అయితే ఆస్ట్రేలియాపై టీమిండియా బలహీనంగా కనిపిస్తోంది. ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో ప్రస్తుతం భారత్ 21తో వెనుకంజలో ఉంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకునే అవకాశాలు బహు తక్కువగా ఉన్నాయి. చివరి టెస్టులో టీమిండియా ఓడిపోతే భారత్‌కు ఫైనల్ ఆడడం గగనమే అవుతుంది. జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్సీలో పెర్త్ మైదానంలో టీమిండియా 295 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే, అడిలైడ్‌లో పునరాగమనం చేసిన ఆస్ట్రేలియా 10 వికెట్ల తేడాతో టీమిండియాను ఓడించింది. గాబ్బా మైదానంలో వర్షం కురవడంతో టీమిండియా ఓటమి నుంచి బయటపడింది.

### ఆశాజనకంగా లేని టెస్టు రికార్డులు

### ఈ మైదానంలో ఎక్కువసార్లు ఓడిన భారత్

కానీ, మెల్‌బోర్న్‌లో జరిగిన నాలుగో టెస్టులో ఆస్ట్రేలియా పూర్తిగా టీమిండియాను వెనక్కి నెట్టి బాక్సింగ్‌డే టెస్టును 184 పరుగుల తేడాతో చేజిక్కించుకుంది. ఇటువంటి పరిస్థితిలో, ఈ మైదానంలో గతంలో జరిగిన మ్యాచ్‌ల్లో ఏ జట్టు పైచేయి సాధించిందో అనేది చూస్తే సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన 13 టెస్టుల్లో భారత్ ఒక విజయం సాధించగా, ఐదు ఓడిపోయింది. ఏడు మ్యాచ్‌లను డ్రా అయింది.

భారత జట్టు ఏకైక విజయం జనవరి 1978లో, బిషన్ సింగ్ బేడీ జట్టు బాబ్ సింప్సన్ జట్టును ఇన్నింగ్స్ రెండు పరుగుల తేడాతో ఓడించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాను 131 పరుగులకు ఆలౌట్ చేసిన భారత్, గుండప్ప విశ్వనాథ్, కర్సన్ ఘావ్రీల హాఫ్ సెంచరీల సాయంతో 265 పరుగుల ఆధిక్యం సాధించింది. ఫాలోఆన్‌కు వచ్చిన ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో ఎరపల్లి ప్రసన్న నాలుగు వికెట్లు పడగొట్టడంతో 263 పరుగులకు కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో భగవత్ చంద్రశేఖర్, బేడీలు నాలుగు, మూడు వికెట్లు తీశారు. ఇక రోహిత్ శర్మ జట్టు విషయానికొస్తే తీవ్ర ఒత్తిడిలో ఉంది. 2018-19, 2020-21 డబ్ల్యూటీసీ ఫైనల్స్ ఆడిన తర్వాత, టీమిండియా దృష్టి ఇప్పుడు మూడో ఫైనల్‌పై పడింది.

కానీ, ఏడు టెస్టుల్లో ఐదింటిలో ఓడిపోయింది. దీంతో టీమిండియా భవితవ్యం శ్రీలంకపై ఉంది. 2019లో ఈ మైదానంలో ఇరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రా అయింది. 2021లో కూడా అదే జరిగింది. అయితే, ఇప్పుడు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో కంగారూలపై టీమిండియా ప్రతీకారం తీర్చుకుంటుందా అనేది ప్రశ్నగా మారింది.

### ఇంటర్నేషనల్ టెన్నిస్ టోర్నీలో కొత్త యేడాది

## రిత్విక్ తొలి ఓటమి



**న్యూఢిల్లీ:** కొత్త ఏడాదిలో భారత్ డబుల్స్ టెన్నిస్ ప్లేయర్ బొల్లిపల్లి రిత్విక్ తొలి ఓటమిని చవిచూశాడు. తాను పాల్గొన్న మొదటి టోర్నీలో హైదరాబాద్‌కు చెందిన రిత్విక్ ప్రిక్వార్టర్ ఫైనల్ దాటలేకపోయాడు. బ్రిస్బేన్‌లో జరిగిన అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-250 టోర్నీలో భారత్ ప్లేయర్ రిత్విక్-నెదర్లాండ్స్‌కు చెందిన రాబిన్ హాస్ ద్వయం ప్రిక్వార్టర్ ఫైనల్లో 4-6, 2-6తో ఆస్ట్రేలియాకు చెందిన రింకీ హిజికాటా-జేసన్ కుబ్లెర్ జోడీ చేతిలో ఓటమిపాలైంది. 65 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండో-డచ్ జంట ఐదు ఏస్‌లు సంధించింది. తమ సర్వీస్‌ను మూడుసార్లు కోల్పోయింది. తొలి రౌండ్‌లో రిత్విక్-రాబిన్ హాస్ 7-6 (7/4), 3-6, 10-6తో ఈక్వెడార్‌కు చెందిన గొంజాలో ఎస్కోబార్- ఆస్ట్రేలియాకు చెందిన జాన్ ప్యాట్రిక్ స్మిత్‌లపై గెలిచారు. ప్రిక్వార్టర్ ఫైనల్లో ఓడిన రితిక్వ్-రాబిన్ హాస్‌లకు 2,980 డాలర్ల (రూపాయల్లో 2 లక్షల 55 వేలు) ప్రైజ్ మనీతో పాటు, 20 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

# వాణిజ్యం


## టాప్‌గేర్‌లో 'ఇవి' టూ వీలర్ల సేల్స్

**న్యూఢిల్లీ, జనవరి 3:** ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన రంగంలో డిసెంబర్ నెలలో బజాజ్ చేతక్ తొలి స్థానంలో దూసుకొచ్చింది. గత నెలలో 18,276 యూనిట్లతో బజాజ్ ఆటో 25 శాతం మార్కెట్ వాటాను స్వాధీనం చేసుకుంది. 2020 జనవరిలో ఎలక్ట్రిక్ చేతికి స్కూటర్స్ బజాజ్ రీఎంట్రీ ఇచ్చిన తర్వాత, ఈ టూవీలర్స్ విభాగంలో దేశంలో ఒక నెల అమ్మకాల్లో తొలిసారి కైవసం చేసుకున్న సంస్థ ఇది డిసెంబర్ నెలలో 17,212 యూనిట్లతో టీవీఎస్ మోటార్ కంపెనీ రెండవ స్థానంలో నిలిచింది. నవంబర్ వరకు తొలి స్థానంలో కొనసాగిన ఓలా ఎలక్ట్రిక్, గత నెలలో అతి తక్కువగా 13,769 యూనిట్లతో 19శాతం వాటాతో మూడవ స్థానానికి పరిమితమైంది. 2024లో కంపెనీకి అతి తక్కువ విక్రయాలు నమోదయ్యాయి. అక్టోబర్ 41,817 యూనిట్ల అమ్మకాలు సాధించిన ఓలా ఎలక్ట్రిక్ నవంబర్ 29,252 యూనిట్లను నమోదుచేసింది. హోండా ఎలక్ట్రిక్ టూ వీలర్లు రోడ్డెక్కితే ఈ ఏడాది మరింత మార్కెట్ రసవత్తరంగా మారడం ఖాయంగా కనపడుతోంది. సంప్రదాయ ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్ (ఐసీఈ) ఆధారత టూవీలర్ రంగాన్ని ఏలుతున్న దిగ్గజాల్లో ఎలక్ట్రిక్ విభాగాన్ని శాసిస్తాయనడంలో అతిశయోక్తి లేదు. ప్రతి నెల నమోదవుతున్న అమ్మకాలే ఇందుకు నిదర్శనం. భారత త్రిచక్ర వాహన రంగంలో ఎలక్ట్రిక్ త్రీవీలర్లు దూకుడుమీదున్నాయి. భారత 'ఇవి' రంగంలో టూవీలర్ల తర్వాత త్రీవీలర్లు రెండవ స్థానంలో నిలిచాయి. 2024లో మొత్తం 6,91,011 యూనిట్లు ఈ త్రీవీలర్స్ రోడ్డెక్కాయి. భారత్‌లో ఎలక్ట్రిక్, ఐసీఈ, సీఎన్‌జి, ఎల్‌పిజీ విభాగాల్లో కలిపి మొత్తం 12,20,925 యూనిట్ల త్రిచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. ఇందులో ఎలక్ట్రిక్ వాటా ఏకంగా 56 శాతం ఉంది. 2,20,925 యూనిట్ల త్రిచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. ఇందులో ఎలక్ట్రిక్ వాటా ఏకంగా 56 శాతం ఉంది. అంటే అమ్ముడవుతున్న ప్రతి దానిలో ఒకటి ఎలక్ట్రిక్ కావడంవిశేషం. ఎలక్ట్రిక్ త్రీవీలర్స్‌లో నాయకత్వ వాటా కొనసాగిస్తున్న మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ 10 శాతం సాధించింది. వేగంగా దూసుకొచ్చిన బజాజ్ ఆటో 6 శాతం వాటాతో మూడవ కైవసం చేసుకుంది. 2023లో అమ్ముడైన 5,83,697 యూనిట్ల ఎలక్ట్రిక్ త్రీవీలర్‌లతో పోలిస్తే 2024 విక్రయాల్లో 18శాతంవృద్ధి నమోదైంది. 2023లో సగటున ఒక నెలలో 48,633 యూనిట్లు కస్టమర్ల చేతుల్లోకి వెళితే ఈసంఖ్య నెలకు 57,584 యూనిట్లకు ఎగసింది.



## ఐపిఓకు 'కేరళ స్టోరీ': సెబీకి దరఖాస్తు

**ముంబై, జనవరి 3:** స్టాక్ మార్కెట్లో తొలి పబ్లిక్ ఇష్యూల బూమ్ కొనసాగుతోంది. అనుకూల మార్కెట్ పరిస్థితులు, రిటైల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యం పెరగడంతో చిన్న కంపెనీలు సైతం ఈ పరిస్థితి తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయి. తాజాగా సినిమా, టీవీ నిర్మాత విపుల్ షాకు చెందిన సన్‌షైన్ పిక్చర్స్ కూడా పబ్లిక్ ఇష్యూకు సన్నద్ధమవుతోంది. మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా పత్రాలను సమర్పించింది. ముసాయిదా ప్రకారం, ఐపీఓలో భాగంగా 83.75 లక్షల ఈక్విటీ షేర్లను కంపెనీ జారీ చేయనుంది. ఇందులో 50 లక్షల షేర్లు ఫ్రెష్ ఇష్యూ ద్వారా, మరో 33.75 లక్షల షేర్లు ప్రమోటర్లు తమ వాటాలను విక్రయించనున్నారు. సన్‌షైన్ ప్రమోటర్లలో ఒకరైన విపుల్ అమృతలాల్ షా 23.69 లక్షల షేర్లను విక్రయించినప్పుడు షెఫాలీ విపుల్ షా 10.05 లక్షల షేర్లను వదులుకోనున్నారు. ఇష్యూ సమీకరించిన నిధులను దీర్ఘకాలిక మూలధన అవసరాలకు, సాధారణ సాంకేతిక అవసరాలకు నిర్మాణ సంస్థ వినియోగించనుంది. స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ అవ్వడం ద్వారా బ్రాండ్ ఇమేజ్‌ను బలోపేతం చేసుకోవాలని కంపెనీ చూస్తోంది. ఇప్పటివరకు ఈ సంస్థ 10 కమర్షియల్ చిత్రాలను నిర్మించింది. ఇందులో ఆరింటిని వివిధ ప్రముఖ స్టూడియోలతో కలిసి నిర్మించింది. కేరళ స్టోరీ, బసర్ వంటి చిత్రాలు ఇందులో ఉన్నాయి. వీటితోపాటు 2 టీవీ సీరియళ్లు 1 పార్ట్ కమరియల్ బస్తర్ వంటి చిత్రాలు ఉన్నాయి. వీటితోపాటు 2 టివి సిరియళ్లు, షార్ట్‌కమర్షియల్ ఫిలక్కు నిర్మాణ సంస్థగా వ్యవహరించింది. ప్రస్తుతం జియో స్టూడియోస్తో కలిసి 2 కమర్షియల్ చిత్రాలను నిర్మిస్తోంది. దీనితోపాటు ప్రసార భారతి కోసం 1 వెబ్ సిరీస్ నిర్మిస్తోంది. మరో 8చిత్రాలు, 2 వెబ్ సిరీస్‌లు త్వరలో పట్టాలెక్కనుంది. ఇందులో గుడ్మార్నింగ్ రియా, గవర్నర్, కేరళ స్టోరీ 2, బుల్డోజర్ వంటి చిత్రాలు ఉన్నాయి. 2025 ఆర్థిక సంవత్సరం తొలి అర్థ భాగంలో రూ.45.64 కోట్ల నికర లాభాన్ని ఆర్జించగా 2024 పూర్తి ఆర్థిక సంవత్సరంలో రూ.52.45 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది.




## సెటిల్‌మెంట్‌కు ఆపిల్ సై

**ముంబై, జనవరి 3:** ఆపిల్ సంస్థకు షాక్ తగిలింది. ఐఫోన్ నిర్వహణపై నిఘా వేసినందుకు భారీగా పరిహారం చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. హే సిరి యాక్టివేట్ ఐదేళ్ల క్రితం దాఖలైన వ్యాజ్యాన్ని సెటిల్ చేసుకొనేందుకు ఆపిల్ ఇప్పుడు 95 మిలియన్ డాలర్లు (సుమారు రూ.814 కోట్లు) చెల్లించేందుకు రెడీఅయ్యింది. ఈ మేరకు ఇటీవల కాలిఫోర్నియాలోని ఓక్లాండ్ కోర్టులో ప్రతిపాదనలను దాఖలు చేసింది. వర్చువల్ అసిస్టెంట్‌ను యాక్టివేట్ చేసే కీలకమైన హే సిరిని గుర్తించిన వినియోగదారులు పలకకపోయినా, అది యాక్టివేట్ అయి మాటలను రికార్డు చేయదని వినియోగదారుడు పిటిషన్‌లో పేర్కొన్నారు. వీటిల్లో కొన్ని సంభాషణలను వాణిజ్య ప్రకటనలు జారీ చేసే వారితో షేర్ చేసుకొనేదని పేర్కొన్నారు. దీన్ని వాడుకునే వారు ప్రొడక్ట్‌లు విక్రయించేవారని అందులో ఉంచారు. పిటీషన్ ప్రకారం వినియోగదారుల వ్యక్తిగత గోప్యతను కాపాడతామన్న ఆపిల్ హామీలకు ఇది పూర్తిభిన్నంగా ఉంది. విచారణ ఫిబ్రవరి 14న జరగనుంది. ఈ సెటిల్మెంట్ ఆమోదం పొందితే 2014 సెప్టెంబర్ 17 నుంచి ఆపిల్ ఐఫోన్ల వాడుతున్న లక్షలాది మంది క్లెయిమ్‌లు దాఖలు చేసుకునే ఛాన్స్ కూడా ఉంది.



## మస్క్ రూ.927 కోట్ల షేర్లు విరాళం

**వాషింగ్టన్, జనవరి 3:** అపర కుబేరుడు, టెస్లా, స్పేస్ ఎక్స్‌స్థాపన అధినేత ఎలాన్ మస్క్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. 108 మిలియన్ డాలర్లకుపైగా విలువైన షేర్లను కొన్ని ఛారిటీలకు విరాళంగా ఇచ్చారు. కంపెనీ టెస్లాలో ఎలాన్ మస్క్ 12.8 శాతం వాటాలు ఉన్నాయి.



ఇందులో నుంచి 2,68,000 షేర్లను ఎలాన్ మస్క్ టెస్లా షేర్లను విరాళంగా ఇచ్చారు. నూతన సంవత్సరానికి ముందు ఆయన ఛారిటీలకు ఇచ్చారు. వీటి విలువ 108.2 మిలియన్ డాలర్లు అని తెలిసింది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.927 కోట్లకు పైమాటే. సంవత్సరం ముగింపు పన్ను ప్రణాళికలో ఈ షేర్లను మస్క్ బదిలీ చేసినట్లు కంపెనీ తమ ఫైలింగ్‌లో ప్రకటించింది. వాటిని విక్రయించే ఉద్దేశం ఆయన లేదన్నారు. అయితే, ఈ విరాళం అందుకున్న చారిటీలు ఏంటంటే ఆయన బయట పెట్టకపోవడం కాగా, మస్క్ ఇలా తన టెస్లా షేర్లను దానం చేయడం ఇదే తొలిసారి కాదు. 2022 నుంచి ఆయన ఈ పద్ధతిని కొనసాగిస్తూ వస్తున్నారు. ఇక, అంతకుముందు 2021లో తన లాభాపేక్షేతర సంస్థ మస్క్ ఫౌండేషన్‌కు 5.74 బిలియన్ డాలర్లు విరాళమిచ్చారు. ఈ సంస్థకు ఆయనే అధ్యక్షుడిగా వ్యవహరించారు. పలు చారిటీ కార్యక్రమాలతో పాటు మానవాళికి సయోజనం చేకూర్చేలా భద్రమైన కృతిమ మేదను అందుబాటులోకి తీసుకురావడంపై ఇది పని చేస్తోంది. ఇక మస్క్ ప్రస్తుతం 408.3 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన వ్యక్తిగా కొనసాగుతున్నారు.


## నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, జనవరి 3:** దేశీయస్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ 700 పాయింట్లకుపైగా నష్టపోగా, నిఫ్టీ మాత్రం 24వేల మార్కు ఎగువన ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 900 పాయింట్లు కోల్పోయి 79,109.73 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 720.60 పాయింట్లు నష్టపోయి 79,223.11 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీకూడా 207.25 పాయింట్ల నష్టంతో 23,981.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ మరో 3 పైసలు క్షీణించి రూ.85.78 వద్ద నిలిచింది. జొమాటో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, టిసిఎస్ వంటి షేర్లు నష్టపోయాయి. టాటా మోటార్స్, టైటాన్, నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, రిలయన్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్, ఐటి రంగాల స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీల పతనానికి కారణమయ్యాయి. ఆయా రంగాల షేర్లు ఒక శాతం మేర నష్టపోయాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టిసిఎస్ వంటి ప్రధాన షేర్లలో ప్రాఫిట్ బుకింగ్ సూచీలపై ఒత్తిడి పెంచింది.



## 'అంబానీ'కి కోడలు నీతా ప్రశంసలు

**న్యూఢిల్లీ, జనవరి 3:** రిలయన్స్ వ్యవస్థాపకులు ధీరూభాయ్ అంబానీపై ఆమె కోడలు, రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నీతా అంబానీ ప్రశంసల వర్షం కురిపించారు. జామ్నగర్ రిఫైనరీ ఏర్పాటులో ఆయన దూరదృష్టి కారణంగా శుక్రవారం అది రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు వెన్నెముకలా మారింది. జామ్నగర్ రిఫైనరీ ఏర్పాటై 25 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో పాటు, ధీరూభాయ్ అంబానీ 92వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ మేరకు ఆమె మాట్లాడారు. ముడిచమురు రిఫైనింగ్‌లో జామ్‌నగర్‌లో ఒక బెంచ్‌ను సృష్టించడమే కాకుండా, అతి పెద్ద గ్లోబల్ ప్లేయర్‌గా నిలిచిందని నీతా అన్నారు. అలాంటి జామ్నగర్ ధీరూభాయ్ అంబానీకి కర్మభూమి అన్నారు. ఇందులో కోకిలాబెన్ కూడా ఉందని కొనియాడారు. దీన్ని అతిపెద్ద రిఫైనరీగా తీర్చిదిద్దడం ధీరూభాయ్ కల అయితే, దాన్ని సాకారం చేసిన ముకేశ్ అంబానీది అని పేర్కొన్నారు. సాంకేతికంగా, నిర్వహణపరంగా ఉన్నత శిఖరాలకు చేర్చారని పేర్కొన్నారు. రోజూ మిలియన్ల బ్యారెళ్ల క్రూడాయిల్ ను రిఫైన్ చేయడమే కాకుండా, దేశ ఇంధన అవసరాలను తీరుస్తున్నారు. రిలయన్స్ కుటుంబానికి ఇది కేవలం ఒక ప్రదేశం మాత్రమే కాదని, నమ్మకానికి, వారసత్వా నికి ప్రతీక అని సూచిస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14